వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 1, ఫిబ్రవరి 2025 | 16 పేజీలు



## రహదారి నియమాలు ఖచ్చితంగా పాటించాలి



16లో.. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

# రేపు దారులన్నీ రాజకీయ యుద్ధ భేరి వైపే..

బీసీలంతా ఒకే వేదికపై ఏకమవుతున్న తరుణం...

రాష్ట్రంలో మైలు రాయిగా నిలిచి పోనున్న సభా...

అక్కడి నుండే కదన రంగానికి శంఖారావం పూరనున్నారు..

స్వయంగా సభకు తరలి వస్తున్న బీసీలు...

మా ఓట్లు మాకు చాలు..మీ ఓట్లు మాకు వద్దు..



2 లో..



హన్మకొండ బ్యూరో, ప్రభాత వార్త : హన్మకొండలో జరుగు బి సి రాజకీయ చైతన్యానికి నడుం బిగించిన రాజకీయ యుద్ధ భేరి సభ కు రేపు దారులన్నీ సభ వైపే అడుగులు పడుతున్నాయి. నగరంలో ఎక్కడ చూసిన సభపై చర్చ జరుగుతుంది. రాష్ట్రం నలుమూలల నుంచి సభా ప్రాంగణానికి తరలివస్తున్న వస్తున్న అశేష బి సి ప్రజానీకం తో పులఖరించనుంది. తెలంగాణ మలి ఉద్యమం మాదిరిగా బీ సీ గర్జన మలి ఉద్యమానికి, రాజకీయ చైతన్యానికి, పునాదులు పడనున్నాయి. ఒక్కసారి లక్ష గొంతులతో బీ సీ యుద్ధ భేరి లో సభా ప్రాంగణం మారు మ్రోగనుంది. ఈ సభ ద్వారా బీ సీ ల రాజకీయ చైతన్యానికి పునాదులు పడనున్నాయి.



# హీటెక్కిస్తున్న అక్రమ కట్టడాలు..!

కాటారం, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం రేగులగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని గంగారం మూల రోడ్డు వద్ద అక్రమ నిర్మాణాలు గత కొంతకాలంగా జోరుగా సాగుతున్నాయి. పంచాయతీ అధికారులు అక్రమ నిర్మాణదారులకు నోటీసులు జారీ చేసినా కానీ తమకేమి పట్టనట్టుగా వారి వ్యవహారం నడుస్తుందనే చెప్పుకోవచ్చు. అధికారులు నోటీసులు ఇస్తూ అక్రమ నిర్మాణాలకు సంబంధించిన సామాగ్రిని స్వాధీనపర్చుకున్న కానీ నిర్మాణాలు మాత్రం ఆగడం లేదనే చెప్పుకోవచ్చు.

జోరుగా నడుస్తున్న అక్రమ భవన నిర్మాణాలు

అధికారులు నోటీసులిచ్చినా లైట్ అంటున్న వైనం

బహిర్గంతంగానే సాగుతున్న నిర్మాణాల తంతు

ఆపడం ఓవైపు..కట్టడం మరో వైపు...

మండలంలో గంగారం మూలరోడ్డు హట్ టాపిక్

అక్రమ నిర్మాణాలకు రాజకీయ రంగు పులుముకుందా..!

చర్యలు చేపట్టడంలో అధికారులు విఫలం..!





16లో..

సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పించాలి..

మావోయిస్టు కార్యకలాపాలపై నిఘా పెట్టాలి...

ఏళ్లవేళల ప్రజలకు అందుబాటులో ఉండాలి...

హోంగార్డ్స్ ఆర్గనైజేషన్ అడిషినల్ డీజీపీ స్వాతి లాక్రా..

## డ్రగ్స్ రహిత జిల్లాగా ములుగును తీర్చిదిద్దాలి..

ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త: వార్షిక తనిఖీల్లో భాగంగా ములుగు జిల్లా పోలీస్ తనిఖీకై ఈ రోజు ఉదయం ఆర్ అండ్ బి అతిధి గృహానికి చేరుకున్న అడిషినల్ డీజీపీ కి ములుగు జిల్లా ఎస్పీ డా.శబరీష్.పి ఐపీఎస్ పుష్పాగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సాయుధ పోలీసులు గౌరవవందనం చేసారు. ఈ తనిఖీలో భాగంగా ఆర్ అండ్ బి అతిథి గృహంలో ములుగు జిల్లాకు చెందిన పోలీస్ అధికారులతో సమావేశమయిన అడిషినల్ డీజీపీ కి ముందుగా ములుగు జిల్లా విభాగం పనీతీరును, శాంతి భద్రత నియంత్రయణలో భాగంగా తీసుకుంటున్న ముందస్తు చర్యలపై జిల్లా...

## హెల్మెట్ వల్ల రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలతో బయటపడవచ్చు...

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

హెల్మెట్ అవగాహన బైక్ ర్యాలీలో కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో: హెల్మెట్ ధరించడం వల్ల రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు పోకుండా బయట పడొచ్చని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా రవాణా మరియు పోలీసుశాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్మెట్ అవగాహన మోటారు సైకిల్..



16 లో..

# హీటెక్కిస్తున్న అక్రమ కట్టడాలు..!








మొదటిపేజీ తరువాయి

గతంలో కంటే బేరీజుగా నిర్మాణదారులు తమకేంటీలే అన్నట్లు అధికారులను చిన్నచూపుతో వారి మాటలను నోటీసులను లెక్క చేయకుండా చేస్తున్నారనే దానికి అక్రమ నిర్మాణాలు సాగుతుండడమే నిదర్శనంగా చెప్పుకోవచ్చు. భవన నిర్మాణాలు చేపట్టడంలో అక్రమ నిర్మాణదారులు హాలీడేస్‌ను బేస్ చేసుకుంటున్నారు. మరికొంతమంది రాత్రి వేళల్లో ఎక్కువ మంది తాపీ మేస్త్రీలను, కూలీలను ఎక్కువగా పిలిపించుకొని నిర్మాణాలు సాగిస్తుండడం గమనార్హం. అధికారులు పొద్దంతా నిర్మాణాలను అప్పుడప్పుడు ఆపినట్లు చేసినా కానీ అక్రమ నిర్మాణదారులు మాత్రం తమకేం పట్టనట్లు చేయడం గమనార్హం. ఇటీవలి మండల పంచాయతీ అధికారి ఆదేశాలతో మండలంలోని కొంతమంది పంచాయతీ కార్యదర్శులు బృందంగా ఏర్పడి రేగులగూడెం గ్రామ పంచాయతీలో అక్రమంగా నిర్మిస్తున్న భవన నిర్మాణాలకు నోటీసులు ఇస్తూ వారికి నూతన పంచాయతీ రాజ్ చట్టం గూర్చి అవగాహన కల్పించారు. అయినప్పటికీనీ నిర్మాణదారులు మాత్రం వారి మాటలను పెడ చెవిన పెట్టి తమకేం పట్టనట్లు వ్యవహరించడం జరుగడం చోటచేసుకుంది. అధికారులు అడ్డుకున్న కానీ అక్రమ నిర్మాణాలు జరుగడం పట్ల అధికారుల అండదండలతో నడిపిస్తున్నారని, పైపైకీ నిర్మాణాలను ఆపినట్లు ఆపి ఆతర్వాత నిర్మాణాలను సాగిపిస్తున్నారని మండలంలో జోరుగా చర్చించుకుంటున్నారు. మరోవైపు అధికారులకు రాజకీయ నాయకుల నుండి ఒత్తిడి జరుగుతుండడంతో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా చూస్తు మిన్నకుండి పోతున్నారేమోనని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఏదీ ఏమైనా కానీ సంబంధిత అధికారులు అక్రమ నిర్మాణాల పట్ల కఠినంగా వ్యవహరిస్తేనే నిర్మాణాలు సాగకుండా ఉంటాయని పలువురు చర్చించుకుంటున్నారు. అంతేగాకుండా జిల్లా అధికార యంత్రాంగం గతంలో మాదిరిగా అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తేనే, అక్రమ నిర్మాణం చేపట్టాలంటే మరొకరు ముందుకు వచ్చి సాహసం చేయరని అనుకోవడం కొసమెరుపు. ఏదీ ఏమైనా కానీ అధికారులను లెక్క చేయకుండా, నిబంధనలను ఉల్లఘించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా వారిపై, చేపట్టబోయే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేస్తు హెచ్చరిస్తూ పొద్దంతా, రాత్రంతా నిర్మాణాలు జరుగకుండా సిబ్బందిని ఏర్పాటు చేస్తే అక్రమ నిర్మాణాలు సాగకుండా అడ్డుకట్ట వేసినట్లవుతుందని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

## రేపు దారులన్నీ రాజకీయ యుద్ధ భేరి వైపే...

మొదటిపేజీ తరువాయి

సభ ఏర్పాట్లు తీన్మార్ మల్లన్న టీం పూర్తి బాధ్యతలు తీసుకొని ,టీచర్స్ ఏం ఎల్ సి అభ్యర్థి సుందరం రాజు అధ్యర్యం లో సభ సక్సెస్ కు పూర్తి ఏర్పాట్లు చేశారు.అందరీ నోట ఒకటే మాట ఈ సభ సక్సెస్ తో రాష్ట్ర రాజకీయాల్లో పలు మార్పులు జరగ నున్నాయి అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.మా ఓటు మాకు చాలు ,మీ ఓటు మాకు వద్దు అనే నినాదం తో సభ మారుమ్రోగింది.తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా పక్క రాష్ట్రాల నుండి ముఖ్య అతిథులుగా డి ఏం కె పార్టీ ఏం పి విల్సన్,అర్ జె డి పార్టీ ఎంపీ విస్సా యాదవ్, ఎస్పీ పార్టీ ఎంపీ ధర్మేంద్ర యాదవ్ , ఎమ్ ఎల్ సి లు బండా ప్రకాశ్, మధుసూదనా చారి,బస్వరాజు సారయ్య,తీన్మార్ మల్లన్న, సినీ నటుడు సుమన్ తదితరులు పాల్గొననున్నారు.







## ఘనంగా ప్రజాయుద్ధ నౌక జయంతి



**నల్లబెల్లి, జనవరి 31, ప్రభాతవార్త**

ప్రజానాట్యమండలి, జననాట్యమండలి వ్యవస్థాపకుడు ప్రజా యుద్ధనౌక విప్లవ వీరుడు గద్దర్ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి అధ్యక్షతన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన తొలి మలిదశ ఉద్యమంలో గజ్జెకట్టి ప్రజలను జాగృతం చేసి ఉద్యమానికి ఊపిరి పోసి, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తనదంటు ఒక ముద్రను వేసుకున్న మహనీయుడు గద్దర్ అని ఆయన గుర్తు చేశారు. ఆ మహనీయున్ని స్మరించుకోవడం మనందరి బాధ్యతన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారి శేఖర్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, వైస్ ప్రిసిడెంట్ మాలోతు మోహన్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అశోక్, నాయకులు బత్తిని మల్లయ్య, రాజు, తిరుపతి, రాకేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

**–వివిధ సంఘాల ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ...**

ప్రజాయుద్ధనౌక గద్దర్ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు వివిధ సంఘాల ఆధ్వర్యంలో పండ్ల పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, డివిజన్ అధ్యక్షుడు గూబ రాజు మాట్లాడుతూ అనగారిన వర్గాల హక్కుల సాధన కోసం పీడిత ప్రజల గొంతు అయినటువంటి గద్దర్ బాల్యం నుండి వృద్ధప్యం వరకు ప్రజల కోరికకు ప్రజల గొంతుకై తన ఆటపాటల ద్వారా సమాజాన్ని చైతన్య పరిచిన మహనీయుడని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో శిరీష, సుమన్, ఐలయ్య, హేమంత్, సుధాకర్, చిన్న బాలరాజు, మధూకర్ తదితరులు పాల్గొన్నారు

## క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు



**దుగ్గొండి, జనవరి 31, ప్రభాతవార్త**

విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని ప్రిన్సిపాల్ ఓదెల మల్లయ్య అన్నారు. మండలంలోని గిర్నిబావి మహాత్మజ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థులను శుక్రవారం అభినందించారు. దుగ్గొండి హైస్కూల్‌లో మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్టులో గురుకుల పాఠశాల విద్యార్థులు మండల స్థాయిలో ప్రథమ స్థానంలో సి.రామ్‌చరణ్, ద్వితీయ స్థానంలో అఖిల్‌లు నిలిచారన్నారు. ఈ విద్యార్థులు జిల్లా స్థాయికి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్టుకు ఎంపికయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సతీష్, వార్డెన్, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి



**దుగ్గొండి, జనవరి 31, ప్రభాతవార్త**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఫిబ్రవరి 2న హన్మకొండలో జరిగే బీసీ రాజకీయ యుద్ధబేరి సభ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా ప్రతిపాదికన అన్ని కులస్తులకు అన్ని రాజకీయ పార్టీలు సముచిత స్థానం కల్పించాలన్నారు. చేతి వృత్తులకు ప్రభుత్వం తగిన స్థానం ఇవ్వాలని, బీసీ పేదలకు ప్రభుత్వం భూములు పంపిణి చేయాలన్నారు. బీసిలందరు ఏకమైతే రాజ్యాధికారం సాధించవచ్చన్నారు. ఫిబ్రవరి 2న హన్మకొండలోని ఆర్ట్స్ సైన్స్ కళాశాల మైదానం ప్రొఫేసర్ జయశంకర్ ఆడిటోరియంలో జరిగే బీసీల రాజకీయ యుద్ధ బేరి సంస్థ విజయవంతం చేయాలన్నారు. గ్రామాల నుండి అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు తడుక కొమురెల్లి, బూర హేమచంద్‌గౌడ్, కక్కెర్ల సాంబయ్యగౌడ్, గైని మురళిగౌడ్, కామిశెట్టి ప్రశాంత్, బూరుగు బుచ్చయ్య, బూరుగు అశోక్, కక్కెర్ల రాజు, చంద్రగిరి రమేష్, గౌని కుమారస్వామి, పొగాకు మోహన్, రాజు, సమ్మయ్య, గుండెబోయిన కిషోర్, కోటన్న పాల్గొన్నారు.

## దంపతులకు ఎమ్మెల్యే దొంతి ఆశీర్వాదం



**చెన్నారావుపేట, జనవరి 31, ప్రభాతవార్త**

నూతన దంపతులను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆశీర్వదించారు. చెన్నారావుపేట మండలం జల్లి గ్రామానికి చెందిన కేతిడి మధుసూదన్‌రెడ్డి– సహస్రరెడ్డిల వివాహ వేడుకలు శుక్రవారం జరిగాయి. ఇందులో పాల్గొన్న ఎమ్మెల్యే నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట నియోజకవర్గ నాయకులు మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దన రమేష్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, యువజన అధ్యక్షులు బండి హరీష్, కేతిడి రవీందర్‌రెడ్డి, చిలుపూరి వీరస్వామి, అంబాల రంజిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా స్పెషల్ డ్రైవ్

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

వేసవిలో త్రాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా రానున్న 10 రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం నిర్వహించాలని జిల్లాకలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో గ్రామ పంచాయితీ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, ఎంపీఓలు, మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోవు వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను అదేశించారు. ఫిబ్రవరి 1వ తేది నుండి 10 రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి గ్రామాలలో నిరుపయోగంగా ఉన్న బోర్లు, చేతి పంపులు, పైపులైను లీకేజీలు, కొత్త పైపులైన్లు ఏర్పాటు, గేట్ వాల్స్ లీకేజీలను గుర్తించి నివేదిక అందచేయాలని ఆదేశించారు. గ్రామాలలో మంచినీటికి సంబంధించి ఏదైనా సమస్య ఉండి మిషన్ భగీరథ ద్వారా నీరు సరఫరా జరగకపోతే ప్రత్యామ్నయంగా గ్రామాలలోని ప్రైవేటు బోరు వెల్స్, బావులను గుర్తించాలని సూచించారు. నీటి సమస్య ఉన్న ప్రాంతాల్లో నీటి సరఫరాకు ట్యాంకర్లను పంపడానికి కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. గత వేసవిలో సమస్య ఎదురైన గ్రామాల్లోనే కాక అన్నిచోట్ల నీటి పంపులు, పైపులను తనిఖీ చేస్తారని, ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించి వచ్చే ఐదు నెలల పాటు నీటి సరఫరా సాగేలా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు.



తాగునీటి సరఫరాలో ఎదురవుతున్న అవాంతరాలను ఎప్పటికప్పుడు తెలుసుకునేలా గ్రామ, మండల స్థాయి కమిటీలు ఏర్పాటు చేయనున్నామని, ఈ కమిటీలతో పాటు అధికారులు సైతం క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను గుర్తిస్తారని తెలిపారు. వీటిని పరిష్కరించడం ద్వారా నీటి సరఫరా ఇక్కట్లను అధిగమించేందుకు మిషన్ భగీరథ నీటి విజియోహంపై అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా రానున్న వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని, గతంలో మాదిరి సమస్యలు రాకుండా క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిష్కరానికి శనివారం నుంచి 10వ తేదీ వరకు పరిశీలన చేపట్టనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి నారాయణరావు, మండల ప్రత్యేక అధికారులు, మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపిఓలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో పాడిఆవు మృతి

గణపురం జనవరి 31 ప్రభాతవార్త



మండలంలోని లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలో విద్యుత్ షాక్ తో పాడి ఆవు మృతి చెందింది.. గ్రామానికి చెందిన రైతు మొగిలి సమ్మయ్య కు చెందిన సూడి ఆవు కొద్దిరోజుల్లో దుడనిస్తుంధని ఎంతో అపురూపంగా చూసుకుంటున్నారు . శుక్రవారం సాయంకాలం విద్యుత్ షాక్ తగిలి ఆవు చనిపోవడంతో కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయారు. మరణించిన ఆవు విలువ సుమారు రూ.60 వేలు ఉంటుందని మరణించిన ఆవుకు నష్ట పరిహారం చెల్లించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# కోటగుళ్ళు శిల్ప సంపద అద్భుతంకాగ్ సీనియర్ ఆడిట్ అధికారి శివకుమార్

గణపురం జనవరి 31 ప్రభాతవార్త

కాకతీయులు నిర్మించిన కోటగుళ్ల శిల్ప సంపద ఎంతో అద్భుతమని కాగ్ సీనియర్ ఆడిట్ అధికారి శివకుమార్ అన్నారు. కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శుక్రవారం ఆయన స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. భూపాలపల్లి జిల్లాకు అధికారిక కార్యక్రమంలో భాగంగా వచ్చిన సందర్భంగా కోట గుళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోటగుళ్ళు ఆలయం రామప్ప నిర్మాణాన్ని పోలిన విధంగా ఉందని ఇక్కడి శివలింగం ఎంతో అద్భుతంగా ఉందని అన్నారు. ఆలయాన్ని సందర్శించి స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం ఆలయ అర్చకులు నాగరాజు వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆయన వెంట అసిస్టెంట్ ఆడిట్ అధికారి రవికుమార్, గణపురం ఎస్ఐ రేఖ అశోక్ లు ఉన్నారు.



# ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ ప్రకటించినందున ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయుటకు నోడల్ అధికారులను నియమిస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం వరంగల్‌ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. జిల్లాలో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బంధీగా అమలు చేయా లని అధికారులను ఆదేశించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నియమ నిబంధనలు, చట్టాలపై నోడల్ అధికారులు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో రాజకీయ నాయకులకు సంబంధించిన ఫొటోలు, ప్రకటనలు, పోస్టర్లు, బ్యానర్లు తొలగించాలని, బస్టాండ్ వంటి ప్రాంతాల్లో ఉన్న హోర్డింగులు, బ్యానర్లు, స్టిక్కర్లు తొలగించాలని ఆదేశించారు. ప్రజలను ప్రభావితం చేసేలా గోడలపై ఉన్న రాతలను చెరిపి వేయాలని, దేశ, రాష్ట్ర, స్థానిక రాజకీయ నాయకులకు సంబంధించిన విగ్రహాలను కవర్ చేయాలని ఆదేశించారు. ప్రతి రోజు నివేదికలు అందచేయాలని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన జరిగితే ఎన్నికల సంగం మార్గదర్శకాల. మేరకు తగు చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

# ఇసుక వేలంపాటను సద్వినియోగం చేసుకోవాలి

గార్ల, జనవరి31 ప్రభాతవార్త:

నిబంధనలకు విరుద్ధంగా నిల్వచేసిన పట్టుబడిన ఇసుకను ఫిబ్రవరి1న శనివారం తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించే వేలంపాటను సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ కె. కృష్ణవేణి ఒకప్రకటనలో పెర్కొన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా రాంపురం గ్రామ సమీపంలో అక్రమంగా నిల్వచేసిన ఇసుకను మండల గిర్ధావర్, పోలీస్‌ల సహకారంతో పట్టుకోవడం జరిగిందని, పట్టుబడిన 40ట్రాక్టర్ల ఇసుకను ప్రభుత్వ నిబంధనల మేరకు శనివారం గం.11.30లకు వేలం పాట నిర్వహించ బడునని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమే తెలిపారు.

# నులి పురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



నులి పురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలు తప్పని సరిగా వేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో నేషనల్ డి వార్మింగ్ డే జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటి సన్నాహక సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు. ఫిబ్రవరి 10న తీసుకొని వారికి తిరిగి 17 వ తేదీన అల్బెండజోల్ మాత్రలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 69,652 మంది పిల్లలు గుర్తించడం జరిగిందని జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో వైద్యాధికారి నుండి మొదలు కొని ఆశా సిబ్బంది వరకు డి వార్మింగ్ డే లో భాగస్వాములు కావాలని ఆదేశించారు. చిన్నారులకు వైద్య సిబ్బంది పర్యవేక్షణ లో మాత్రమే మాత్రలు ఇవ్వాలని పేర్కొన్నారు. పంచాయతీ అధికారులు గ్రామాలలో టామ్ టామ్ వేయించి అల్బెండజోల్ మాత్రల వాడకం గురించి విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు అందించాలని సూచించారు. 1 నుండి 3 సంవత్సరాలలోపు పిల్లలకు ట్యాబ్లెట్లును పిండి చేసి అందించాలని, 3 నుండి 19 సంవత్సరాల పిల్లలకు నేరుగా ట్యాబ్లెట్లు అందించాలని తెలిపారు. కడుపులో నులిపురుగుల ఉండటం వల్ల తిన్న ఆహారం వంటబట్టక పిల్లలు రక్త హీనతను గురవుతారని మాత్రలు వేసుకోవడం వల్ల నులిపురుగుల చనిపోతాయని, ఆహారం మంచిగా జీర్ణం అయి పిల్లల ఎదుగుదల బావుంటుందని తెలిపారు. అనంతరం మాతా శిశు వైద్య ఆరోగ్య సేవలు, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలపై గర్భిణీలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి గర్భిణీ సగటున రోజుకు తీసుకోవేయాల్సిన ఆహార నియమాలు తెలుపాలని అన్నారు. పిండం వృద్ధికి తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలు గర్భిణీలకు తెలియచేయాలని స్పష్టం చేశారు. ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్ల ద్వారా గర్భిణుల, శిశువుల ఆరోగ్యం అలాగే బాలింతలు ఆరోగ్యంపై కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి ఆరోగ్యవంతమైన శిశు జననానికి అవగాహన కల్పించాలని సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శ్రీదేవి, ఉమాదేవి, చైల్డ్ హెల్త్ ప్రోగ్రాం అధికారి డా ప్రమోద్ వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.


**IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL DISTRICT JUDGE; RANGAREDDY AT: L.B NAGAR**

O.S. No. 1124 of 2018

Between:

**D. Venkateshwar Reddy** ...Plaintiff

AND

**Ameena Begum & Others.** ...Defendant

To,

1. **Smt. Pariki Suvarna W/o. Baswaraj Sammaiah**, R/o.H.No.E-5, KTPP Colony, Chelpur, Ghanpur, Mulugu, Warangal District.
2. **Smt. Gaddam Rajitha W/o. G. Buchaiah**, R/o.H.No.E-11,K KTPP Colony, Chelpur, Ghanpur, Mulugu, Warangal District.

......Defendants No.130&131

**PUBLIC NOTICE**

Please to take notice in the above captioned matter i.e., O.S No.1124 of 2018. My client has filed a petition under Order 26 Rule 1 R/w Section 151 C.P.C, seeking Suit for Partition and Separate possession against you and you arrayed as Defendants in the above said suit.

Please take notice that the said case is posted to **12.02.2025** for your appearance and hearing and you hereby directed to appear either in person or through advocate along with related documents, if any, at 10:30 am, before the ***Hon'ble III Additional District Judge, Ranga Reddy: At L.B Nagar***. Failing which you may be set ex-parte and the matter will be decided in your absence and same is binding on you.

**(By order of the Hon'ble III Additional District Judge, Ranga Reddy: At L.B Nagar.)**

**R. ANURAG**
**SINDE MOHAN, Advocate**
H. No. 5-8-342, Flat No. 402, Govindu Marvel, Vamsiram Homes, Chirag, Ali Lane, Abids, Hyderabad-500001
**# 9849953939**

**IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL DISTRICT JUDGE; RANGAREDDY AT: L.B NAGAR**

I.A.NO 902 of 2018
IN
O.S. No. 1124 of 2018

Between:

**D. Venkateshwar Reddy** ...Petitioner/Plaintiff

AND

**Ameena Begum & Others.** ...Respondent/Defendant

To,

1. **Smt. Pariki Suvarna W/o. Baswaraj Sammaiah**, R/o.H.No. E-5, KTPP Colony, Chelpur, Ghanpur, Mulugu, Warangal District
2. **Smt. Gaddam Rajitha W/o. G. Buchaiah**, R/o.H.No.E-11,K KTPP Colony, Chelpur, Ghanpur, Mulugu, Warangal District

...Respondent/Defendant No.130&131

**PUBLIC NOTICE**

Please to take notice in the above captioned matter i.e., O.S No.1124 of 2018. My client has filed a petition under Order 26 Rule 1 R/w Section 151 C.P.C, seeking Suit for Partition and Separate possession against you and arrayed a Respondents in the above said I A in suit.

Please take notice that the said case is posted to **12.02.2025** for your appearance and hearing and you hereby directed to appear either in person or through advocate along with related documents, if any, at 10:30 am, before the ***Hon'ble III Additional District Judge, Ranga Reddy: At L.B Nagar***. Failing which you may be set ex-parte and the matter will be decided in your absence and same is binding on you.

(By order of the Hon'ble III Additional District Judge, Ranga Reddy: At L.B Nagar.)

**R. ANURAG**
**SINDE MOHAN, Advocate**
H. No. 5-8-342, Flat No. 402, Govindu Marvel, Vamsiram Homes, Chirag, Ali Lane, Abids, Hyderabad-500001
**# 9849953939**




## టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతుల అందజేత

*కాటారం, జనవరి 31, ప్రభాతవార్త*



ఫిజకల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి టాలెంట్ టెస్ట్‌ను జడ్పీహెచ్ఎస్ కాటారం పాఠశాలలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా కాటారం మండల విద్యాధికారిణీ శ్రీదేవీ హాజరయ్యారు. కాగా మండలంలో మొదటి మూడు స్థానాలు వచ్చిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేసినట్లు వెల్లడించారు. ప్రథమ బహుమతి కాటారం టిజిటిడబ్ల్యుఆర్‌యుజేసి(బాలురు) కె.అభిరాఘవన్ కళ్యాణ్, ద్వితీయ బహుమతి కాటారం టిజిటిడబ్ల్యుఆర్‌యుజేసి(బాలురు) ఎన్.మణిదీప్, తృతీయ బహుమతి కాటారం టిజిటిడబ్ల్యుఆర్‌యుజేసి(బాలికలు) జి.మేఘనలకు అందజేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమానికి మండల విద్యాధికారిణీ శ్రీధేవి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య, ఫిజకల్ సైన్స్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి గండు రాజబాబు, ఫోరం మండల బాధ్యులు పద్మజ, సైన్స్ ఉపాధ్యాయులు శ్రీనివాస్, సంపత్, లక్ష్మయ్య, నళిని, రాజయ్య, పరంసింగ్, మనోహర్ రెడ్డి, జ్యోతి, మౌనిక, శ్వేత పాల్గొన్నారు.

## 2లక్షల 50వేల ఎల్ఓసి అందజేత

*మహముత్తారం, జనవరి 31, ప్రభాతవార్త*



మండలంలోని స్తంభంపల్లి(పిపి) గ్రామానికి చెందిన పూజారి నరేష్ అనారోగ్య రీత్యా వైద్య చికిత్స కోసం సిఎంఆర్ఎఫ్ ద్వారా రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు రూ.2లక్షల 50వేల ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించినట్లు తెలిపారు. మంత్రి శ్రీధర్‌బాబు ఆసుపత్రి సహాయకులు వారికి హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎల్ఓసిని అందజేశారు. ఈసందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబుకు బాధితుడు, బాధితుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన భవనంలోకి పిఏసిఎస్ కార్యాలయం

*మహముత్తారం, జనవరి 31, ప్రభాతవార్త*

మహముత్తారం మండలకేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం యొక్క కార్యకలాపాలు నిర్వహించడం కోసం నూతన కార్యాలయం(తహాశీల్దార్ కార్యాలయం పక్కన) నిర్మించిన భవనంలోకి మార్చడం జరిగిందని పిఏసిఏస్ ఛైర్మన్ సోమ శాంతకుమార్, డైరెక్టర్‌లు, సిఈఓ మార్క శ్రీధర్ శుక్రవారం తెలిపారు. కావున ఇప్పటి నుండి నూతన కార్యాలయంలోనే పిఏసిఎస్ కార్యకలాపాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఛైర్మన్ సోమ శాంతకుమార్, వైస్ ఛైర్మన్ వెల్మరెడ్డి అనిల్ రెడ్డి, డైరెక్టర్‌లు లింగమల్ల చిన్న రాజయ్య, అజ్మీర సుజాత, వేల్పుల సమ్మక్క, కంపే రాజయ్య, సోదారి మల్లమ్మ, మహమ్మద్ అల్లాఉద్దీన్, సీఈఓ మార్క శ్రీధర్, అసిస్టెంట్ సీఈఓ చంద శ్రీనివాస్, స్టాఫ్ అసిస్టెంట్ సదానందం, లక్ష్మయ్య, అటెండర్ పుట్టల బాబులు పాల్గొన్నారు.



## పోలీంగ్ స్టేషన్‌ల పరిశీలన

*కాటారం, జనవరి 31, ప్రభాతవార్త*




మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ టీచర్స్ అండ్ గ్రాడ్యుయేట్ ఎన్నికల దృష్ట్యా కాటారం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలీంగ్ స్టేషన్ నెంబర్ 273, 498లను శుక్రవారం పరిశీలించినట్లు కాటారం తహాశీల్దార్ ఆర్.నాగరాజు తెలిపారు. పోలీంగ్ స్టేషన్ నందు సదుపాయాలైన లైట్స్, ఫ్యాన్స్, డ్రింకింగ్ వాటర్, టాయిలెట్స్ తదితర వాటిని పరిశీలించినట్లు తెలిపారు. వారివెంట నాయబ్ తహాశీల్దార్ మార్క రామ్మోహన్ గౌడ్, గిర్ధావర్ వెంకన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ దేవీ విగ్రహ ప్రతిష్టాపన

*మహముత్తారం, జనవరి 31, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహముత్తారం మండలకేంద్రంలో గౌండ్ల కులస్థుల ఆరాధ్య దేవత అయిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవీ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంను వేదపండితులచే ప్రత్యేక పూజలతోశుక్రవారం ఘనంగా ప్రతిష్టించినట్లు మహముత్తారం గౌడ సంఘం ప్రకటనలో పేర్కోంది. నేడు ఉదయం 11గంటలకు 7ఇండ్లు జోగు ఎత్తు కార్యక్రమం, ఆదివారం సాయంత్రం 4గంటలకు పోచమ్మ బోనాలు, సోమవారం 8గంటలకు జలాభిషేకం, మంగళవారం సాయంత్రం 5గంటలకు ఇంటికి రెండు బోనాలు, బుధవారం ఉదయం 11గంటలకు బంధుమిత్రులకు విందు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని మహముత్తారం గౌడ సంఘం ప్రకటనలో పేర్కోంది. కాగా గౌండ్ల కులస్థులు అధిక సంఖ్యలో చేరుకొని రేణుక ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ప్రమాదవశత్తు చెరువులో పడి వృద్ధుడు మృతి

*కాళేశ్వరం,జనవరి 31, ప్రభాతవార్త*



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం చెన్నూరు గ్రామానికి చెందిన మద్ద సమయ్య 55 కొన్ని రోజుల నుండి కాళేశ్వరం లోని దేవస్థానం ముందు పూలు అమ్ముకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు అదే క్రమంలో కాళేశ్వరం లోని మంగళికుంట చెరువుకు వెళ్లి పూలు తీసుకు వచ్చే క్రమంలో ప్రమాదవశత్తు నీటిలో మునిగి మరణించాడు కాళేశ్వరం గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు చేపల వేటకు వెళ్లగా మృతదేహాన్ని చూసి స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించారు ఎస్సై తమాషా రెడ్డి,వారి సిబ్బందితో వెళ్లి మృతదేహాన్ని పరిశీలించి మృతుడు ధరించిన దుస్తుల ఆధారంగా గ్రామానికి చెందిన చింతకింది వెంకట్ వారి సమీప బంధువు అని నిర్ధారించారు మృతుడి భార్య రాజమ్మ ఫిర్యాదు మేరకు ఎస్సై పంచనామా నిర్వహించి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

## జిల్లా స్థాయికి ఎంపికైన కాళేశ్వరం విద్యార్థిని

*కాళేశ్వరం, జనవరి 31, ప్రభాతవార్త*




మహాదేవపూర్ మండలం కాళేశ్వరం మహాదేవపూర్ మండల స్థాయిలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన ఫిజికల్ సైన్స్ పదవ తరగతి టాలెంట్ టెస్ట్ లో కాళేశ్వరం విద్యార్థిని కటుకు అలేఖ్య, అద్భుత ప్రతిభ కనపరిచి ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయికి ఎంపికైంది గతంలో జీవశాస్త్రంలో మండల, జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగిందని హెచ్ఎం అన్నపూర్ణ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాళేశ్వరం జడ్పిహెచ్ ఎస్ పాఠశాల లో చదువుతున్న ప్రతి విద్యార్థి,విద్యార్థినిలు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు ఉపాధ్యాయులు దొనికల రాజేందర్,ఉపాధ్యాయురాలు సువర్ణ ను హెచ్ఎం ప్రత్యేకంగా అభినందించారు , ఉపాధ్యాయుల సమిష్టి కృషి వల్లె ఈ విజయం సాధ్యమైందని వారు కొనియాడారు



## రోడ్డు భద్రత ర్యాలీ

*కాళేశ్వరం, జనవరి 31, ప్రభాతవార్త*

మహాదేపూర్ మండలం కాళేశ్వరం జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కాళేశ్వరం ఎస్సై జి తమాషారెడ్డి. ఆధ్వర్యంలో గ్రామ ప్రజలతో కలిసి ఆటోలతో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రోడ్డు భద్రత పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని రోడ్డు భద్రతకు సంబంధించిన పలు నియమాలను వారు గ్రామ ప్రజలకు ఆటో డ్రైవర్లకు వివరించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కాళేశ్వరం ఆటో యూనియన్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ హైవే పనులకు ఆటంకాలు కలిగించొద్దు

**ఆర్డీవో ఎన్ రవి.**

*చిట్యాల, జనవరి 31 ప్రభాతవార్త :*



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే పనులకు రైతులు ఎలాంటి ఆటంకాలు కలిగించరాదని ఆర్డీవో ఎన్ రవి అన్నారు. మండలంలోని గిద్ద ముత్తారం, కాల్వపల్లి లో జరుగుతున్న నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే పనులను ఆయన శుక్రవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ నేషనల్ హైవే గ్రీన్ ఫీల్డ్ పనుల సందర్భంగా భూ సమస్యలు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. భూములు కోల్పోయిన రైతులకు ఇప్పటికే పరిహారం చెల్లించడం జరిగిందని తెలిపారు. పనులకు ఆటంకాలు కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట తహసిల్దార్ హేమ, ఆర్ఐ రాజు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రిన్సిపాల్ భిక్షపతికి ఆత్మీయ ఘన సన్మానం

*చిట్యాల, జనవరి 31 ప్రభాతవార్త :*

మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల, కళాశాల ప్రిన్సిప ల్ గోల్కొండ బిక్షపతి 26 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు ను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా అందుకున్న విషయం తెలిసిందే ఈ మేర కు శుక్రవారం ఏ వై ఎస్ మండల శాఖ అధ్యక్షుడు సరి గొమ్ముల రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా ఆత్మీయ సన్మానం చేశారు. ముఖ్య అతిథిగా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచారం కార్యదర్శి పుల్ల మల్లయ్య పాల్గొన్నారు . ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా చిట్యాల గురుకుల పాఠశాలకు ప్రిన్సిపాలగా గోల్కొండ బిక్షపతి చేస్తున్న సేవల గుర్తించి రెండు పర్యాయాలు అవార్డు రావడం గొప్ప విషయం అని కొనియాడారు . అనంతరం శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రంలో ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోల్కొండ సురేష్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు గుర్రం తిరుపతి, గుర్రం రాజమోళి, పాముకుంట్ల చందర్ కట్కూరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# భద్రతకు మరో పేరు టి జి ఎస్ ఆర్టీసీ

## ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ సురక్షిత డ్రైవింగ్ చేయాలి

## వరంగల్ నగర పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝ

*జనవరి 31, ప్రభాతవార్త బాలసముద్రం :*

ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షిత డ్రైవింగ్ చేయాలని వరంగల్ నగర పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝ పిలుపునిచ్చారు. హనుమకొండ ఆర్టీసీ డిపోలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని శుక్రవారం వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ భద్రతకు మరో పేరు ఆర్టీసీ అని, ట్రాఫిక్ రూల్స్ తో పాటు స్థానిక ప్రయాణ కండిషన్స్ కూడా గమనిస్తూ డ్రైవింగ్ చేయాలని పిలుపునిచ్చారు. గత సంవత్సరంతో పోల్చితే ప్రమాదాల శాతం బాగా తగ్గిందని ఇందులో ముఖ్యంగా ఆర్టీసీ వారి పాత్ర గణనీయంగా ఉందన్నారు. అందుకు ఆర్టీసీ డ్రైవర్లను, ఆర్టీసీ అధికారులను అభినందిస్తున్నానని అన్నారు. సుమారు 4050 మంది ప్రాణాలు డ్రైవర్5 చేతిలో ఉంటాయన్న విషయాన్ని గమనిస్తూ డ్రైవింగ్ చేయాలన్నారు. ట్రాఫిక్ కూడళ్లలో మరింత అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వరంగల్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ డి. విజయభాను మాట్లాడుతూ అత్యంత భద్రతతో గత 32 సంవత్సరాలుగా ఎటువంటి ప్రమాదాలు లేకుండా పనిచేస్తున్న డ్రైవర్లకు సేఫ్టీ అవార్డు ఇస్తున్నామని అన్నారు. వీరిని చూసి మిగతా డ్రైవర్లు కూడా ఎటువంటి ప్రమాదం జరగకుండా సేఫ్టీ అవార్డులు పొందాలని అన్నారు. ప్రతి డ్రైవర్ ఒత్తిడి లేకుండా డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాలు నివారించి కార్పొరేషన్ మరింత సురక్షితమని తెలియజేయాలన్నారు. ఆర్టీసీ అంటేనే సురక్షిత ప్రయాణమని,ఆ పేరును ఎల్లప్పుడూ కాపాడే బాధ్యత ప్రతి డ్రైవర్ పై ఉందన్నారు. తమ సర్వీస్ లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా సుదీర్ఘంగా డ్రైవింగ్ చేసిన రీజియన్ లోని 9 డిపో నుండి 32 సంవత్సరాలుగా ఎటువంటి యాక్సిడెంట్ చేయకుండా ఉన్న ఉత్తమ డ్రైవర్లను అభినందించి, సన్మానించారు. వీరిని ప్రతి డ్రైవర్ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ మన్నన్ భట్, డిప్యూటీ రీజినల్ మేనేజర్లు కేశరాజు భాను కిరణ్ ,మాధవరావు, హనుమకొండ డిపో మేనేజర్ భూక్యా ధరంసింగ్, వరంగల్1 డిపో మేనేజర్ వీ మోహన్ రావు, వరంగల్2 డిపో మేనేజర్ వీ జ్యోత్స్న, పరకాల డిపో మేనేజర్ రవిచంద్ర, నర్సంపేట డిపో మేనేజర్ ప్రసన్నలక్ష్మి, తొర్రూరు డిపో మేనేజర్ వి పద్మావతి, భూపాలపల్లి డిపో మేనేజర్ ఇందు, మహబూబాబాద్ డిపో మేనేజర్ శివ, జనగామ డిపో మేనేజర్ స్వాతి, పీఓ పి. అర్పిత,వివిధ





డిపోల అసిస్టెంట్ మేనేజర్స్, ట్రాఫిక్ సూపర్వైజర్స్, మెకానికల్ సూపర్వైజర్స్, సేఫ్టీ వార్డెన్స్,డీఐ లు, డ్రైవర్లు, మెకానిక్ లు,ఆర్టీసీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచిన ఆర్టీసీ ఉద్యోగులకు బహుమతులను అందజేశారు.




# కేయూ నూతన రిజిస్ట్రార్‌గా ఆచార్య వి.రామచంద్రం

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 31 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ నూతన రిజిస్ట్రార్‌గా ఆచార్య వి.రామచంద్రం ను నియమిస్తూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు అడ్మినిస్ట్రేషన్ విభాగ సహాయ రిజిస్ట్రార్ సిహెచ్.ప్రణయకుమార్ ఉత్తర్వులు జారీచేశారు. ఆచార్య రామచంద్రం విశ్వవిద్యాలయంలో 1991వ సంవత్సరంలో ప్రవేశించారు. గతంలో అదనపు పరిక్షల నియంత్రణ అధికారిగా, విశ్వవిద్యాలయ అభివృద్ధి అధికారిగా, పొలిటికల్ సైన్సు విభాగ అధిపతిగా, పాఠ్యప్రణాళిక అధ్యక్షులుగా పని చేశారు. ప్రస్తుతం విశ్వవిద్యాలయ దూర విద్యకేంద్ర సంచాలకులుగా, సైకాలజీ విభాగ అధిపతిగా, కాలేజీ డెవలప్మెంట్ కౌన్సిల్ డీన్‌గా, విశ్వవిద్యాలయ విద్యాకళాశాల ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్నారు. జనవరి 31వ తేదిన ఆచార్య పి.మల్లారెడ్డి నుంచి బాధ్యతలు స్వీకరించారు. 33సంవత్సరాల బోధనా, పరిశోధన అనుభవం, ఆచార్య రామచంద్రం నేతృత్వంలో 6గురు పరిశోధకులు డాక్టరేట్ పొందారు. నలుగురు పరిశోధకులు ఎంఫిల్ పట్టా పొందారు. 47సెమినార్‌లు, కాన్ఫరెన్స్ హాజరయ్యారు. 34కు పైగా పత్రాలను వివిధ సెమినార్‌లలో పత్రాలు సమర్పించారు. 2పుస్తకాలు ముద్రితం చేశారు. 31పైగా పబ్లికేషన్‌లు కలిగి ఉన్నారు. ఆచార్య రామచంద్రం పొలిటికల్ సైన్సు, సైకాలజీ, విద్యావిభాగంలో డాక్టరేట్ పొందారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య వి.రామచంద్రంను అభినందించారు.



# ఇటు పథకాల పంపిణీ.... అటు ప్రారంభం కానున్న స్థానికం !

## జాతరగా శోభిల్లమన్న పరకాల ఆరేండ్ల తర్వాత నయా జోష్ !

*(పరకాల ప్రభాతవార్త )*

పరకాల నియోజకవర్గంలోని పల్లెల్లో నూతన ఆధ్యాయానికి ఆరేండ్ల తర్వాత తెరలేవనుంది. వచ్చే నెలలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ జారీ కానుంది. స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఎన్నికల సమయంలో ఇచ్చిన గ్యారెంటీల హామీలో పదవీ శ్రీకారం చేపట్టిన రోజునే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి ఆమోద ముద్ర వేయడం గమనార్హం. అలాగే రూ.500లకే గ్యాస్, ఉచిత విద్యుత్ చేస్తూ వచ్చింది. ఆరు గ్యారెంటీలను స్థానిక ఎన్నికల దాకా సాగదీస్తూ వచ్చింది. మూడు గ్యారెంటీల తర్వాత మరో మూడు గ్యారెంటీలను స్థానిక ఎన్నికలకు ముందు ప్రకటించి, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి న్యాయం చేకూరేలా చర్యలు తీసుకుంటున్నది. అయితే వయో పరిమితి దాటిన నిరుద్యోగుల్లో మాత్రం నిరాశ నిండుకున్నది. కేసీఆర్ పాలనలో 57 సంవత్సరాలకే వృద్ధాప్య పింఛన్ అంటూ ప్రకటిస్తే నిరుద్యోగులందరు ఆన్ లైన్ దరఖాస్తులు చేసుకుని జేబులు గుల్ల చేసుకున్నారు. ఇప్పటికే వృద్ధాప్య పింఛన్ ను ఆశిస్తున్న వారికి, నిరుద్యోగులకు భృతి లాంటి పథకం అమలుపర్చడం అనివార్యమని రాజకీయ విజ్ఞులు అంటున్నారు. ఎందుకంటే యువత, నిరుద్యోగ, వృద్ధుల ఓట్లే ప్రతి ఎన్నికల్లో కీలకం కానున్నాయి. కేసీఆర్ చేయని నిరుద్యోగ భృతి అమలును సీఎం రేవంత్ రెడ్డి ప్రకటిస్తే స్థానికంలో ఎంపి పోటీల్లో కోల్పోయిన స్థానాలను కూడా తిరిగి గెలుచుకునే అవకాశాలు మెండుగా ఉంటాయని అంటున్నారు విశ్లేషకులు. కొందరు ఇళ్ళ వద్ద లేకపోవడంతో ఉచిత విద్యుత్ కు నోచుకోలేక పోయారు. వారందరికి కూడా ఖిజీరో బిల్లుఖి కు అర్హులను చేయాలని అంటున్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన వారి వద్ద చేతిలో చిల్లిగవ్వ కూడా లేదని అలాంటి వారికి తొలుత రూ. లక్ష మంజూరు చేస్తే పనులు మొదలు పెడతారని పలువురు అంటున్నారు. ఇదిలా ఉండగా ఆరేండ్ల తర్వాత నిర్వహించనున్న స్థానిక ఎన్నికల్లో నయా జోష్ రానున్నది. దాంతో పరకాల పల్లెల్లో జాతర లాంటి సంబరాల సందడి రాజుకోనుంది. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రధానమైన ఆరు గ్యారెంటీల హామీలను అమలు చేయడానికి పూనుకుంది. వేగవంతంగా లబ్దిదారులకు అదెలా అధికారులను సన్నద్ధం చేసింది. అంతా సజావుగా జరిగితే కొందరికి శాపం... ఒకవైపే విజయం అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

# ఆర్ట్స్ కళాశాల డిగ్రీసెమిస్టర్ పరీక్షల ఫలితాలు వెల్లడి!

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 31 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల( స్వయం ప్రతిపత్తి) గత నవంబర్, డిసెంబర్లో నెలల్లో నిర్వహించిన బిఎ, బీకాం, బీఎస్సీ డిగ్రీ మొదటి, మూడవ, ఐదవ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను శుక్రవారం ప్రిన్సిపల్ కార్యాలయంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, కాకతీయ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ కట్ల రాజేందర్ విడుదల చేశారు. ఇందులో మొదటి సెమిస్టర్‌లో 1370మంది దరఖాస్తు చేసుకోగా 1355మంది పరీక్ష రాశారు, ఇందులో 592మంది ఉత్తీర్ణత 43.59శాతం సాధించారు. మూడవ సెమిస్టర్‌లో1070మంది దరఖాస్తు చేసుకోగా 1024మంది పరీక్ష రాశారు ఇందులో 601మంది ఉత్తీర్ణత 58.69శాతం సాధించారు. ఐదవ సెమిస్టర్ పరీక్షలో 830 మంది దరఖాస్తు చేసుకోగా798 మంది పరీక్ష రాయగా 519మంది 65.04శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 53.84శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జ్యోతి తెలిపారు. పరీక్షలు నిర్వహించిన 45రోజుల్లో ఫలితాలు వెల్లడి చేసినట్లు పేర్కొన్నారు. కేయూ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ రాజేందర్ మాట్లాడుతూ వచ్చే విద్యాసంవత్సరం నుండి పరీక్ష పత్రాల మూల్యాంకం ఆన్లైన్లో చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లాల్లో స్వయం ప్రతిపత్తిగల కళాశాలలో పరీక్షలు నిర్వహణ, ఫలితాలు వెల్లడి సులభతరం అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పుల్లరమేష్, పరీక్షల విభాగం అధికారులు డాక్టర్ గిరిప్రసాద్, విభాగాల అధిపతులు పాల్గొన్నారు.



# పేద ప్రజల జీవితాలతో ఆడుకుంటున్న కాంగ్రెస్ సర్కార్.

## బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ.

*శాయంపేట,జనవరి 31,ప్రభాత వార్త :*

ఎన్నికల సమయంలో ఓట్ల కోసం ఆరు గ్యారెంటీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజల జీవితాలతో చెలగాటమాడుతోందని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ అన్నారు. మండలంలోని తహరాపూర్ గ్రామంలో బిజెపి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాని మండల పార్టీ అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలు, 66 మోసాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో గ్రామ సభలను నిర్వహించి ప్రజలకు తీర్చలేని ఆశలు పెడుతూ నిరాశకు గురి చేస్తోందన్నారు. కాంగ్రెస్ నాయకులు, అధికారులకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు ఇవ్వాలని రామకృష్ణ డిమాండ్ చేశారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త పథకాలను అమలు చేస్తున్నామంటూ మోసం చేస్తుందని పేర్కొన్నారు. మండలంలో ఒకే గ్రామాన్ని పైలట్ గ్రామంగా ఎంపిక చేయడం చాలా సిగ్గుచేటన్నారు.ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజలకు ఆశలు కలిగిస్తోందని ఎద్దేవా చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రజల పక్షాన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు ఉప్పు రాజు, కుక్కల మహేష్, భూత అధ్యక్షులు కుక్కల తిరుపతి, బండి ప్రవీణ్, నిమ్మల రాజకుమార్, కుక్కల రమేష్, రేణుకుంట్ల చిరంజీవి, రాస తిరుపతి పాల్గొన్నారు



# ఇంటింటికి వెళ్లి మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరా పై ఆరా తీయాలి

ఫిబ్రవరి,మార్చి,ఏప్రిల్ మూడు నెలలకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలి.

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు, జనవరి 31, ప్రభాతవార్త :** ఇంటింటికి వెళ్లి మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరా పై ఆరా తీయాలని, ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ మూడు నెలలకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మిషన్ భగీరథ వాటర్ సప్లై పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలం సమీపిస్తున్నందున ముందస్తు చర్యల్లో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి మిషన్ భగీరథ వాటర్ సప్లై గురించి అడిగి తెలుసుకుని ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ మూడు నెలలకు గాను ప్రణాళికలు రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. గత సంవత్సరం అనుభవంలో దృష్టిలో పెట్టుకొని వేసవిలో త్రాగునీటి సమస్యలు రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సమీపంలో ఉన్న బావులు, చెరువులు, హ్యాండ్ పంపులు, లోకల్ బోర్వెల్స్, ట్యూబ్ వెల్స్, వ్యవసాయ బోర్లు గుర్తించి ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో కే సురేష్ మిషన్ భగీరథ సి ఈ వరంగల్, మల్లేశం ఎస్ ఈ, ఆర్డబ్ల్యూఎస్ డీఈలు ఏఈలు, 9 మండలాల ఎంపీడీవోలు, ఎంపీఒలు, జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

రహదారి భద్రత మన అందరి బాధ్యత.

రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం.

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలు రక్షించాలి.

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు, జనవరి 31, ప్రభాతవార్త :** సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, రహదారి భద్రత మన అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రం లోని రవాణా శాఖ కార్యాలయం నుంచి జాతీయ రోడ్డు భద్రతా మసోత్సవం ముగింపు సందర్భంగా రహదారి సురక్ష అభియాన్శ్రద్ధ రోడ్డు భద్రత అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. రహదారి భద్రత మన అందరి బాధ్యత సమాజిక బాధ్యతగా రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలు రక్షించాలని అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాలు జనవరి 1 నాడు ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లా లో రవాణా శాఖ అధికారులు, ట్రాఫిక్ రూల్స్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. ప్రచారం సామాజిక బాధ్యతగా రోడ్డు భద్రత లో ప్రజలు భాగస్వామ్యం అయితే ప్రమాదాలు నివారించ వచ్చని ఆయన తెలిపారు. వాహనాలను అందరూ జాగ్రత్తగా నడపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ సంబంధిత అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ ఆర్ సి క్యాలెండర్ ను ఆవిష్కరించిన ములుగు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర

జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరణ కార్యక్రమం పాల్గొన్న రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ పోరిక రవీందర్, గోగులమూడి హరికృష్ణ జిల్లా రవాణా శాఖ అధికారి (ఆర్టీవో) శ్రీనివాసులకు క్యాలెండర్ అందజేత



**ములుగు, జనవరి 31, ప్రభాతవార్త :** జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) తెలంగాణ రాష్ట్ర కమిటీ క్యాలెండర్ను ములుగు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర ఆవిష్కరించారు. ఎన్ హెచ్ ఆర్ సి నేషనల్ జనరల్ సెక్రటరీ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆదేశాల మేరకు ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర మాట్లాడుతూ భారత రాజ్యాంగ చట్టాలను అనుసరించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం అభినందనీయమని అయన అన్నారు. అవినీతి, అక్రమాలకు తావులేని సమాజం కోసం జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) సంస్థ చేస్తున్న కార్యక్రమాలను కమిటీ నాయకుల ద్వారా తెలుసుకొని అభినందించారు. సామాజిక సేవలు అందిస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండేందుకు ఎన్ హెచ్ ఆర్ సి సంస్థ ముందుకు రావడం సంతోషకరమని ఆయన అన్నారు. అనంతరం జిల్లా రవాణా శాఖ అధికారి (ఆర్టీవో) శ్రీనివాసులకు క్యాలెండర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ పోరిక రవీందర్, గోగులమూడి హరికృష్ణ, స్టేట్ సోషల్ మీడియా కో కన్వీనర్ కోడిపాక రవి, జిల్లా అధికార ప్రతినిధి కట్టయ్య యాదవ్, మల్లంపల్లి, ములుగు వెంకటాపూర్, గోవిందరావుపేట, కన్నాయిగూడెం మండలాల అధ్యక్షులు గట్ల రవి, రాము, ఎనబోతుల రాజు, కొండి రమేష్, మనార్శని శ్యామ్, ములుగు పట్టణ అధ్యక్షురాలు ఉప్పుల కోమల, ములుగు మండల ఉపాధ్యక్షులు బుద్దే మల్లయ్య, వెంకటాపూర్ మండల ప్రధాన కార్యదర్శి వెలిశోజు లత ప్రేమ్ సాగర్, ములుగు పట్టణ ప్రధాన కార్యదర్శి బలుగూరి జనార్ధన్ తదితరులు పాల్గొని జిల్లా కేంద్రంలో ఘనంగా క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ములుగు జిల్లా కలెక్టర్ కలిసిన నాయకులు

***ములుగు, జనవరి 31, ప్రభాతవార్త :***

గత ప్రభుత్వం చేపట్టిన దళిత బంధు మొదటి విడత లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆగిన దళిత బంధు నిధులను వారి అకౌంట్లో జమ జమ చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి దళిత బంధు సాధన ఐక్య పోరాట సమితి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము .... అలాగే రెండో విడత దళిత బంధు లబ్ధిదారులుగా ఎంపికైన వారికి కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని దళితుల జీవితాలలో వెలుగు నింపాలని దళిత బంధు నిధులను విడుదల చేసి దళితుల కుటుంబాన్ని ఆదుకోవాలని న్యాయం చేకూర్చాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ రాష్ట్ర దళిత బంధు సాధన ఐక్య పోరాట సమితి తరపున విన్నవించుకుంటున్నాము ఈరోజు ములుగు జిల్లా కలెక్టర్ గారిని కలిసి రెండో విడత దళిత బంధు లబ్ధిదారుల మాకు మంజూరు అయిన నిధులను మా యొక్క అకౌంట్లో జమ చేయాలని కలెక్టర్ గారికి విన్నవించుకోవడం జరిగింది...దీనికి కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించి ఆ యొక్క నిధులు నివేదికను ప్రభుత్వానికి పంపిస్తానని తెలియడం జరిగింది...ఈ కార్యక్రమంలో రాష్ట్ర చిట్టమల్ల సమ్మయ్య కావేరి చిన్నికృష్ణ కవపల్లి బాబు దర్శనాల సంజీవ జనగాం రవి కాళ్ళ రామకృష్ణ మాదరి రాంబాబు కర్నే ఓంకారు లేగల రవి దేపాక శ్రీరాములు వివిధ మండలాల లబ్ధిదారులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## ఫిబ్రవరి 3 నుండి ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు

జిల్లా ఇంటర్ విద్యాధికారి శ్రీమతి చంద్రకళ.



**ములుగు, జనవరి 31, ప్రభాతవార్త :** ఫిబ్రవరి 3వ తేదీ నుండి 22వ తేదీ వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయని తెలిపినారు. ప్రాక్టికల్ పరీక్షల సన్నాహక సమావేశము ఈరోజు ములుగు జిల్లా జూనియర్ కళాశాల యందు నిర్వయించినారు. జిల్లా ఇంటర్ విద్యాధికారి గారు పరీక్షా నిర్వహణకు గాను పరీక్షా కేంద్రాలలో కావలసిన ఏర్పాటులను ముందుగా ఏర్పాటు చేసుకోగలరని సూచనలు చేసినారు మరియు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తలు పాటించాలని సూచించారు విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసుకోవాలని, విద్యార్థులకు పరీక్షా సమయాలపై అవగాహన కల్పించాలని తెలిపినారు. ఈ సమావేశానికి, వీరేందర్, శ్రీనివాసు ములుగు ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్, శ్రీమతి భగవద్ గీత మరియు జిల్లాలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల ముఖ్య పర్యవేక్షణ అధికారులు మరియు సంబంధిత సబ్జెక్టు లెక్చరర్లు హాజరయినారు. ములుగు జిల్లాలో 1164 రెండవ సంవత్సరం జనరల్ విద్యార్థులు, 241 రెండవ సంవ త్సరం ఒకేషనల్ విద్యార్థులు ప్రాక్టికల్ పరీక్షలకు హాజరు కానున్నారని అందుకు తగిన ఏర్పాట్లను, 13 పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు తెలిపినారు.

## మల్లంపల్లి మండలానికి ప్రభుత్వ నిబంధనల మేరకే అధికారులు నియమించాలి.



**ములుగు, జనవరి 31, ప్రభాతవార్త :** నూతనంగా పరిపాలన సౌలభ్యం కోసం నేరుగా ప్రజలకే సేవలందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం మల్లంపల్లిని మండలంగా ప్రకటించిన విషయం మనందరికీ తెలిసిందే కానీ అధికారులు మాత్రం మండలాధికారుల నియమించే విషయంలో నియమ నిబంధనలు పాటించట్లేదు అనే గుసగుసలు విన బడుతున్నాయి. జిల్లాలో పనిచేస్తున్న సీనియర్ పంచాయతీ కార్యదర్శులను ఎంపీవోలుగా నియమించడం జరగాలి కానీ దానికి విరుద్ధంగా జూనియర్లకు నియమిస్తే పరిపాలన గుంటుపడే అవకాశం ఉంటుంది. అలాగే ఎంపీడీవో, ఎమ్మార్వో లను కూడా రెగ్యులర్ అధికారుల నియమించి పరిపాలన సౌలభ్యంకొరకు ఎందుకోసమైతే మల్లంపల్లి మండలం కేంద్రంగా ప్రకటించారు అన్ని శాకలవారిని అనుభవము వున్నవారిని మాత్రమే పరిపాలనిమితము (సౌలభ్యం) కొరకు అధికారులను వెంటనే నియమించాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

## మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

టిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి బడే నాగ జ్యోతి



**ములుగు, జనవరి 31, ప్రభాతవార్త :** ములుగు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సాని కొమ్ము రమేష్ రెడ్డి నాయనమ్మ సీతారామమ్మ నిన్న రాత్రి మరణించగా విషయం తెలుసుకున్న ములుగు జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్, బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి బడే నాగజ్యోతి సీతా రామమ్మ మృత దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, వారి యొక్క కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం కాసిందిపేట గ్రామానికి చెందిన మహమ్మద్ సర్వర్ ఇనీయా మృతిచెందగా ఆమె మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలిపారు.

# సైన్స్ పై మక్కువ పెంచుకోవాలి

**మండల విద్యాశాఖాధికారి తేజావత్ వెంకటేశ్వరరావు**

**వాజేడు ప్రభాతవార్త** విద్యార్థులు సైన్స్ పై మక్కువ పెంచుకోవాలని వాజేడు మండల విద్యాధికారి తేజావత్ వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం వాజేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో (ఎఫ్.పి.ఎస్.టి) ఫోరమ్ ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఆధ్వర్యంలో జరిగిన భౌతిక రసాయన శాస్త్ర పరీక్షలో బహుమతులు పొందిన విద్యార్థులను వెంకటేశ్వరరావు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనందరావు లు అభినందించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నిజ జీవితంలో సైన్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని సైన్స్ పై మక్కువ పెంచుకొని భవిష్యత్తు లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వెంకటేశ్వరరావు అన్నారు. ప్రధానో పాధ్యాయులు ఆనందరావు మాట్లాడుతూ రాబోయే కాలమంతా శాస్త్ర సాంకేతికత పైనే ఆధారపడి ఉంటుందని అందుకనే విద్యార్థులు ఇప్పటినుంచే సాంకేతిక అంశాలను దృష్టిలో ఉంచుకొని ముందుకు సాగాలని విద్యార్థులకు తెలియజేశారు గతంలో పరీక్షలు అంటే పెన్ను పేపర్ విధానం ఉండేదని ప్రస్తుతం ఆన్లైన్ ద్వారానే పరీక్షలు జరుగుతున్నాయని ఆన్లైన్ విధానానికి విద్యార్థులు జంకకుండా పరీక్షలు రాయాలని విద్యార్థులకు



సూచించారు. ఆన్లైన్లో పరీక్ష నిర్వహించిన భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. ఈ పరీక్షలో ప్రథమ బహుమతి రుద్ర రోషిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వాజేడు నాగారం, ద్వితీయ బహుమతి జి. దీప్తిక ఎ జి హెచ్ఎస్ పెద్ద గొల్లగూడెం, తృతీయ బహుమతి ఏ. ఐశ్వర్య కేజీబీవీ వాజేడు లను మండల విద్యాధికారి మరియు ప్రధానోపాధ్యాయులు అభినందించారు ఈ కార్యక్రమంలో స్వరూప్ సింగ్, ఆనంద్, రవి కుమార్, కుమార్ బాబు, రాజేష్, రోజారాణి, నాగలక్ష్మి, వెంకటేశ్వర్లు, నర్సింగరావు, ఈశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కోట్లతోపనులు,,,, కొండపర్తిలో వెలుగులు,,,!!

**తాడ్వాయి ప్రభాతవార్త (31జనవరి)** ఓ గ్రామాన్ని రాష్ట్రగవర్నర్ దత్తత తీసుకుని అభివృద్ధి చేయడం అనేది ఇప్పటికి రాస్టంల ఎక్కడ జరుగలేదు. కానితెలంగాన రాష్ట్రగవర్నర్ దృష్టిపెట్టి ములుగు జిల్లాలోని ఒకుగ్రామ (కొండపర్తి)ని ఎంచుకోవడం ఆగ్రామ గిరిజనులను అదృష్టం వరించి నట్లయింది.దీనికి కారణం మంత్రిసీతక్క ప్రత్యేక దృష్టిపెట్టినట్లు తెలుస్తుంది. కోట్లరూపాయలతో ఇక్కడ పనులు చేపట్టడం ఆశ్చర్యం కలుగు తుంది. శతాబ్దాలుగ కొండపర్తిలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదు. అధికారులు అయితే ఆగ్రామం వైపుకన్నెత్తి చూడలేదు. నిర్లక్షబావంతో ఉన్నారు. ఐటీడీఏ అయితే అంటీ ముట్టలేదు. అందుకనె మంత్రిసీతక్క ప్రత్యేకదృష్టి పెట్టినట్లు తెలుస్తుంది. ఇక్కడి ఇండ్లన్నీ ఇందిరమ్మ ఇండ్లుగా మార్చాలని, కమ్యునిటి భవనాలు రెండు, పాఠశాలకు,అంగన్ వాడీకి నూతనభవనాలు, వాగునీరు వృథా అవకుండా చెక్ డ్యామ్, ప్రదానరోడ్డు నుంచి ఊరిలోకి బీటిరోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. రోడ్డు,ఇండ్లు తప్పమిగావనులు చకచకా



అయిపోయాయి. రోడ్డు, ఇండ్లకు ఫిబ్రవరి 7న రాష్ట్రగవర్నర్ జీష్ణదేవ్ శర్మ కొండపర్తి రానున్నారని, తెలసింది. ఈపనులన్ని కలెక్టర్ దివాకర్ దగ్గర ఉండిపనులు పూర్తిచేపిస్తున్నారు. దీంతో కొండపర్తిలో కోట్లతో పనులు జరిగాయి. అభివృద్ధి వెలుగు లు ప్రసాదంగా మారాయి. జిల్లాలోనే మొదటిసారిగా గిరిజన గ్రామం ఎంపిక కావడం జిల్లాలోనే సంచలనమైంది. అభివృద్ధి పనులు చకచకా సాగాయి.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు నిర్మాతలు ఉపాధ్యాయులే

**జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని**




**ములుగు, జనవరి 31, ప్రభాతవార్త :** జిల్లాలోని ఉపాధ్యాయులకు నిర్వహించబడుతున్నటువంటి కెరీర్ కౌన్సిలింగ్ మరియు గైడెన్స్ శిక్షణా కార్యక్రమం ముగింపు కార్యక్రమానికి హాజరైనటువంటి జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని గారు మాట్లాడుతూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని అన్నారు. వారి ఉజ్వల భవిష్యత్తు నిర్మాతలు ఉపాధ్యాయులేనని, విద్యార్థి ఉన్నత శిఖరాల వైపు ప్రయాణించాలంటే మార్గ నిర్దేశకుడుగా ఉపాధ్యాయుడు ఉండాలని వారు అన్నారు. ప్రతి విద్యార్థిలో అంతర్గతంగా శక్తి దాగి ఉంటుందని, వారిలో ఉన్నటువంటి గొప్ప లక్షణాన్ని, శక్తిని గుర్తించి విద్యార్థికి తనపై తనకు నమ్మకం కలిగిస్తూ మార్గదర్శినిర్దేశం చేసినట్లయితే వారు అద్భుతాలను సాధిస్తారని అన్నారు. మరియు సమాజంలో మంచి కంటే చెడు తొందరగా పాకుతోందని మంచి విషయాల కంటే చెడు వ్యసనాలు విద్యార్థులను యువతను తొందరగా ఆకర్షిస్తాయి. కావున విద్యార్థులు యువత వాటి పట్ల ఆకర్షితులు కాకుండా ఉపాధ్యాయులు సరైన మార్గ నిర్దేశం చేయాలని, భవిష్యత్తు బంగారు బాటలు వేయాలంటే చదువు ఎంతో ముఖ్యమని, మనం వేసే చిన్న తప్పటడుగులు వారి భవిష్యత్తును, వారి కుటుంబాలను ఎలా అతలాకుతలం చేస్తున్నాయో వారికి అవగతం అయ్యేలా తెలిపి వారిని సన్మార్గం వైపు నడిపించేందుకే ఈ రెండు రోజుల కెరీర్ కౌన్సిలింగ్ మరియు గైడెన్స్ శిక్షణా కార్యక్రమం నిర్వహించబడిందని వారు అన్నారు. శిక్షణ పొందినటువంటి ఉపాధ్యాయులు వారి పాఠశాలలలో విద్యార్థులకు వారి యొక్క భవిష్యత్తు కార్యాచరణ పై మార్గ నిర్దేశం చేస్తూ విద్యార్థులను సన్మార్గంలో ముందుకు నడిపిస్తూ పరీక్షల పట్ల భయం లేకుండా ప్రశాంతమైన స్వేచ్ఛ వాతావరణంలో పరీక్షలు రాసేందుకు సంసిద్ధులను చేయాలని అన్నారు. అదేవిధంగా ప్రతి పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఉదయం మరియు సాయంత్రం ప్రత్యేక తరగతులు విధిగా డీసీఈబి ద్వారా అందజేయబడినటువంటి 40 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తూ, పాఠశాల మరియు విద్యార్థుల అవసరాలను బట్టి సృజనాత్మక కార్యక్రమాలను జోడిస్తూ ములుగు జిల్లా రాష్ట్రంలో ఉత్తమ ఫలితాలను సాధించుటకు కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ సమన్వయకులు సమగ్ర శిక్ష ప్లానింగ్ కోఆర్డినేటర్ అర్షం రాజు, కోఆర్డినేటర్లు గుల్లపల్లి సాంబయ్య, సైకం శ్రీనివాస్ రెడ్డి రిసోర్స్ పర్సన్ లు జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, మురళీధర్, ప్రతాప్, ఫణిందర్ మరియు జిల్లాలోని 53 పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# గుండె జబ్బుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి

**ములుగు, జనవరి 31, ప్రభాతవార్త :** అపోలో ఆసుపత్రి హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో చేపట్టే గుండె వైద్య పరీక్షల కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అలాగే గుండె జబ్బులు పట్ల జాగ్రత్తలు వహించాలని ములుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల రావు అన్నారు. అపోలో ఆసుపత్రి హైదరాబాద్ వారి సహకారంతో 30 1 25 రోజున ,ఆర్. బి. ఎస్. కె .డైక్ ఎంజీఎం హాస్పిటల్ వరంగల్ లో గుండెకు సంబంధించిన అనారోగ్య సమస్యల నిర్ధారణ పరీక్షల శిబిరాన్ని నిర్వహించారని, ఈ శిబిరంలో పుట్టుకతో గుండెలో రంధ్రం, శ్వాస తీసుకోవడం లో ఇబ్బందులు ,గుండె శబ్దంలో మార్పులు, చాతిలో నొప్పి, బరువు పెరగకపోవడం లాంటి సమస్యలు ఉన్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి, గుండె సంబంధిత వ్యాధులను గుర్తించినారు. ఈ క్రమంలో ములుగు జిల్లా నుండి ఆర్. బి. ఎస్. కే .వాహనం ద్వారా ఉచిత రవాణాతో, ఆర్ .బి. ఎస్. కే .వైద్య బృందం 27 మంది పిల్లలను శిబిరానికి తీసుకుపోయి, పరీక్షలు జరిపించినారు. ఏడుగురు(7) పిల్లలను గుర్తించారని, అందులో ఐదుగురికి(5) గుండె శస్త్ర చికిత్స అవసరమని, మరో(2) ఇద్దరికి రెండు నెలల తర్వాత మళ్లీ పరీక్షలు నిర్వహించి గుండె సమస్యకు నిర్ధారణకు వస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్బిఎస్కె ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. రణధీర్ ,ఆర్బిఎస్కె కోఆర్డినేటర్ డాక్టర్. నరహరి, డాక్టర్. శ్రీలత ,డాక్టర్. స్వప్న, డాక్టర్ .ప్రత్యూష ,డాక్టర్. వెంకటేష్ ,డాక్టర్. నవీన్ ఏ.ఎన్.ఎం . లు రమా ,సుభాషిని, నాగమణి ,స్వరూప, విజయ పాల్గొన్నారు.

# ఏటూరునాగారం వార్త

## విద్యతో మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి

**సంద్రగూడెం గుత్తి కోయ గుంపు పిల్లలకు నోట్ పుస్తకాలు పంపిణీ**

**కొత్త వ్యక్తులకు ఆశ్రయం కల్పించకూడదు..**

**ఎస్ఐ తాజుద్దీన్.**



**ఏటూరునాగారం రూరల్, జనవరి 31, ప్రభాతవార్త :** విద్యతో మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఏటూరునాగారం ఎస్ఐ తాజుద్దీన్ అన్నారు. ములుగు జిల్లా ఎస్పీ శబరీష్, ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఆదేశాల మేరకు, సిఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు శుక్రవారం మండలంలోని సంద్రగూడెం గుత్తి కోయ గుంపును సందర్శించారు. గుత్తి కోయగూడెంలో విద్యాభ్యసిస్తున్న పిల్లలకు నోట్ పుస్తకాలు, పెన్నులు, తిను బండారాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు అనేది ఒక నిచ్చెన లాంటిది మనం ఎంత చదివి ముందుకు వెళుతుంటే అంత పైకి మనల్ని తీసుకెళ్తుంది, నువ్వు చదివే ప్రతి పుస్తకం నీకు ఏదో ఒకటి నేర్పిస్తూనే ఉంటుంది దాన్ని నువ్వు గ్రహించినప్పుడే ఒక్కొక్క మెట్టు పైకి ఎక్కగలవు. గూడెంలో పిల్లలు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకొని తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, చదువుకోవడం వల్ల కలిగే లాభాలు, గౌరవ మర్యాదలు చదువు ప్రాముఖ్యతను గుత్తి కోయ పిల్లలకు, గుత్తి కోయలకు క్షుణ్ణంగా వివరించారు. గూడెంలో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకొని రావాలని పోలీస్ శాఖ తరపున సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. గూడెంలో కొత్త వ్యక్తులకు ఆశ్రయం కల్పించకూడదని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్స్ సిఆర్పిఎఫ్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గురుకులంలో వైద్య పరీక్షలు

**వాజేడు ప్రభాత వార్త**



మండల కేంద్రం లోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల లో శుక్రవారం వాజేడు పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ మధుకర్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు వైద్య శిబిరం నిర్వహించి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేసి విద్యార్థుల సికిల్ సెల్ నిర్ధారణ పరీక్షలు చేశారు. స్పర్శ్ లెప్రసీ పక్షో ఉత్సవాలల్లో భాగంగా ఈనెల 30 నుండి ఫిబ్రవరి 13వ తారీకు వరకు అన్ని గ్రామ పంచాయతీల్లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వైద్యాధికారి డాక్టర్ మధుకర్ తెలిపారు. విద్యార్థులకు స్పర్శ్ మరియు కుష్ఠ వ్యాధి పై అవగాహన కల్పించారు. ఒంటి పై స్పర్శ లేని తెల్లటి మచ్చలు ఉంటే వైద్యులకు తెలియజేయాలి అన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్. కిరణ్మయి వార్డెన్ తిరుపతమ్మ . వైద్య సిబ్బంది కోటిరెడ్డి. రఘు, హెల్త్ అసిస్టెంట్ చిన్న వెంకటేశ్వర్లు. శేఖర్. ఆశా కార్యకర్త లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను పొందాలి

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*జనగామ టౌన్, జనవరి 31 ప్రభాతవార్త :*

రైతులంతా తమ పంటను విక్రయించి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా కోరారు. శుక్రవారం జనగామ జిల్లాకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో కందిపంట



కొనుగోలుకేంద్రాన్ని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కంది పంట సాగుచేసిన రైతులు తమపంటకు రాష్ట్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా ఒక క్వింటాకు మద్దతు ధర రూ.7,550లు కల్పించి కొనుగోలు చేస్తున్నందున రైతులందరూ తమ పంటను విక్రయించి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతుధర పొందాలని కలెక్టర్ కోరారు. రైతులు కూడా తమ పంటను ప్రమాణాల కనుగుణంగా శుభ్రపరచి ఏఈఓవద్ద ధ్రువీకరణ పత్రంతోపాటు తమ పట్టాదారు పాసుబుక్, ఆధార్‌కార్డు, బ్యాంకు అకౌంట్ నెంబర్ జిరాక్స్‌కాపీలను వెంట తీసుకొని రావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లామార్క్‌ఫెడ్ అధికారి రంజిత్‌రెడ్డి, మార్కెటింగ్ అధికారి నరేంద్ర, వ్యవసాయశాఖ అధికారి రామారావునాయక్, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ సెక్రటరీ శ్రీనివాస్, పీఏసీఎస్ చీటకోడూరు సీఈవో భాస్కర్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మరమ్మతు పనులు వేగవంతంగా పూర్తిచేయాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

పాఠశాలల్లో చేపడుతున్న మరమ్మతులను వేగవంతంగా పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తెలిపారు. జనగామ జిల్లాలోని జనగామ



మండలం వడ్లకొండ, లింగాల గణపురం మండలం కుందారం జిల్లా పరిషత్ హైస్కూల్‌లలో చేపడుతున్న మరమ్మత్తు పనులను శుక్రవారం అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ సంబంధిత అధికారులతో సందర్శించి పరిశీలించారు. ప్రధానంగా అత్యవసరమైన పనులను త్వరగా చేపట్టి పూర్తి చేయాలన్నారు. పనులను నాణ్యతతో చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అదనపు కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ మండల విద్యాశాఖ అధికారులు ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ పోలీసు ఉద్యోగులకు ప్రశంసాపత్రాల అందచేత

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీసుశాఖలోని ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏఎస్పీ పండారి చేతన్ నితిన్‌లతో కలిసి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో పౌరుల భద్రతకు ఎంతగానో కృషి చేసిన పోలీసు శాఖకు చెందిన అధికారులు, సిబ్బందితో మొత్తం కలిపి 69 మందికి ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను

## అంగన్వాడీ అప్‌గ్రేడేషన్ పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

*పాలకుర్తి, జనవరి 31 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలం ధర్దేపల్లి, విస్నూర్, చెన్నూరు పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ సందర్శించి పరిశీలించారు. జిల్లా పరిషత్ హై స్కూల్స్ అంగన్వాడి కేంద్రాలలో చేపడుతున్న మరమ్మత్తు పనులను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఫ్లోరెన్స్ తో పాటు సంబంధిత అధికారులతో సందర్శించి పరిశీలించారు. మైనర్ రిపేర్స్ లను వెంటనే చేపట్టాలన్నారు అధికారులు సమన్వయంతో పనులు పూర్తి చేయాలని మండల అభివృద్ధి అధికారులకు, ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి నాణ్యతను పరిశీలించాలన్నారు. పనులు పూర్తయినట్లు అధికారులు ఫోటోలతో సహా నివేదికలు అందించాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఫ్లోరెన్స్, జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన బాలుర ఆశ్రమపాఠశాలను సందర్శించిన డీటీడీఓ

*జనగామ టౌన్, జనవరి 31 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాకేంద్రంలోని చంపక్‌హిల్స్ ప్రాంతంలో ఉన్న గిరిజన బాలుర ఆశ్రమపాఠశాలను జనగామ హన్మకొండ డిటిడిఓ ప్రేమ కళ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరుగుతున్న పరిశీలించారు. తరగతి గదులను తొందరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ని ఆదేశించారు. అదేవిధంగా తరగతి గదులలో ట్యూబ్‌లైట్లు ఫ్యాన్లను తొందరగా ఏర్పాటు చేయాలని, పిల్లలవాటర్ స్టోరేజ్‌కోసం నీటి సంపును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మెనూలో చెప్పిన విధంగా ఆహారపదార్థాలు అందుతున్నాయని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. మెనూపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. గిరిజన సంక్షేమశాఖ పరిధిలో ఉన్నటువంటి ఆశ్రమ పాఠశాలలో రాష్ట్రవ్యాప్తంగా వాయిస్ ఫర్ బాయ్స్ అనే కార్యక్రమంలో భాగంగా జనగామ పాఠశాలలో పిల్లలు వాయిస్ ఫర్ బాయ్స్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు అనేక విషయాలను నేర్చుకుంటున్నారు. విద్యార్థులు ఈ కార్యక్రమం పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. పదవ తరగతి విద్యార్థుల ఫలితాలలో 100ఉత్తీర్ణత సాధించాలని, జిల్లాలోనే అత్యధిక మార్కులు సాధించాలని, ప్రతిఒక్కరూ తపనతో కృషితో గట్టి పట్టుదలతో త్రికరణ శుద్ధితో చదవాలని ఉపాధ్యాయుల తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని పదవ తరగతి విద్యార్థులతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.లచ్చిరాం, స్టాఫ్ సెక్రటరీ బి.వాసు, ఉపాధ్యాయులు పి.రతన్‌సింగ్, సరోజన, జయరాం, రాములు, శత్రు, సారయ్య, ఉపేందర్,స్వరూప, స్వాతి,శిరీష, రవీందర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసుశాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



### ఎకో టూరిజం పార్క్ స్థలాన్ని ఎంపిక చేయాలి..

## కలెక్టర్ ప్రావీణ్య

*ప్రభాత వార్తా సుబేదారి:*

కూడా ప్రతిపాదించిన ఎకో టూరిజం పార్క్ ఏర్పాటు కొరకు ధర్మసాగర్ మండలంలోని ఇనుపరాతి గుట్టలో స్థలం ఎంపిక ను అధికారులు సమన్వయంతో పనిచేసి పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా



కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. శుక్రవారం కలక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ కు డా ప్రతిపాదించిన ఎకో టూరిజం పార్క్ స్థలం ఎంపిక కొరకు అటవీ, రెవెన్యూ, కు డా అధికారులు కలిసి స్థలాన్ని ఎంపిక చేయాలని సూచించారు. ఈ స్థలం ఎంపికను ఎలాంటి సమస్యలు రాకుండా పూర్తి చేసి కు డా కు అప్పగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పార్క్ ఏర్పాటయితే ప్రజలకు, పిల్లలకు సంబంధించి కార్యక్రమాలు ఉంటాయని, అలాగే హాట్ బెలూన్స్, వాటర్ స్పోర్ట్స్, రకరకాల పక్షులను చూడవచ్చని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి లావణ్య, అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్ ,కు డా సిపిఓ అజిత్ రెడ్డి మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి అధికారికి పదవీ విరమణ అనేది తప్పనిసరి : జిల్లా కలెక్టర్ పి .ప్రావీ ణ్య

*ప్రభాతవార్త సుబేదారి:*

శుక్రవారం రోజు పదవి విరమణ పొందుతున్న గృహ నిర్మాణ శాఖ ఈఈ దొర్నాల రాజేందర్ గారి పదవి విరమణ మహోత్సవం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఈరోజు పదవి విరమణ పొందుతున్న రాజేందర్ గారు జిల్లా అధికారులతో సమన్వయంతో పని చేశారు అనడానికి ఈరోజు ఈ సమావేశ మందిరము నిండటమే ఇందుకు నిదర్శనం అని అన్నారు. రాజేందర్ గారికి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంనకు సంబంధించి చాలా సందర్భాలలో ప్రభుత్వ నియమ నిబంధనలు రాత్రికి రాత్రి వచ్చినా కూడా ప్రభుత్వ ఆదేశాల ప్రకారము ఉదయము 11 గంటల వరకు పూర్తి చేసి నివేదిక సమర్పించేవారు. ఇది వారికున్న ప్రత్యేక లక్షణం. డిసెంబర్లో ఇందిరమ్మ ఇండ్ల పథకము ప్రారంభమైనప్పుడు నేను ఈ సర్వే ని పదవి విరమణ పొందే లోపు అనగా జనవరి 31కి పూర్తి చేస్తానని చెప్పడం మాకు చాలా నమ్మకాన్ని కలిగించింది. పని పట్ల వారికున్న అంకితభావం, నిబద్ధత వారికున్న ప్రత్యేక లక్షణం. పదవీ విరమణ పొందిన తరువాత కూడా అవసరమైతే వారి సేవలు అందిస్తానని చెప్పడం చాలా సంతోషకరం. వారు పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. సమావేశం అనంతరం పదవి విరమణ పొందుతున్న రాజేందర్ గారిని వారి సతీమణిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్డీవో రమేష్ రాథోడ్, రాష్ట్ర టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు జగన్మోహనరావు , జిల్లా టీజీవో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, డీఆర్వో గణేష్, డి ఆర్ డి ఓ మేన శీను, జిల్లా ట్రెజరీ అధికారి శ్రీనివాస్, జడ్పీ సీఈవో విద్యాలత, మరియు జిల్లా అధికారులు, ఇతరులు పాల్గొన్నారు.

## పౌరుల హక్కులపై అవగాహన సదస్సు

*తరిగొప్పుల జనవరి 31 ప్రభాతవార్త :*

రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మండల తహసీల్దార్ నాగేశ్వర చారి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నర్సాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన పౌర హక్కుల దినోత్సవ సందర్భంగా సభను ఉద్దేశించి ఎంఆర్ఓ మాట్లాడుతూ పౌరులు తమ హక్కులను కచ్చితంగా వినియోగించుకోవాలని హక్కులకు ఎలాంటి విఘాతం కలిగిన రక్షణ శాఖకు తెలియజేసి హక్కులకు న్యాయం జరిగేలా చట్టం చూసుకుంటుందని, హక్కుల సాధనకై పౌరులు కృషి చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్.ఐ గుజ్జు రవీందర్, పంచాయతీ కార్యదర్శి రాజశేకర్, వసతి గృహ వార్డెన్ రాంప్రసాద్,మండల వ్యవసాయాధికారి మనోహిత్,ఏఎస్ఐ రాజయ్య, కారోబార్ కరుణాకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## ట్రాఫిక్ సిగ్నల్స్ పై విద్యార్థులకు ప్రత్యక్ష అవగాహన

*నడికూడ,జనవరి 31,ప్రభాతవార్త :*

జాతీయ రహదారి భద్రత మాస ఉత్సవంలో భాగంగా చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ సిగ్నల్స్ పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు.



విద్యార్థులందరినీ గ్రామంలోని నాలు కూడల వద్దకు తీసుకువచ్చి ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసి ట్రాఫిక్ సిగ్నల్స్ యొక్క ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేశారు.అందరూ తూచా తప్ప కుండా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయరాదని, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తలకు హెల్మెట్ ధరించాలని,కారులో ప్రయాణించేవారు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించాలని, చిన్నపిల్లలు (మైనర్ )లకు వాహనాలు నడపరాదని, వాహన దారులు సరైన పత్రాలు కలిగి ఉండాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు రాజకుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలతో ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లు తుందని, దీనితో కుటుంబాలు రోడ్డున పడతాయని తెలిపారు. రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ ప్రశాంత జీవనం కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లకవత్ దేవ, బత్తుల రవీందర్ మరియు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా బొంకురి క్రాంతి .

*.ప్రభాతవార్త ఎల్కతుర్తి*

మాదిగ రాజకీయ పోరాట సమితి తెలంగాణ ఎమ్మార్పీఎస్.టీ వ్యవస్థాపక అధ్యక్షులు చిట్టుపాక ప్రభాకర్ మాదిగ ఆదేశ మేరకు హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన



బొంకూరి క్రాంతి మాదిగను హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సమ్మయ్య మాదిగ ఆధ్వర్యంలో బొంకురి క్రాంతి మాదిగను జాతి ప్రయోజనాల కొరకు మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా నియమిస్తూ నియామక పత్రం జారీ చేసినారు ఈ సందర్భంగా బొంకూరి క్రాంతికుమార్ మాదిగ మాట్లాడితే నాపై నమ్మకంతో కీలకమైన మండల బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఎస్సి ఏబిసిడి వర్గీకరణ సాధన కొరకు అంతిమ లక్ష్యం కొరకు ముందుకు సాగుతానని అని తెలిపారు ముఖ్యఅతిథిగావచ్చిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేరిపోతుల విల్సన్ మాదిగ మాట్లాడుతూ దేశ ఉన్నతమైన న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా ఎస్సి వర్గీకరణను తెలంగాణ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మైనార్టీ విభాగ నాయకులు రాజసాహెబ్ జిల్లా నాయకులు ఎడ్ల ఉపేందర్ మాదిగ చిలుముల వినోద్ మైస శ్రీకాంత్ అలగొండ బాలు మైసా ప్రశాంత్ చిలుముల ప్రమోద్ చిలుముల నరేష్ బొంకురి శ్రీనివాస్ బొంకూరి ప్రభాకర్ చిలుముల అరుణ్ తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ ను కలిసిన బల్దియా ఉద్యోగులు

*వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త*

వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న కాశిబుగ్గ సర్కిల్ కార్యాలయ డిప్యూటీ కమిషనర్ గా ఇటీవల నియామకం అయిన కే. ప్రసన్నరాణి ని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ ఉద్యోగులు మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటీ కమిషనర్ ను కలిసిన వారిలో బాకం సంతోష్ కుమార్, బండారు రవికుమార్, అయిత సుఖద, సూర్యనారాయణ, సందీప్, అన్వర్

## పదవీవిరమణ తరువాత పోలీసులు ఆదర్శంగా ఉండాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝు

*వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త*

పదవి విరమణ అనంతరం పోలీసులు ఆదర్శంగా జీవించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ అన్నారు.వరంగల్ కమిషనరేట్ పరిధిలో



సుదీర్ఘకాలం విధులు నిర్వహించి పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారులు ఎస్. ఐ లు సారంగపాణి, రవీందర్, రమేష్, గోవర్ధన్ లను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ అంబర్ కిషోర్ ఝూ సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మీసేవలను నేటి తరం పోలీసులకు ఆదర్శంగా నిలుస్తాయని పదవీ విరమణ తర్వాత కూడా మీ గౌరవం తగ్గదని, ఆరోగ్యం శ్రద్ధ వహించాలని నిత్యం వ్యాయామం కొరకు కొద్ది సమయాన్ని కేటాయించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి, సురేష్ కుమార్, ఏసీపీ పార్థసారథి, సురేంద్ర, ఆర్.ఐలు సతీష్ , శ్రీనివాస్ ఆర్. ఎస్. ఐ శ్రవణ్ తో పాటు పదవీ విరమణ చేస్తున్న పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్లపై గుంతలను పూర్చిన ప్రేరణ ఫౌండేషన్, వాకర్స్ అసోసియేషన్

*వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త*

హనుమకొండ బాలసముద్రంలోని ప్రధాన రోడ్లపై అనేక గుంతలు ఏర్పడడంతో వాహనదారులు అందులో పడి గాయాల పాలవుతున్నారని గ్రహించి వరంగల్ కు చెందిన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ ప్రేరణ ఫౌండేషన్, ఏకశిలా పార్క్ వాకర్స్ అసోసియేషన్, మరియు పలు మహిళా సంఘాల ప్రతినిధులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇక శిలాపాకు చుట్టూ ఉన్న ప్రధాన రోడ్లపై రీసైక్లింగ్ మెటీరియల్ ను ఉపయోగించి గుంతలను పూడ్చారు. అయితే సహజంగా మట్టి కంకర ను ఉపయోగించి పూడ్చి విధానానికి భిన్నంగా నగరవాసులు వాడి పారేసిన మెటీరియల్ తో రీసైక్లింగ్ విధానంతో పూడ్చాడం కాలనీవాసుల్ని ఆకర్షించారు. ఈ సందర్భంగా ప్రేరణ ఫౌండేషన్ అధ్యక్షులు పెండ్లి ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం రోడ్డు భద్రత మాస ఉత్సవాలు జరుగుతున్న ఇక్కడి ప్రజా ప్రతినిధులను నగరపాలక సంస్థ అధికారులను కలిసిన ఎవరు స్పందించకపోవడంతో మాతోపాటు ఏకశిలా పార్కు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, కొందరు మహిళా సంఘాల సభ్యులు, తెలంగాణ నేత్ర అవయవ దాన శరీర సంఘం వారి సహాయంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. అయితే రీసైక్లింగ్ విధానంతో చేపడుతున్న ఈ పనికి ప్రధానంగా మున్సిపల్ శాఖ సహకరించాలని మహా నగరపాలక సంస్థ అధికారులను కోరారు.



తదితరులు పాల్గొన్నారు.



## బడా పన్ను బకాయిదారులపై దృష్టి సారించాలి

### బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

### ఆర్ఐలు వార్డు ఆఫీసర్లు బిల్ కలెక్టర్ల తో పన్ను వసూళ్ల పురోగతిపై సమీక్ష.

*వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త*

బడా పన్ను బకాయిదారులపై దృష్టి సారించాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఆర్ఐలు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్ల తో పన్ను వసూళ్ల పురోగతిపై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు



తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటివరకు నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా పన్ను వసూళ్లు జరగలేదని, ఆర్థిక సం.ముగియడానికి కేవలం రెండు నెలల సమయం మాత్రమే ఉందని, అలసత్వాన్ని విడి ప్రణాళిక బద్ధంగా సమగ్ర కార్యాచరణ రూపొందించుకొని పన్ను వసూళ్ల చేయాలని అన్నారు. ప్రతి వార్డు, ఆఫీసర్ వారి, డివిజన్ లలో పెద్ద మొత్తం లో బకాయి ఉన్న 200 మంది జాబితా సిద్ధం చేసుకొని, డివిజన్ కు చెందిన కమర్షియల్ రెసిడెన్షియల్ లలో పన్ను వసూళ్ల చేయాల్సిన జాబితాలు సిద్ధం చేసుకొని వెంట ఉంచుకోవాలని, ప్రతి రోజూ మధ్యాహ్నం వరకు రెసిడెన్షియల్ కమర్షియల్ పన్ను వసూళ్లు పూర్తి చేసి పెద్ద మొత్తంలో బకాయి ఉన్న వారి వసూళ్లు జరిపేలా చూడాలని, ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాల కోసం నిర్వహించిన సర్వేలలో ఎంత చురుగ్గా పాల్గొని విజయవంతం చేశారో, అదే తరహా విధానాన్ని పన్ను వసూళ్ల లో కొనసాగించాలని అన్నారు. ప్రాపర్టీ టాక్స్ వసూళ్ల లక్ష్యం 11621.26 లక్షలు కాగా ఇప్పటివరకు 4511.32 లక్షలు అనగా 39 నల్లా పన్ను వసూళ్ల లక్ష్యం 6688.02 లక్షలు కాగా 1084.66 జరిగినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా డిప్యూటీ కమిషనర్లు జి ,రవీందర్ ,ప్రసన్న రాణి పన్నుల అధికారి రామకృష్ణ రెవెన్యూ అధికారులు షహజాది బేగం శ్రీనివాస్ యూసుఫోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ క్రీడల్లో రాణించిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఏసీపీలు

*వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త*

కరీంనగర్ జిల్లా కేంద్రం జరువుతున్న రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ చెందిన ఏసీపీలు మధుసూదన్ అనంతయ్య, జితేందర్ రెడ్డి రాణించారు. ఈ క్రీడల్లో బ్యాడ్మింటన్ క్రీడలో 55 వయస్సు విభాగం డబుల్స్ లో జితేందర్ రెడ్డి మధుసూదన్ జోడి బంగారు



పతకాన్ని గెలుచుకోగా, బ్యాడ్మింటన్ 50 వయస్సు డబుల్స్ విభాగంలో జితేందర్ రెడ్డి అనంతయ్య జోడి రజిత పతకాన్ని గెలుచుకోగా, టేబుల్ టెన్నిస్ క్రీడా పోటీల్లో ఏసీపీ లు మధుసూదన్ అనంతయ్య జోడీ కాంస్య పతకాన్ని గెలుచుకోగా, బ్రాండ్ పెన్ బ్యాడ్మింటన్ లో జితేందర్ రెడ్డి కాంస్య పతకాన్ని గెలుచుకున్నాడు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తో పాటు జట్టు మేనేజర్ నాగయ్య ఏసిపిలకు కు అభినందనలు తెలియజేశారు.

## రోడ్డుభద్రత మాసోత్సవాల్లో భారీ బైక్‌ర్యాలీ

**జనగామ టౌన్, జనవరి 31 (ప్రభాతవార్త) :**
రోడ్డుభద్రత మాసోత్సవాల్లో భాగంగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించినట్లు జనగామ జిల్లా రవాణా అధికారి జీవీ.శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. రోడ్డుభద్రత



మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం జరిగిన ముగింపు కార్యక్రమం పురస్కరించుకొని జనగామ చౌరాస్తానుంచి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం గురించి అవగాహన కల్పించారు. అలాగే నెలరోజుల పాటు జిల్లాకేంద్రంలోని పాఠశాలలతోపాటు ప్రతీఒక్కరికి కూడా అవగాహన కలిగే విధంగా సభలు, సమావేశాల ద్వారా రహదారిపై ప్రయాణంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలను ఇతర భద్రత చర్యలను వివరించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్‌గౌడ్ తోపాటు కానిస్టేబుల్ వెంకటేష్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నీటి శుద్ధీకరణ యంత్రం బహుకరణ

**బచ్చన్నపేట, జనవరి 31 (ప్రభాతవార్త) :**
జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల బచ్చన్నపేటలో వైటెక్ సొల్యూషన్



ఆసియా ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో ఏర్పాటు చేసిన నీటిశుద్ధీకరణ యంత్రాన్ని సంస్థ సభ్యులు ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ పేదవిద్యార్థులకు తాగునీటి సౌకర్యం కల్పించినందుకు యంత్రాన్ని ఏర్పాటు చేసిన సంస్థ సభ్యులకు కృతజ్ఞత అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో సంస్థ సభ్యులు శ్రీనివాస్ జొన్నల అనూష, శ్రావ్యరోహిత్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం

**తరిగొప్పుల, జనవరి 31 (ప్రభాతవార్త) :**
ఆర్యవైశ్య కులస్తుల ఆరాధ్య దైవం, కులదేవత అయినటువంటి శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా మండలకేంద్రంలోని స్థానిక శివాలయం వద్ద శుక్రవారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు చెప్యాల సతీష్‌శర్మ ఆధ్వర్యంలో మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తరిగొప్పుల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జిడిగం బిక్షపతి, తరిగొప్పుల గ్రామఅధ్యక్షులు బెజుగం లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు మాశెట్టి వేణుగోపాల్, జిడిగం కృష్ణమూర్తి, జిడిగం రవితేజ, జిడిగం శ్రీనివాస్, నాగ్నబడి శివశంకర్, డిడిగం కనకయ్య, డిడిగం మహేష్, నాగబండి రామరాజేశం, బెజగం రాజు, శేఖర్, రాజు, చంద్రశేఖర్, ఉడుత వేణు గోపాల్, బబ్బుల సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## యువజన కురుమసంఘం ఉపాధ్యక్షుడిగా బండారి అశోక్

**బచ్చన్నపేట, జనవరి 31 (ప్రభాతవార్త) :**
యువజన కురుమసంఘం ఉపాధ్యక్షుడిగా బండారి అశోక్ కురుమ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం మండలకేంద్రంలో శ్రీబీరప్ప దేవాలయంలో ఏర్పాటు చేసిన మండల అధ్యక్షుడు జూకంటి కిష్టయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో బచ్చన్నపేట మండల యువజన కురుమ సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల యువజన కురుమ సంఘం ఉపాధ్యక్షుడిగా బండారిఅశోక్‌ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధ్యక్షుడు మధుసూదన్ కురుమ, రాష్ట్ర యువజన ప్రధానకార్యదర్శి చౌదరిపల్లి రవి కుమార్ కురుమ, రాష్ట్ర యువజన ఉపాధ్యక్షులు అలేటి రాజు కురుమ, జిల్లా ప్రధాన కార్యదర్శి జయ మల్లేశం కురుమ, రాష్ట్ర ఒగ్గు కళాకారులు రాగాల సారయ్య కురుమ,గుల్లని మధు కురుమ, మండల నాయకులు బేజాడి సిద్దులు,తుప్పతి చంద్రయ్య, జంగిటి సిద్దులు, ఎనుగుల కనకయ్య, ఎంటే శ్రీనివాస్, కరికే కరుణాకర్, పరిదే సత్తయ్య , మల్ల సిద్దులు, మంత్రి కరుణాకర్, గుత్తి సిద్దులు, క్రేమల్లేశం, మల్ల అనిల్, గున్నాలసందీప్ తదితరులు పాల్గొన్నారు



## మోడల్‌స్కూల్ ప్రవేశాలకై దరఖాస్తుల ఆహ్వానం

**రఘునాథపల్లి, జనవరి 31 (ప్రభాతవార్త) :**
రఘునాథపల్లి మండలంలోని వెల్ది మోడల్ స్కూల్లో 2025-26 సంవత్సరానికి ఆరవ తరగతిలో ఖాళీగా ఉన్న వందసీట్ల భర్తీ కొరకై ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ పి.శ్రీధర్ తెలియజేశారు. అదేవిధంగా ఏడవ తరగతి నుండి పదవ తరగతిలో ఖాళీగాఉన్న సీట్ల భర్తీ కొరకు ఆసక్తిగల విద్యార్థుల తల్లిదండ్రులు వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. దరఖాస్తు ఫీజు ఎస్సీ,ఎస్టీ, బీసీ, పీహెచ్సీ,ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు 125రూపాయలు, ఓసి విద్యార్థులకు 200రూపాయలు ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఫిబ్రవరి 28తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ఏప్రిల్ 13వ తేదీన విద్యార్థులకు ప్రవేశపరీక్ష నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఇతర వివరాల కొరకు 9000283113 సెల్‌నెంబర్‌కు ఫోన్‌చేసి సంప్రదించాలని ఆయన తెలిపారు.



## బీసీయుద్ధ పోస్టర్ ఆవిష్కరణ

**చిల్పూర్, జనవరి 31 (ప్రభాతవార్త) :**
బీసీ మహాసభ 2న జరిగే వరంగల్‌లో బీసీల యుద్ధభేరికోసం తెలంగాణా ముదిరాజ్ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ చేశారు.చిల్పూర్ మండలకేంద్రంలో ముదిరాజ్ మహాసభ సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో చిల్పూర్ ముదిరాజ్ మండలఅధ్యక్షుడు కండ్లకోలు శ్రీనివాస్, నియోజకవర్గ ఇంచార్జి అలుగు అశోక్, మాజీ మండల అధ్యక్షుడు జంగిటి కుమార్, కొత్తపల్లి యాకరాజు చిల్పూర్ మండల ముదిరాజ్ ప్రచారకార్యదర్శి కొత్తపల్లి యాకరాజు, సొప్పరిరాజు, కండ్లకోలు బాలరాజు, అలుగు నాగరాజు, పిట్టల రవి, నరబోయిన కనకరాజు, అలుగు నాగరాజు ముదిరాజ్ కులసభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## జనగామ వార్త

జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం



## పదవీ విరమణ సర్వసాధారణం

**జనగామ, జనవరి 31 (ప్రభాతవార్త) :**
ఉద్యోగికి పదవీ విరమణ అనేది సర్వసాధారణమని తరిగొప్పుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బానోత్ రవీందర్ అన్నారు. శుక్రవారం రోజున మచ్చ చిరంజీవులు, స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగ




పదవివిరమణ సన్మాన కార్యక్రమం పాఠశాలలో పెద్ద ఎత్తున నిర్వహించారు. సమాజఅభివృద్ధిలో ఉపాధ్యాయులపాత్ర ఎంతో గొప్పదని అన్నారు. తోటి ఉపాధ్యాయుడు మచ్చ చిరంజీవులు తన 28సంవత్సరాల ఉపాధ్యాయ వృత్తిలో ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయికి తీర్చిదిద్దేందుకు అహర్నిశలు కృషి చేశారని.తన ఉద్యోగ విరమణ తర్వాత విశ్రాంత ఉద్యోగ జీవితం ఆనందంగా గడపాలని కోరుకున్నారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు శాలువలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి నెల్లుట్ల జానకి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మొగిలిచర్ల చంద్రమౌళి, ఐలయ్య, పింగళి విజయపాల్ రెడ్డి, బిట్ల రవిశంకర్, తరిగొప్పుల కార్యదర్శి బండి భాగ్యలక్ష్మి వివిధ సంఘాల జిల్లా, మండలస్థాయి నాయకులు, ఉపాధ్యాయులు పాలెపు విజయ, గాదె జోసెఫ్ బేబి, మహ్మద్ యూసుఫ్‌పాషా, ఆవుల అమర్నాథ్, దొంతుల శ్రీనివాస్, గూడ నాగరాణి, మారోజు కవిత శ్రీ, అజహర్ సుల్తానా, నాగవెల్లి అనిత, తెజావత్ శ్రీనివాస్, పుప్పాల సుమలత, ఎం.రవి, పాకాల కుమారస్వామి, గొపగొని సంధ్య కొడ లక్ష్మీనారాయణ, జంగ బాబు, తాడికొండ మహాలక్ష్మీ, కన్నారపు అనూష, కరుణ, సురేందర్ పాల్గొన్నారు.

## కుష్ఠువ్యాధి నిర్మూలనపై అవగాహన సదస్సు

**రఘునాథపల్లి, జనవరి 31 (ప్రభాతవార్త) :**
మండలంలోని కోమల్ల ప్రాథమిక పాఠశాలలో వైద్య సిబ్బందితో కలిసి జాతీయ కుష్టి వ్యాధి నిర్మూలన పై శుక్రవారం అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కుష్టి వ్యాధిని నిర్మిద్దాం, వ్యాధిగ్రస్తులను అక్కున చేసుకుందామంటూ నినాదాలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వైద్యాధికారులు ఇంజమామ్ అలీ, పావన మాట్లాడుతూ కుష్ఠువ్యాధి అంటు వ్యాధికాదని, వారిని తాకిన ముట్టుకున్న ఇతరులకు ఆ వ్యాధి సోకదని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎర్రని రాగి రంగు, గోధుమ రంగు లాంటి మొద్దు బారిన మచ్చలుఉంటే వ్యాధి సోకేఅవకాశం ఉంటుందని వెంటనే వైద్యులను సంప్రదించాలని వారు సూచించారు. ప్రభుత్వము కుష్ఠువ్యాధి నిర్మూల కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మందులను అందుబాటులో ఉంచారని దీనిపై ఆశ వర్కర్లు అవగాహన కల్పించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జాన్ సుందర్ రావు, వైద్య సిబ్బంది భాగ్యలక్ష్మీ, రజిత, ఆశావర్కర్లు భాగ్యలక్ష్మీ, హేమలత సంపూర్ణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల లబ్ధికోసమే కాంగ్రెస్ పార్టీ కొత్త డ్రామా

### -నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్దిసుదర్శన్‌రెడ్డి

*నర్సంపేట, జనవరి 31, ప్రభాతవార్త*

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధిపొందాలనే దృష్టితో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం కొత్త డ్రామాకు తెరలేపిందని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఆయన పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల ప్రకటించిన గ్రామ సభల్లో ఏ ఒక్క పథకం కూడా అధికారికంగా ప్రకటించలేదన్నారు. డివిజన్‌లో 179 గ్రామ పంచాయతీలకు గాను ఆరు గ్రామాల్లో మాత్రమే లబ్ధిదారులను ప్రకటించారని అట్టి ప్రొసిడింగ్‌లు చూస్తే నవ్వొస్తుందని హేళన చేశారు. 420 రోజులు దాటినప్పటికి ఆరు గ్యారంటీలు అమలు కాలేదన్నారు. ప్రభుత్వం వల్ల గ్రామాల్లో అధికారులకు చెడ్డపేరు వస్తుందన్నారు. నర్సంపేటలో అభివృద్ధి కుంటుపడిందని గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన వారు ఓడిపోయిన తర్వాత కొత్తగ వచ్చిన వారు మిగిలిన పనులు పూర్తి చేసి బిల్లులు ఇప్పించే వారని ప్రస్తుతం గతంలో తెచ్చిన పనులను పక్కన పెట్టి కొత్తగా తీసుకొచ్చిన పనులకు నిధులు ఎలా మంజూరి అవుతాయన్నారు. తన హయంలో ఎస్‌డీఎఫ్ క్రింద రూ.53కోట్ల 17లక్షల నిధులు తీసుకొచ్చి 650 పనులకు నిధులు కేటాయించి 360 పనులు పూర్తి చేశామన్నారు. గతంలో పనులు ప్రగతిలో ఉన్నప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయడం సరికాదన్నారు. ఇట్టి పనులకు తక్షణమే తిరిగి ప్రొసిడింగ్‌లు తెచ్చుకున్నారని అన్నారు. అయితే గతంలో పనిచేసిన కాంట్రాక్టర్ల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. అదేవిధంగా వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద రూపాయలు 75 కోట్లు మంజూరి చేశానని ఇందులో 15 కోట్ల నిధులు ఖర్చు అయ్యాయని మిగిలిన రూపాయలు 60 కోట్లు నిధులను ల్యాప్స్ చేసి తిరిగి అదే నిధులతో రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు అదే గైడ్ లైన్స్‌తో టెండర్లు పిలిచారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్థానిక ఎమ్మెల్యే స్పందించి నర్సంపేట అభివృద్ధి కోసం తెచ్చిన నిధులను సక్రమంగా ఖర్చు చేసి పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించి పనులను పురోగతి చేయించాలని లేకుంటే ఇట్టి పనులపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరి ంచారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాయిడి రవీం దర్‌రెడ్డి, నాయకులు లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు మండల శ్రీనివాస్, బండి రమేష్, పెండెం వెంకటేశ్వర్లు, గంప రాజేశ్వర్, పెండ్యాల యాదగిరి, పైన ప్రవీణ్ పాల్గొన్నారు.



# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

# ఫిజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్

*చెన్నారావుపేట, జనవరి 31, ప్రభాతవార్త*

ఎస్‌సిఈఆర్‌టి, రాష్ట్ర విద్యాశాఖ ఫోరమ్ ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ (ఎఫ్‌పిఎస్‌టి) ఆధ్వర్యంలో శుక్రవారం మండల స్థాయి ఫిజికల్ సైన్స్ ఫోరం టాలెంట్ టెస్ట్ నిర్వహించినట్లు ఎఫ్‌పిఎస్‌టి ఫోరం మండల ఇంచార్జి ఆర్.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ప్రతి పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు పాల్గొన్న టాలెంట్ టెస్ట్‌లో ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వెలిదె ఆకాష్ ప్రథమ, రెడ్డబోయిన ఆమని ద్వితీయ, కల్లెపు శ్రీజ తృతీయ స్థానం పొందారన్నారు. వీరికి గైడ్ టీచర్‌గా వ్యవహరించిన బాలాజీరావును, విద్యార్థులను ఎంఈవో అభినందించారు. ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి బైరి సరళ మాట్లాడుతూ విద్యార్థులు టాలెంట్ టెస్టుల ద్వారా తమ ప్రతిభను మెరుగు పరుచుకోవాలని, పోటీ పరీక్షల యుగంలో టాలెంట్ టెస్టులు రాయడం ద్వారా విద్యార్థులు పరీక్షలను ఎదుర్కోవడంలో తగిన సన్నద్ధత పొందుతారని తెలిపారు. ఫిజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో పాఠశాల మండల, జిల్లా రాష్ట్ర స్థాయిలో పోటీలు నిర్వహించడం హర్షనీయమన్నారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని నూతన ఆవిష్కరణల వైపు దృష్టి సారించాలన్నారు. ఫిబ్రవరి 2వ వారంలో రాష్ట్ర స్థాయిలో పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి.రమేష్, పి.రజిత, భిక్షపతి, సుభాష్, సిఆర్‌పిలు, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం

### - చివరి ఆయకట్ట వరకు సాగునీటిని అందించడమే తన లక్ష్యం

*నల్లబెల్లి, జనవరి 31, ప్రభాతవార్త*

అందరికి అన్నం పెట్టే రైతన్నను రాజును చేయడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట నియోజకవర్గంలోని చివరి ఆయకట్ట వరకు సాగునీరందించడమే తన ధ్యేయమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గొల్లపల్లి శివారు దేవాదుల పైప్‌లైన్ ద్వారా మేడపల్లి చెరువు, మామిండ్ల చెరువులోకి గోదావరి జలాలను దొంతి శుక్రవారం విడుదల చేశారు. అన్నదాతలు పంటలు పండిస్తేనే దేశం సుభిక్షంగా ఉంటుందని తాను రైతు బిడ్డను కాబట్టి ఆ అన్నదాతల కష్టాలు తనకు తెలుసన్నారు. ప్రతి ఎకరాకు నీరందించి అన్నదాతల కళ్లల్లో ఆనందాన్ని చూడటమే తమ లక్ష్యమన్నారు. గోదావరి జలాలను రామప్ప చెరువు గుండా రంగాయ చెరువులోకి మళ్లించి అక్కడి నుండి పైప్‌లైన్ ద్వారా గొలుసు కట్టు చెరువులలాగా అనుసంధానం చేసి నియోజకవర్గంలోని గోదావరి జలాల ఆయకట్టు ఎంత వరకు ఉందో ఆ ఆయకట్టు చివరి వరకు నీరందించి సస్యశ్యామల నియోజకవర్గంగా నర్సంపేట నియోజకవర్గాన్ని రూపుదిద్దుతానని ఆయన పేర్కొన్నారు. అన్నదాతలు అపోహలు, నమ్మవద్దని అధైర్యపడవద్దని ఆయన హితువు పలికారు. రైతన్నలకు అండగా ఉండే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఇందిరమ్మ రాజ్యమని ఆయన గుర్తు చేశారు. రంగాయ చెరువు పైప్‌లైన్ ఇటీవల మరమ్మత్తు కోసం మరోమారు కోట్ల రూపాయలు వెచ్చించి గోదావరి జలాలను ఎక్కడ అడ్డులేకుండా ఇబ్బంది కలగకుండా మేడపల్లి చెరువు, మామిండ్ల చెరువుతో పాటు మరికొన్ని చెరువులకు సాగునీరందేలా చూస్తామని దానికి నిదర్శనమే నేడు విడుదల చేసిన గోదావరి జలాలని అనంతరం గోదావరి జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి గోదావరి జలంలో పూలు చల్లారు. ఈ కార్యక్రమంలో దేవాదుల ఇంజనీర్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ, మండల, స్థానిక నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఎంసిపిఐ(యు) సీనియర్ నాయకుడు బాబుకు ఘన నివాళి

*నర్సంపేట, జనవరి 31, ప్రభాతవార్త*

పట్టణంలోని మాదన్నపేట గ్రామంలో ఎంసిపిఐయు సీనియర్ నాయకుడు గాదగోని బాబు అనారోగ్యంతో మృతిచెందగా ఆయన మృతి వార్త తెలిసిన వెంటనే పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి, పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న, రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ, కనకం సంధ్య, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న, నూకల ఉపేందర్, నర్సంపేట డివిజన్ కార్యదర్శి ఎండి రాజాసాహెబ్, సీనియర్ నాయకులు నాగెల్లి కొమురయ్య, కుసుంబ బాపురావులు పార్థీవ దేహంపై పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతం కోసం నమ్మిన ఆశయాన్ని వదలకుండా పార్టీకి ఎంతమంది వెన్నుపోటు పొడించిన వెరవకుండా తుది శ్వాస వరకు అమరుల బాటలో నడిచారన్నారు. తన వ్యక్తిగత జీవితంలో ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా వెనకకు తగ్గకుండా ఆదర్శవంతంగా నిలిచాడన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొంతకొండ రాజమౌళి, కేశెట్టి సదానందం, అనుముల రమేష్, కర్రె సాంబయ్య, గుర్రం రవి, ఆకుల రాజేందర్, కేశెట్టి శ్రీను, మొలుగూరి ఐలయ్య, కందికొండ సాంబయ్య, సమ్మయ్య పాల్గొన్నారు.



# మహిళలు ఆర్థికంగా బలోపేతం చెందాలి

*నర్సంపేట, జనవరి 31, ప్రభాతవార్త*

మహిళలు ఆర్థికంగా బలోపేతం చెందినప్పుడే ఆ కుటుంబాలు ఆర్థిక పురోగతి సాధించవచ్చని అడిషనల్ కలెక్టర్ ప్రత్యేకాధికారి రాజ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం పట్టణంలోని శాంతి పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు ముస్కు నీరజ ఆధ్వర్యంలో శాంతి సమాఖ్య భవనంలో జరిగిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు సొంతంగా ఆర్థిక వ్యాపార వేత్తలుగా ఎదగాలని, ఒక రకమైన వ్యాపారాలు కాకుండా కొత్తగా ఆలోచించి తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వచ్చేలా వ్యాపారాలు చేపట్టాలని చిన్న చిన్న టీ స్టాల్స్ ప్రజల అభిరుచికి అనుగుణంగా వ్యాపార మెళకువలు నేర్చుకొని వ్యాపారం ప్రారంభించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్స్, టీస్టాల్స్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. హెమ్ ఫుడ్ ద్వారా కూడా పెట్టుబడి కంటే ఎక్కువ లాభాలు వస్తాయని శాంతి పట్టణ సమాఖ్యలోని అన్ని సమాఖ్యలు బ్యాంకు లింకేజి, వ్యక్తిగత రుణాలు ఇప్పించి సక్రమంగా కట్టుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. బ్యాంకు లింకేజీలో రికవరి ఎన్‌పిఏ లేకుండా అన్ని సంఘాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పీడీ మెప్మా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఏ.రామచందర్‌రావు, డీఎంసీ జీ.రేణుక, ఏడీఎంసీ వహీదా, ఎస్‌కే. శ్యాంతి పట్టణ సమాఖ్య కార్యదర్శి హసీనా, కోశాధికారి జి.పద్మ, టీఎల్ఎఫ్ ఆర్‌పి మాధవి, సీఎల్ఆర్‌పి డి.సుమలత, సమాఖ్య అధ్యక్షులు, ఆర్‌పిలు పాల్గొన్నారు.



# వికలాంగులకు ఇందిరమ్మ ఇండ్లల్లో ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలి

*దుగ్గొండి, జనవరి 31, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లల్లో వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలని ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపల్లి ప్రణయ్‌దీప్ అన్నారు. శుక్రవారం ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో మండల పరిషత్ ఎంపిడివో డా.లెక్కల అరుంధతి, తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటి తహసీల్దార్ ఉమారాణిలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారి చేసిన జీవో నెంబర్ 33 ప్రకారం ఇందిరమ్మ ఇండ్లకు వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించి వికలాంగులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు మామునూరి శ్రీధర్, గౌరవ అధ్యక్షులు కొలగాని రవి, ప్రధాన కార్యదర్శి గంగారపు రవీందర్, టౌన్ అధ్యక్షుడు పర్లపల్లి యుగేందర్, గొర్కటి రాజ్‌కుమార్, నల్లబెల్లి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



# పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి టూరిజం హబ్ గా తీర్చిదిద్దాలి

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

జిల్లాలో పర్యాటకరంగాన్ని అభివృద్ధి చేసి టూరిజం హబ్‌గా తీర్చిదిద్దే దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో అటవి, దేవాదాయ, ఆర్కియాలజీ మ్యూజియం, విద్యా, ఇరిగేషన్, పర్యాటక శాఖ, పర్యాటక సంస్థ, సమాచార, యువజన సర్వీసులు, మైనార్టీ శాఖల అధికారులతో జిల్లా పర్యాటక అభివృద్ధి మండలి సమావేశం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలనే అంశాలపై చర్చించారు. పర్యాటక శాఖ ద్వారా మంజూరైన నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ అభివృద్ధి పనులను వేగవంతం



చేయాలని అధికారులకు సూచించారు. గణపురం చెరువు, పాండవుల గుట్ట వద్ద చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు. కొడవటంచలో రాష్ట్ర పర్యాటక శాఖ ద్వారా విడుదలైన బడ్జెట్ వినియోగించాలనే అంశంపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా మే నెలలో జరుగనున్న సరస్వతి పుష్కరాల సందర్భంగా కాళేశ్వరం వద్ద అవసరమైన ఏర్పాట్లు, మైలారం ప్రాంతంలోని అభివృద్ధి పనులకు అటవీ శాఖ భాగస్వామ్యం, పాఠశాలలు, కాలేజీల్లో యువ టూరిజం క్లబ్‌లు ఏర్పాటు ద్వారా టూరిజం అభివృద్ధి చేయు అంశాలపై చర్చించారు. తెలంగాణ దర్శిని ద్వారా పర్యాటక ప్యాకేజీలను రూపొందించి పర్యాటకులకు అందుబాటులోకి తేవాలని సూచించారు. ఇతర కీలక నిర్ణయాలుజిల్లాలో కొత్త టూరిజం ప్రాంతాలను గుర్తించడం. ఘనపురం గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించడం. జిల్లాలో బడ్జెట్ హోటల్ మరియు హరిత హోటల్ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయడం. కేంద్ర ప్రభుత్వ సహకారంతో టూరిస్ట్ హోమ్ స్టే ప్రాజెక్ట్‌ను అమలు చేయడం వంటి కార్యక్రమాలు గురించి చర్చించారు. ఈ సమావేశంలో అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, పర్యాటక, యువజన సర్వీసుల శాఖ అధికారి రఘు, పర్యాటక శాఖ ఏఈ విజయ్, ఆర్కియాలజీ ఏడీ రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

# పోటీ పరీక్షలకు సిద్ధపడే పాఠకులకు పుస్తకాలు అందుబాటులో ఉంచాలి

**జిల్లా అదనపు కలెక్టర్ ఎల్ విజయలక్ష్మీ**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



పోటీ పరీక్షలకు సిద్ధపడే పాఠకులకు పుస్తకాలు అందుబాటులో ఉంచాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎల్ విజయలక్ష్మి తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో గ్రంథాలయ పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..పుస్తక ప్రియులకు, పోటీ పరీక్షలకు సిద్ధపడే వారికి ఉపయోగకరంగా జిల్లాలోని గ్రంథాలయాలను అభివృద్ధి చేయాలని, అదేవిధంగా జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ మరియు మునిసిపాలిటీ నుండి ఎప్పటికప్పుడు గ్రంథాలయ పన్ను చెల్లించాలని అదనపు సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలోని ప్రతి గ్రంథాలయంలో విజ్ఞానాన్ని అందించే పుస్తకాలను పాఠకులకు అందుబాటులో ఉంచాలని అన్నారు. 2024 2025 ఆర్థిక సంవత్సరంలో ఖర్చు చేసిన వివరాలు మరియు 2025 2026 బడ్జెట్ అంచనాల ఆమోదం కోసం పంపేందుకు అధికారులతో సమీక్షించారు. జిల్లా పంచాయతీ అధికారి సత్యనారాయణరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి టి. శ్రీలత, జిల్లా విద్యాశాఖ నుండి రమేష్, పౌర సంబంధాల సమాచార శాఖ నుండి హన్మంత్, గ్రంథాలయ సిబ్బంది చంద్రమోళి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో ప్రజా యుద్ధనౌక గద్దర్ జయంతి

*భూపాలపల్లి టౌన్, జనవరి 31, ప్రభాతవార్త:*



తెలంగాణ ఉద్యమ కెరటం, ప్రజా యుద్ధ నౌక గద్దర్(గుమ్మడి విఠల్)జయంతి సందర్భంగా శుక్రవారం భూపాలపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తన కలం, గళంతో గద్దర్ తెలంగాణ ఉద్యమానికి ఊపిరులూదారని అన్నారు. సమాజంలో ఉన్న అసమానతలు, వివక్షలకు వ్యతిరేకంగా ఎలుగెత్తిన గొంతుక గద్దర్ అని స్మరించుకున్నారు. గద్దర్ జయంతిని ప్రజా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడంతో పాటు, వారి పేరుతో అవార్డు నెలకొల్పి ప్రతి ఏటా కవులు, కళాకారులు, సినీ ప్రముఖులకు ప్రదానం చేయాలని నిర్ణయించిన విషయాన్ని ఎమ్మెల్యే ఈ సందర్భంగా గుర్తు చేశారు. భూపాలపల్లి మంజూరునగర్ సెంటర్లో గద్దర్ విగ్రహాన్ని వారి వర్ధంతి(ఆగష్టు 6)నాటికి ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాజర్ల అశోక్, పిసిసి సభ్యులు చల్లూరి మధు, జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర కొమురయ్య, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, మాజీ కౌన్సిలర్లు శిరుప అనిల్, దాట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు వేల గొంతుకలు సభను విజయవంతం చేయండి

**నంది అవార్డు గ్రహీత ప్రజా కవి మిట్టపల్లి సురేందర్**

**కోట గుళ్ళ లో పోస్టర్ ఆవిష్కరణ**

*గణపురం జనవరి 31 ప్రభాతవార్త*



లక్ష డప్పులు వేల గొంతుకలు సభను విజయవంతం చేయాలని నంది అవార్డు గ్రహీత ప్రజా కవి మిట్టపల్లి సురేందర్ అన్నారు. శుక్రవారం గణపురం మండల కేంద్రంలోని కోట గుళ్ళు లో సభ పోస్టర్లను ఆవిష్కరించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చేస్తున్న ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ ఉద్యమం చివరి దశకు చేరిందని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ జరిగి తీరాల్సిందే అని ఫిబ్రవరి ఏడవ తేదీన హైదరాబాద్ మహానగరంలో లక్ష డప్పులు వేల గొంతుకలు అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చేస్తున్న ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణ ఉద్యమం మహోన్నతమైనదనిఈ ఉద్యమానికి తెలంగాణ రాష్ట్రంలోని కవులు కళాకారులు, మేధావులు, విద్యావేత్తలు, ఆయా కుల సంఘాల పెద్దలు మద్దతుగా ఫిబ్రవరి ఏడవ తేదీన నిర్వహించే లక్ష డప్పులు వేల గొంతుకలు కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మాదిగ పల్లె నుండి డప్పు సంకనేసుకుని హైదరాబాదు మహానగరాన్ని చేరుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు గోల్కొండ బుచ్చన్న,, అడువాల తిరుపతి పటేల్ డాక్టర్ పుల్లా శ్రీనివాస్ దూడపాక శంకర్ కర్ర రగోత్తం రెడ్డి దూడ పాక అఖిల్ పున్నం రమేష్ తదితరులు పాల్గొన్నారు

# బిసి రాజకీయ యుద్ధబేరికి పెద్ద ఎత్తున తరలి రావాలి

**ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు**

**ఆకుల సుభాష్ ముదిరాజ్**

*గణపురం పిబ్రవరి 2 ప్రభాతవార్త*



ఆర్ట్స్ కళాశాల లోని ప్రొపెసర్ జయశంకర్ సార్ ప్రాంగణంలోని ఆదివారం నిర్వహించనున్న బి సి రాజకీయ యుద్ధబేరికి జిల్లా ముదిరాజ్ బంధువులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆకుల సుభాష్ ముదిరాజ్ శుక్రవారం విజ్ఞప్తి చేశారు. జిల్లా లోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు మహిళలు యువత అధిక సంఖ్యలో సభకు వచ్చి విజయవంతం చెయాలని తెలంగాణ ఏర్పడ్డ తర్వాత తొలి బి సి సభ వరంగల్ లో జరుగుతుందని ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యంగా భావిస్తూ ఒక సైనుకుడిలా సభ విజయవంతానికి ప్రయత్నం చేయాలనీ కోరారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో మనకు ఆ సభ వేదిక ద్వారా పెద్దలు దిశ నిర్దేశం చేస్తారని ఆయన అన్నారు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలు, కరీంనగర్‌మెదక్‌నిజామాబాద్ ఆదిలాబాద్ పట్టభద్రులు మరియు ఉపాధ్యాయ ఎన్నికల, షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం విడుదల చేయడంతో జిల్లాలో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని, జిల్లా పరిధిలో అభ్యర్థులు, ప్రజలు, రాజకీయ నాయకులు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించాలని, భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫిబ్రవరి 3 నోటిఫికేషన్ రానుందని, మార్చి 8న ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందని ఎస్పీ తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని, అందరూ పాటించాలని, ర్యాలీలు, సభలు, సమావేశాలకు సంబంధిత అధికారుల నుంచి అనుమతి తీసుకోవాలని కోరారు. అభ్యర్థులు, నేతలు వారి ప్రచారంలో కులం, మతం పేరుతో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయవద్దని, ప్రార్థన స్థలాల్లో ప్రచారం వంటివి చేయకూడదని, ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురి చేయవద్దని అన్నారు. అలాగే సోషల్ మీడియాలో ఇతరులను కించపరిచే విధంగా పోస్టులు పెట్టవద్దని ఎస్పి కిరణ్ ఖరే కోరారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘిస్తే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని ఎస్పి హెచ్చరించారు.

# ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

**బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్**

*చిట్యాల, జనవరి 31 ప్రభాతవార్త :*

ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాలని బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్, మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, మాజీ ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి లు అన్నారు. మండలంలోని చల్లగరిగ గ్రామంలో శుక్రవారం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా దావు తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులుగా రావుల శ్రీనివాస్, సిరి పల్లి సార్ అన్న, ప్రధాన కార్యదర్శులుగా రావుల నరేష్, కొల్లూరి మొగిలి, కార్యదర్శులుగా ఆరేపల్లి కుమారస్వామి, జంగా లక్ష్మణ్, అల్లే స్వామి, మ్యాదరి రాజు, నోముల వేణు, కోశాధికారిగా పోలంపల్లి సుధాకర్, కార్యవర్గ సభ్యులుగా కర్రె సతీష్ రెడ్డి, బోనగాని సదయ్య, నోముల రాజయ్య, దూడపాక సారయ్య, బీసీ సెల్ కమిటీ అధ్యక్షుడిగా శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, తోట రవి, చర్లపల్లి సాంబయ్య, పినగాని విటల్, ప్రధాన కార్యదర్శిగా రావుల మధుకర్, జంగ రామన్న, ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా కేతిరి రాజా మోళి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు చెప్పారు. మాజీ సర్పంచ్ కర్రె మంజుల అశోక్ రెడ్డి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండి రబ్బాని, నాయకులు పిట్ట సురేష్ బాబు, ప్రధాన కార్యదర్శి ఏరుకొండ రాజేందర్, రవీందర్ రావు, మాజీ సర్పంచ్ నోముల నాగరాజు, నాయకులు ఇంచర్ల తిరుపతి, నాగరాజు, బోనగాని సదయ్య, మ్యాదరి స్వామి, పో శాల రాజు, నీలి శ్రీనివాస్ రెడ్డి, జంగా లక్ష్మణ్, అశోక్ ,రాకేష్, రాజు, శ్రీకాంత్, ప్రవీణ్, మురళి, మాజీ మార్కెట్ డైరెక్టర్ దామెర రాజు తదితరులు పాల్గొన్నారు.

# మహిళను చంపిన కేసులో ఐదుగురు నిందితుల అరెస్ట్

## -జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్‌కేకన్

మహబూబాబాద్,జనవరి31,(ప్రభాతవార్త): మహబూబాబాద్ పట్టణంలోని సిగ్నల్‌కాలనీలో మహిళను చంపి ఇంటి ముందు పాతి పెట్టిన కేసులో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్ తెలిపారు. శుక్రవారం స్థానిక టౌన్‌పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పి వివరాలు వెల్లడిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం మొండికట్ట గ్రామానికి చెందిన కాటి రాములు, లక్ష్మిలు బ్రతుకు దెరువు కోసం 12 సంవత్సరాల క్రితం మహబూబాబాద్‌కు వచ్చారు. వారి కుమారుడు గోపి సుతారి పని కోసం ఏలూరు వెళ్లగా అక్కడ నాగమణి అనే మహిళ పరిచయం అయింది. ఆమెకు భర్త చనిపోయి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆమెతో సాన్నిహిత్యం పెంచుకొని ఆమెను మహబూబాబాద్‌కు తీసుకొచ్చి పెళ్లి చేసుకున్నాడు. ఈ వివాహం గోపి కుటుంబ సభ్యులకు ఇష్టం లేదు. దీంతో గోపి స్థానిక




గుండ్లకుంట కాలనీలో అద్దెకు ఉన్నాడు. కొన్ని రోజుల క్రితం గోపి తన తల్లిదండ్రుల ఇంటికి వెళ్దామని చెప్పగా భార్య నాగమని ఒప్పుకోక పోవడంతో ఆమెను చిత్రహింసలు పెట్టాడు. జనవరి మొదటి వారంలో ఆమెతో గొడవపడి కర్రలతో చితకబాదగా ఆమెకు బాగా దెబ్బలు తగలడంతో ఆమెను గోపి తన తల్లిదండ్రుల వద్దకు తీసుకెళ్లాడు. ఈ నెల 7న సిగ్నల్ కాలనీలో తన తల్లిదండ్రులు అద్దెకు ఉంటున్న ఇంటికి భార్య నాగమణిని తీసుకెళ్లి ఆమెను బండలపై గుద్ది చంపెడు. విషయం ఎవరికి తెలియకూడదని కాటి రాములు, లక్ష్మి, అతని చెల్లె, బావ హెచ్.మహేందర్, దుర్గ, తన మేనమామ బత్తుల వెంకటేశ్వర్లు సహాయంతో బొందతీసి బొంద పెట్టారు. వాసన రాకుండా బొందపై రోజు అలుకు చల్లేవారు. ఈ క్రమంలో కాలనీ వాసులకు నాగమణి కనిపించకపోవడంతో ఆమె ఆచూకి అడుగడంతో సంక్రాంతి పండగ రోజు అందరు ఇల్లు విడిచి పారిపోయినట్లు తెలిపారు. దీంతో కాటి గోపి, కాటి రాములు, కాటి లక్ష్మి, హెచ్.మహేందర్, దుర్గలను అరెస్ట్ చేయగా బత్తుల వెంకటేశ్వర్లు పరారీలో ఉన్నట్లు తెలిపారు. నిందితుల నుండి గడ్డపార, ఒక పార, 3ఫొన్‌లు స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో నిందితులను అరెస్ట్ చేయటకు మహబూబాబాద్ డిఎస్పి ఎన్.తిరుపతిరావు పర్యవేక్షణలో చాకచక్యంగా వ్యవహరించిన టౌన్ ఇన్‌స్పెక్టర్ పి.దేవేందర్, కె.శివ, సిబ్బంది రుద్రయ్య, సుధీర్‌లను అభినందించారు.

# గణతంత్ర దినోత్సవ భారత్ పర్వ్‌లో పాల్గొన్న డీపీఆర్ఓ రాజేంద్రప్రసాద్

మహబూబాబాద్,జనవరి31,(ప్రభాతవార్త):




గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఎర్రకోట ప్రాంగాణంలో ఏర్పాటు చేసిన భారత్ పర్వ్‌లో మహబూబాబాద్ డీపీఆర్ఓ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలో తెలంగాణ శకటం, తెలంగాణ టూరిజం పెవిలియన్, ఫుడ్ కోర్టు, రాజ్ గోండ్ గిరిజనుల గుస్సాడి, పేరిణి తాండవం, కొమ్ముకోయ ప్రదర్శన జరిగిందన్నారు. తెలంగాణ సంస్కృతి, కళ వారసత్వం తెలంగాణ రాష్ట్ర సుస్థిర అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందన్నారు. రుద్రమదేవి క్రీ.శ॥1262-1289 మధ్య పాలించిందని, కాకతీయ యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వం 1213లో నిర్మించిన అద్భుతమైన రామప్ప దేవాలయం తెలంగాణలోని రామప్పను యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా ప్రకటించిందని గుర్తుచేశారు. రుద్రమ దేవి పాలనను స్ఫూర్తిగా తీసుకుంటూనే ప్రస్తుత ప్రజా ప్రభుత్వం సంపూర్ణ సామరస్యంతో పాలన అందిస్తుందని, నేటి పాలన ప్రగతికి అమలు చేస్తున్న అనేక పథకాలే ఇందుకు కారణం అన్నారు. విభిన్న అందాలను ప్రదర్శించే సహజ సాంస్కృతిక పర్యాటక ప్రదేశాలతో రూపొందించిన తెలంగాణ రాష్ట్ర శకటం సందర్శకులను అమితంగా ఆకట్టుకుందని తెలిపారు. ఈ వేడుకల్లో పాల్గొనే గొప్ప అవకాశం కల్పించిన స్పెషల్ కమిషనర్ హరీష్, జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, అడిషనల్ డైరెక్టర్ డి.ఎస్ జగన్, జాయింట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# స్కూటో టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రొఫెసర్ వెంకట్‌రాజయ్య

మహబూబాబాద్,జనవరి31,(ప్రభాతవార్త):



స్కూటో టీచర్స్ వరంగల్-ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రొఫెసర్ వెంకట్ రాజయ్య పోటీచేయనున్నట్లు స్కూటో జెఏసి నాయకులు తెలిపారు. శుక్రవారం వారు వార్త విలేఖరితో ఫోన్‌లో మాట్లాడుతూ రానున్న టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీలో ఉంటున్నానని తనకు ఈ మూడు ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయుల మద్దతు ఇవ్వాలని కోరారు. ఎన్నికల్లో విజయం సాదిస్తే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంపై నిరంతరం కృషిచేస్తానన్నారు. గతంలో తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించానని గుర్తుచేశారు. ఇటీవల కేజీబివి ఉపాధ్యాయులు చేసిన ధర్నాకు తన మద్దతు తెలిపి జెఏసి ద్వారా ప్రభుత్వానికి సమస్యను తెలియజేసినట్లు తెలిపారు. నాలుగు దశాబ్దాలుగా విద్యారంగ సమస్యలపై అనేక పోరాటాలు చేస్తున్నానన్నారు. భవిష్యత్తులో విద్యారంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. తనకు అండగా నిలబడి ఒక్క అవకాశం ఇచ్చి టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించి శాసనమండలికి పంపిస్తే ఉపాధ్యాయల సమస్యలపై మండలిలో పోరాటం చేస్తానన్నారు.

# కేంద్రబడ్జెట్‌లో బిసిలకు లక్షకోట్లు కేటాయించాలి

మహబూబాబాద్ టౌన్,జనవరి31,(ప్రభాతవార్త):



కేంద్ర బడ్జెట్‌లో బిసిలకు లక్ష కోట్లు కేటాయించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ దేశంలో సగానికిపైగా వెన్నుముకగా ఉన్న బిసిలు అన్ని రంగాల్లో వెనుకబడిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. బిసిలను ఓటు బ్యాంకుగానే చేస్తున్న ప్రభుత్వాలు ఇకనైనా కళ్లు తెరవాలన్నారు. ఈ బడ్జెట్ సమావేశాల్లో బిసిలకు లక్ష కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. బిసి బ్యాంకు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పనకై తోడ్పాటు అందించాలని సూచించారు. ఈ లోటును తక్షణమే పూరించి బిసిల అభ్యున్నతికి పాటుపడాల్సిన బాధ్యత బిసి ప్రధానమంత్రిదని అన్నారు. జనాభా దామాషా ప్రకారం బిసిలకు అన్ని హక్కులు కల్పించాలని అన్నారు. ఏది ఏమైనా బిసిలు తమ హక్కుల సాధనలో ఐక్యతతో ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో బిసిలు ఒకరికొకరు సహకరించుకొని విజయం సాదించాలని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో కమ్మగాని కృష్ణమూర్తి, నలమాస సాయి, చిత్తారి సోమన్న, పురుషోత్తం, సాయికిరణ్, మల్లేష్, శంతన్, హన్మంతు, బాలరాజు, లాలయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గద్దర్ జయంతి వేడుకలు

మహబూబాబాద్,జనవరి31,(ప్రభాతవార్త):



మహబూ బాబాద్ పట్టణంలోని స్థానిక అమర వీరుల స్థూపం వద్ద సామాజిక చైతన్య వేదిక,దళిత గిరిజన సంఘాలతో గద్దర జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గుగులోతు కిషన్‌నాయక్ మాట్లాడుతూ గత ఐదు దశాబ్దాలుగా భారతదేశంలో దళిత, గిరిజన బడుగు బలహీన వర్గాల కోసం దేశమంతా తిరిగి చైతన్యపరిచి హక్కుల సాధన కోసం తన ఆటపాటతో లక్షలాది మందిని కదిలించిన గొప్ప ప్రజా యుద్ధనౌక గద్దర్ అని తన ఉద్యోగాన్ని సైతం వదిలి ఉద్యమాన్ని నడిపిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ ఆనంద్, దుడ్డెల రాముమూర్తి, పైండ్ల యాకయ్య, సామ పాపయ్య, శశికుమార్, హన్మంతు, రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం



# సిపిఐ(ఎ.ఎల్)న్యూడెమోక్రసిలోకి చేరికలు

మహబూబాబాద్ రూరల్,జనవరి31,(ప్రభాతవార్త):



మహబూబాబాద్ జిల్లాలోని కంబాలపల్లి గ్రామంలో సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసి పార్టీలోకి అఖిల భారత రైతుకూలీ సంఘం చంద్రన్నవర్గం నుండి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.కె బాబన్నతో పాటు 23కుటుంబాలు న్యూడెమోక్రసి పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య సమయంలో చేరారు. ఈ సందర్భంగా గౌని ఐలయ్య మాట్లాడుతూ భారతదేశంలో పార్లమెంట్ పాసిజం అమలు చేస్తూ రైతు కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను రూపొందించి అమలు చేస్తున్నారని ఈ విధానాలను వ్యతిరేకిస్తూ ప్రజా పోరాటాలను ఉద్యమాలను నిర్మిస్తున్న రైతాంగంపై కార్మికవర్గం విప్లవకారులపై తీవ్ర నిర్బంధకాండ కొనసాగిస్తున్నామన్నారు. విప్లవకారుల ఐక్యతతోనే దేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవం సాదించవచ్చని అప్పుడు మాత్రమే భారత ప్రజలకు విముక్తి దొరుకుతుందన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నందగిరి వెంకటేశ్వర్లు, గుజ్జు దేవేందర్, శ్రీధర్, లింగన్న, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి

## -జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్‌కేకన్

మహబూబాబాద్,జనవరి31,(ప్రభాతవార్త):



ప్రభుత్వ ఉద్యోగులకు పదవీవిరమణ తప్పనిసరి అని మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్‌కేకన్ అన్నారు. శుక్రవారం పదవీవిరమణ పొందిన ఎస్సై భీమారెడ్డి, ఏఎస్సై తారాచంద్‌లకు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారిని శాలువాలతో సత్కరించారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో 40సంవత్సరాల సర్వీస్ పూర్తిచేసుకొని కానిస్టేబుల్ నుండి ఎస్సై, ఏఎస్సై వరకు పదొన్నతి పొందిన ఉద్యోగ నిర్వహణలో అంకితభావంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందారని అన్నారు. పదవీ విరమణ పొందిన పోలీసులు ఇకపై కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి తిరుపతిరావు, సీఐ దేవేందర్, ఆర్.ఐ నాగేశ్వర్‌రావులు పాల్గొన్నారు.

# సారాయి విక్రయించినందుకు 50వేల జరిమానా

మహబూబాబాద్,జనవరి31,(ప్రభాతవార్త):



మండలంలోని అనంతారానికి చెందిన ఎడ్ల వగయ్య గతంలో సారాయి రవాణా చేస్తూ పట్టుపడగా అతనిపై కేసు నమోదు చేసి తహశీల్దారు బైండోవర్ చేశారు. అతను మరల సారాయితో పట్టుబడగా అతనిపై కేసు నమోదు చేసి తహశీల్దారు ఎదుట హాజరుపర్చగా తహశీల్దారు భగవాన్‌రెడ్డి అతనికి రూ.50వేల జరిమానా విదించినట్లు ఎక్సైజ్ సిఐ చిరంజీవి తెలిపారు.

## డీటీగా బాధ్యతలు స్వీకరించిన తోట శ్రీనాథ్

ఇనుగుర్తి ప్రభాతవార్త జనవరి 31



ఇనుగుర్తి మండల నూతన డిప్యూటీ తాసిల్దార్ గా తోట శ్రీనాథ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు పాలనా పరమైన బదిలీలో భాగంగా ఇక్కడికి వచ్చారు అంతకుముందు చిన్న గూడూరు డిటి గా బాధ్యతలు నిర్వహించేవారు ఇదివరకు ఇక్కడ విధులు నిర్వహించిన ఆకుల రవి జిల్లా రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయానికి బదిలీపై వెళ్లారు

## టీచర్స్ లయన్ క్లబ్ సేవలు అభినందనీయం

### మండల విద్యాశాఖ అధికారి రామ్మోహన్ రావు

ప్రభాతవార్త, నర్సింహులపేట



,టీచర్స్ లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం అని మండల విద్యాశాఖ అధికారి రామ్మోహన్ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని గోపాతండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రూ. 5వేల విలువగల ప్లేట్లు, గ్లాసులు, పరీక్ష సామాగ్రి అందజేశారు. సామాగ్రిని అందించిన టీచర్స్ క్లబ్ చింతల సురేష్ ను అభినందించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రావు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. అనంతరం టీచర్స్ క్లబ్ అధ్యక్షుడు చింతల సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కొరకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. పెద్దనాగారం జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జానకి సుమన, టీచర్స్ క్లబ్ కోశాధికారి ఎద్దు వెంకన్న, పూర్వ అధ్యక్షుడు కొండ నరసింహ రెడ్డి, రాయపల్లి యాకయ్య, క్లబ్ ప్రతినిధులు హుంగ ర్, చైర్మన్ తోట రమేష్, గోపాతండా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వప్న, శ్యామల, అంగన్వాడీలు పాల్గొన్నారు.

## పాత కొత్త నాయకులు కలిసితే స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ జోరును ఆపలేరు

### కలియక లేకుంటే ప్రతిపక్ష పార్టీ జోరులో చేయి బోల్తా ఖాయం

నరసింహుల పేట ప్రభాతవార్త

గత పది సంవత్సరాల నుండి ప్రతిపక్ష పార్టీలో ఉంటూ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని పార్టీ కోసం హర్నిశలు కృషి చేసి గత అసెంబ్లీ పార్లమెంట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎంతో కృషి చేసి మండలంలో భారీ మెజార్టీ తీసుకొచ్చారు అయితే కాంగ్రెస్ పార్టీ నిర్ణయం మేరకు అధికారం చేపట్టిన అనంతరం కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కాంగ్రెస్ పార్టీలో వలసలను ప్రోత్సహించాలని కాంగ్రెస్ పార్టీ రథసారథి రాహుల్ గాంధీ సూచిక మేరకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు ఎన్నికల అనంతరం మండలంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు తమ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరార కాంగ్రెస్ పార్టీ నుండి పాత కొత్త అనే నినాదంతో ఒకే పార్టీలో ఉండుకుంటూ కూడా దూరంగా ఆయా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ సభలు సమావేశాలకు అభివృద్ధి సంక్షేపతకాల గ్రామ సభలకు ఆహ్వానం అందకపోవడం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఏది ఏమైనా అప్పటికి గత టీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు గతంలో తమకున్న ప్రాతినిథ్యం కాంగ్రెస్ పార్టీలో లేదని మనో ఆవేదానికి గురవుతున్నారు గతంలో ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ పదేపదేసభల్లో సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ కోసం ఎలాంటి అభ్యర్థులు లేకుండా కార్యకర్తలు అందరూ ఐక్యంగా ఉండాలని కొత్త పాత నాయకులు అనే భేదం లేకుండా పార్టీ కోసం కష్టపడాలని కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు తప్పక లభిస్తుందని ఎమ్మెల్యే పదేపదే చెప్తున్నారు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు అయినప్పటికీ కొన్ని గ్రామాల్లో ఇలాంటి పరిస్థితి నెలకొల్పడంతో రాబోయే ఎన్నికల్లో పార్టీకి నష్టం వాటిల్లి ప్రమాదం ఉంది ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే పాత కొత్త కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఏకం చేస్తే మండలంలోని 22 జిపిలు జెడ్పిటిసిలు ఎంపీటీసీలు సునాయి సునంగా కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయం లేదంటే వర్గ వివాదాలు ఇలా ఉంటే ప్రతిపక్ష పార్టీ టిఆర్ఎస్ చేతిలో కాంగ్రెస్ పార్టీ జోరులో చేయబోల్తో పోవడ ఖాయం అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## కాంగ్రెస్ నాయకులకు తప్పని తిప్పలు

### -బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిన వారితో ఇబ్బందులు

### -సముచిత స్థానం దక్కట్లేదని ఆవేదన

బయ్యారం,జనవరి31,ప్రభాతవార్త:



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టినా, ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే విజయం సాదించినా నియోజకవర్గంలోని బయ్యారం మండల కాంగ్రెస్ నాయకులకు మాత్రం తిప్పలు తప్పట్లేదని నాయకులు బహిరంగంగానే అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో గతంలో బిఆర్ఎస్‌లో ఉన్న నాయకులు పార్టీ కండువా మార్చి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలోకి చేరడంతోనే అన్ని కార్యక్రమాలు తమ ఆద్వర్యంలోనే జరిపించుకోవడంతో అప్పటి వరకు పార్టీ విజయం కోసం అహర్నిశలు కృషిచేసిన కాంగ్రెస్ నాయకుల్లో అనిచ్ఛిత నెలకొంది. బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిన వారికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని పార్టీ విజయం కోసం కృషి చేసిన నాయకులను పట్టించుకోవడం లేదని పలువురు కాంగ్రెస్ నాయకులు ఆరోపణలు చేస్తున్నారు. బయ్యారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాయిని శ్రీనివాస్ రెడ్డి వలసవాదులతో, గ్రూపు రాజకీయాలతో తనను నమ్ముకున్న వారికి న్యాయం చేయలేకపోతున్నానని ఏం చేయాలో తెలియక తన కుటుంబం గడువడం కోసం ఐఎఫ్ఎల్‌ను ఏజెంట్‌గా చేరాడు. వార్తి విలేఖరితో అతని మాట్లాడగా రాజకీయాల్లో అవసరానికి వాడుకొని వదిలేయడం జరుగుతుందని, డబ్బున్నవారికే రాజకీయం అని అర్ధమైందని, రాష్ట్రంలో నా లాంటి వారు అనేకమంది ఉన్నారని కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్నందుకు సరైన గుణపాఠం చెప్పారని తెలిపారు. ఇప్పటికైనా నాలాంటి వారికి నాయకులు సహాయ సహకారాలు అందించి కార్యకర్తలను కాపాడుకోవాలని సూచించారు. ఆర్ధికంగా నిలదొక్కుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు.

## నిరంతర విద్యుత్‌కు సమ్మర్ యాక్షన్ ప్లాన్

### -విద్యుత్‌శాఖ ఎస్.ఈ నరేష్

మరిపెడ,జనవరి31,ప్రభాతవార్త:



రానున్న వేసవిలో మెరుగైన నాణ్యమైన విద్యుత్ అందించేందుకు నిరంతర విద్యుత్ సరఫరాకు సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసినట్లు ఎన్‌పిడిసిఎల్ మహబూబాబాద్ ఎస్.ఈ నరేష్ అన్నారు. శుక్రవారం మరిపెడ పట్టణంలోని బోడ అమృతండా శివారులో సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ఏర్పాటు చేసిన 100కేవి ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలించారు. అనంతరం తొర్రూరు డివిజనల్ అధికారి మధుసూదన్‌తో కలసి ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ సరఫరాలో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ముందస్తు ప్లాన్ చేసుకుంటున్నట్లు తెలిపారు. మరిపెడలో విద్యుత్ వొల్టేజ్ సమస్యలను గుర్తించామని ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. టౌన్‌లో ఒక 160కెవిఎ, నాలుగు 100కెవిఎలు, రూరల్‌లో ఇరువైఆరు 25కేవీఏ లైటింగ్ డిటిఆర్‌లను సమ్మర్ ప్లాన్‌లో ఏర్పాటు చేసి విద్యుత్ ఓల్టేజ్ సమస్య లేకుండా పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సబ్ డివిజన్ ఏడిఈ బి.అజయ్, ఏఈలు పావని, నవ్య తదితరులు ఉన్నారు.

## నాయిబ్రాహ్మణ సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం

గార్ల, జనవరి31 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టి ప్రభుత్వంలోకి వచ్చి ప్రజాపాలన పేరుతో సంక్షేమం అంటు సంవత్సరం దాటినా నాయిబ్రాహ్మణుల సంక్షేమానికి మొండిచేయి చూపుతుందని నాయిబ్రాహ్మణ అఫిషియల్స్ అండ్ ప్రొపెషనల్ అసోసియేషన్ (నోపా) జిల్లా ఉపాధ్యక్షులు జంపాల వెంకన్న విమర్శించారు. మండల కేంద్రంలో సంఘం కార్యాలయంలో సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతు గత10సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఎంతో వెనుకబాటు గురైందని, కాంగ్రెస్ ప్రజాపాలనలోనైనా సంఘానికి బిసి కార్పోరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయాలని, 50సంవత్సరాలు దాటిన నాయిబ్రాహ్మణులకు 5వేల పించన్ మంజూరు చేయాలని, కార్పోరేట్ సెలూన్ ఏర్పాట్ల అనుమతులను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సంఘం నాయకులు మేడేపల్లి దుర్గాప్రసాద్, జంపాల సతీష్, మేడేపల్లి సైదులు, నిడిగొండ సాంబ, దూదిపాల ఉమేష్, జంపాల కార్తిక్, తదితరులున్నారు.

# తొర్రూరు వార్త

## గద్దర్ ఆశయాలకోసం పాటుపడ్తాం : మాలమహానాడు

నెల్లికుదురు,జనవరి 31, ప్రభాతవార్త



ప్రజాకవి గద్దర్ ఆశయాలకోసం పాటుపడ్తామని మాలమహానాడు జిల్లా అద్యక్షులు మహేష్, జాతీయ కార్యదర్శి అశోద బాస్కర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ప్రజాకవి గద్దర్ 77వ జన్మధన వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....తెలంగాణ ఉద్యమం పుంజుకోవడంతో, అట్టడుగు వర్గాల ముఖ్యంగా దళితులు, వెనుకబడిన కులాల అభ్యున్నతి కోసం ఉద్దేశించిన ప్రత్యేక తెలంగాణ వాదానికి గద్దర్ మద్దతు పలికాడన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన పాడిన పాటలు, గజ్జెకట్టి ఆడిన ఆటలు ఉద్యమానికి అండగా నిలిచాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు జర్నలిస్టు ఫోరం జిల్లా గౌరవ అధ్యక్షులు బొడ్డు అశోక్, మాలమహానాడు మండల అద్యక్షులు కారెం ప్రశాంత్‌లతోపాటు ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజల అకాంక్షలకై ఉద్యమిద్దాం

నెల్లికుదురు,జనవరి 31, ప్రభాతవార్త

తెలంగాణ ప్రజల అకాంక్షలకై ఉద్యమిద్దామని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తొర్రూరు సబ్ డివిజన్ కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు, కామ్రేడ్ ఆరెళ్ళి కృష్ణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆలకుంట్ల సాయిలు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అవలంబిస్తున్న అప్రజాస్వామిక పద్దతులను ప్రతిఘటించాలన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వం ప్రజలు ఇచ్చిన వాగ్దానాల అమలుకై పోరాడాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో ఫిబ్రవరి 16న హైద్రాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే రాష్ట్ర సదస్సును హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కామ్రెడ్ బిక్షపతి, యాకుబ్, తండా నాయకులు, కార్యకర్తలు మైబు, మొగిలి, శ్రీను, లచ్చుం ,రాములు, వాల్యా, భూక్య రాములు, వెంకన్న, సుందర్, సరోజన, కాంతి, వినోద, కమలమ్మ, విమల, రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఫిజికల్ సైన్స్ టీచర్స్ టాలెంట్ టెస్ట్

చిన్నగూడూరు,జనవరి31,ప్రభాతవార్త

మండలకేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఫోరం ఫర్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ మండల శాఖ ఆధ్వర్యంలో పదోవతరగతి విద్యార్థులకు రహ్మాన్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొని ఆన్‌లైన్‌లో పరీక్షలు రాసినట్లు తెలిపారు. ఈ పోటీల్లో చిన్నగూడూరు పాఠశాల విద్యార్థి లక్ష్మణ్‌కు మొదటి స్థానం, కేజీబీవి పాఠశాల దేవిప్రియ ద్వితీయ స్థానం, జయ్యారం జెడ్పిహెచ్ఎస్ పాఠశాల నసీఫ్ మూడవ స్థానంలో గెలుపొందారు. పోటీ పరీక్షల ద్వారా భౌతిక శాస్త్ర భావనలను అర్ధం చేసుకోవడం సులువు అవుతుందని పోటీ పరీక్షల్లో గెలుపొందడానికి కావాల్సిన స్ఫూర్తిని అందిస్తుందని విద్యార్థులు బాగా కష్టపడి పదోవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాదించాలని ఫిజికల్ సైన్స్ ఫోరం బాధ్యులు రాచకొండ ఉపేందర్ అన్నారు.



# ప్రమాదకరంగా మూల మలుపు
## డివైడింగ్ పాయింట్ అవసరం

*గూడూరు, జనవరి 31, ప్రభాతవార్త*

ఈ మూలమలుపు చూడడానికి విశాలంగా ఉన్నా ప్రమాదాలు కొని తెచ్చేదిగా ఉంది. రెండు వైపుల నుండి వేగంగా వచ్చే వాహనాలు దగ్గరికి చేరే వరకు తెలియని పరిస్థితి ఉంది. మధ్యలో డివైడింగ్ పాయింట్ లేకపోవడం వల్ల అది ప్రమాదాలకు హేతువయ్యే అవకాశం ఉందన్న ఆందోళన కలిగిస్తోంది. గూడూరులోని బస్టాండ్ సెంటర్లో ఉన్న ఈ మూల మలుపు వద్ద ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ప్రయాణీకులతో పాటు పట్టణవాసులు కూడా కలవర పడుతున్నారు. జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా నాలుగేళ్ల క్రితం డబుల్ రోడ్డుగా ఉన్న ఈ రహదారి మరింత విస్తరించింది. దీంతో బస్టాండ్ మూలమలుపు కొంత వెడల్పుగా మారింది. తొలుత సెంటర్లో జంక్షన్ నిర్మాణం చేపడతామని చెప్పిన కాంట్రాక్టర్లు, అధికారులు ఆ తర్వాత ఆ ఊసే ఎత్తలేదు. ఏకంగా నిర్మాణ పనుల్లోనే విపరీత జాప్యం చోటుచేసుకుంది. జాతీయ రహదారిని ఆనుకొని ఊళ్లోకి వెళ్లే రోడ్డు (కేసముద్రం, నెక్కొండ రోడ్డు)కు అప్రోచ్ రోడ్డు నిర్మాణంలో కూడా జాప్యం జరగగా ఇటీవలే దానిని పూర్తి చేసారు. దీంతో అక్కడ రోడ్డు మరింత వెడల్పుగా మారింది. మూలమలుపుపై రోడ్డు మధ్యలో డివైడింగ్ పాయింట్ అనేది లేకపోవడంతో ఆ సెంటర్ నుండి మూడు వైపులకు వాహనాలు వెళ్లే సమయంలో గజిబిజిగా మారుతోంది. అటు మహబూబాబాద్, ఇటు నర్సంపేట వైపు వెళ్లే వాహనాలు, మరోవైపు నెక్కొండ రోడ్డుకు వెళ్లే వాహనాలు ఏకకాలంలో వస్తే గందరగోళ పరిస్థితి ఎదురవుతుంది. ఇటీవల అదే పరిస్థితిలో కొన్ని ప్రమాదాలు తృటిలో తప్పిపోయాయి. అంతకుముందు యూకలిప్టస్‌కర్రల భారీ లోడ్‌తో వెళుతున్న లారీ కూడా మూలమలుపు వద్ద కంట్రోల్ కాక బోల్తా పడడంతో అక్కడ ఉన్న ఇద్దరు వ్యక్తులు ఆ కట్టెల కింది పడి నలిగి మృతి చెందారు. మరో ఇద్దరు ప్రాణాపాయం నుండి తప్పించుకున్నారు. కొద్దిరోజుల క్రితం ఇదే పరిస్థితిలో పత్తి లోడ్‌తో వెళుతున్న ఓ ట్రాలీ వాహనం కూడా ఇదే మూలమలుపుపై బోల్తా కొట్టింది. మూల తిరుగుడు ఎక్కువగా ఉండడం వల్ల ప్రధానంగా మహబూబాబాద్ వైపు నుండి వచ్చే వాహనాలకే ఇక్కడ ప్రమాదం పొంచి ఉంది. ఈ మూలమలుపు వద్ద సెంటర్లో ఒక ట్రాఫిక్ ఐలాండ్ లాంటిది ఏర్పాటు చేసినా కొంత ప్రమాదాలను అరికట్టే పరిస్థితి ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రతి నిత్యం ఈ రహదారిపై వందల సంఖ్యలో వాహనాలు తిరుగుతుంటాయి. అటు మహబూబాబాద్ వైపు ఇటు నర్సంపేట వైపు వెళ్లే రోడ్డుకు డివైడర్లు ఉన్నప్పటికీ సెంటర్లో మాత్రం వాహనాల వేగాన్ని నియంత్రించే ఎలాంటి ఏర్పాట్లు లేవు. ఈ మూలమలుపు ప్రమాదాలకు నెలవుగా మారిందని తెలిసినా అధికారులకు చీమకుట్టినట్లుగా కూడా ఉండడం లేదు. ప్రమాదాల నివారణకు అవసరమైన ముందస్తు చర్యలపై ఎంతమాత్రం దృష్టి సారించడంలేదు. విలువైన ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నా పట్టింపు కరవైంది. కనీసం బారికేడ్లనైనా ఏర్పాటు చేసి వాహనాల వేగాన్ని నియంత్రించే దిశగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందంటున్నారు. పగటిపూటనే ఆందోళనను కలిగించే విధంగా ఉన్న ఈ మూలమలుపు వద్ద రాత్రి సమయాల్లో మరింత ఇబ్బందికరంగా ఉండే అవకాశం లేకపోలేదంటున్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహించుకుంటున్న ప్రస్తుత తరుణంలోనైనా ఈ డేంజర్ కార్నర్‌పై అధికారులు కన్ను పడకపోవడం విచారకరం. ఇప్పటికైనా అటు ఎన్‌హెచ్ అధికారులు కానీ, ఇటు పోలీసు అధికారులు కానీ మూలమలుపు వద్ద వాహనాల వేగాన్ని, గందరగోళాన్ని నియంత్రించే దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు.



# రూట్‌వాచ్‌లో గుడుంబా పట్టివేత
## రెండు ద్విచక్రవాహనాలు సీజ్

*గూడూరు/కేసముద్రం, జనవరి 31, ప్రభాతవార్త*

గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని రెండు ప్రాంతాల్లో శుక్రవారం నిర్వహించిన రూట్ వాచ్‌లో ద్విచక్రవాహనాలపై తరలిస్తున్న 28 లీటర్ల గుడుంబాను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సిఐ ఎన్ భిక్షపతి తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తొలుత కేసముద్రం మండలంలోని మేఘ్యాతండా శివారులో రూట్ వాచ్ నిర్వహిస్తుండగా ఒక స్కూటీపై తరలిస్తున్న 8 లీటర్ల గుడుంబాను పట్టుకోవడం జరిగిందని, అదేవిధంగా గూడూరు మండలంలోని బొల్లెపెల్లి శివారులో కూడా రూట్‌వాచ్ చేస్తుండగా పల్సర్‌బైక్‌పై రవాణా చేస్తున్న 20 లీటర్ల గుడుంబా దొరికిందని సిఐ తెలిపారు. ఈ రెండు సంఘటనలపై రెండు కేసులు నమోదు చేయడం జరిగిందని, దీనికి బాధ్యులైన మేఘ్యాతండాకు చెందిన లకావత్ రవి, నెక్కొండ మండలం చర్లతండాకు చెందిన గుగులోతు లఖన్‌లను అరెస్టు చేసి వారు ఉపయోగించిన రెండు ద్విచక్రవాహనాలను సీజ్ చేసి ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించడం జరిగిందని సిఐ తెలిపారు. ఈ దాడుల్లో తనతో పాటు హెచ్‌సి బుచ్చయ్య, పిసిలు సుధాకర్, నరేష్, నందకిషోర్, గద్దర్, సాయిరాం, కిషోర్‌లు పాల్గొన్నట్లు సిఐ తెలిపారు. గుడుంబా తయారీకి ఉపయోగించే బెల్లం, పటిక, ఈస్ట్, చక్కరలను రవాణా చేసినా, నిల్వ చేసినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని సిఐ తెలిపార



# ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్టు

*గూడూరు, జనవరి 31, ప్రభాతవార్త*

ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో గూడూరులో నిర్వహించిన మండలస్థాయి టాలెంట్ టెస్టులు మండలంలోని దామరవంచ గురుకుల పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ టాలెంట్ టెస్టుకు మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన 30 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇందులో దామరవంచ గురుకుల విద్యాలయానికి చెందిన వి గణేష్, బి ఉదయకిరణ్‌లు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలవగా పొనుగోడు హైస్కూల్‌కు చెందిన జి వేణుకుమార్ తృతీయ స్థానం సాధించాడు. కాగా నిర్వాహకులు వీరికి షీల్డులు బహూకరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మీఓ రవికుమార్, ఫోరం జిల్లా అధ్యక్షుడు దిడ్డి అనిల్‌కుమార్‌లు మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాల్లో భౌతిక శాస్త్రానికి అధిక ప్రాధాన్యత ఉందని, విద్యార్థులు ఈ సబ్జెక్టుపై పట్టు సాధించడానికి ఇలాంటి టాలెంట్ టెస్టులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో ఫోరం మండల అధ్యక్షుడు మాటేటి శ్రీధర్, హెచ్ఎం సదాశివ, ఫిజికల్‌సైన్స్ ఉపాధ్యాయుడు ధర్మాత్ పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# డిటిఎఫ్ నూతన కార్యవర్గ ఎన్నిక

*గూడూరు, జనవరి 31, ప్రభాతవార్త*

డిటిఎఫ్ గూడూరు మండలశాఖ నూతన కార్యవర్గ ఎన్నికలను శుక్రవారం గూడూరులో నిర్వహించారు. నూతన కార్యవర్గంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా బోడ దూప్‌సింగ్, ఇస్లావత్ చందా, ఉపాధ్యక్షులుగా యాకయ్య, సలీమా, మల్లయ్య, కార్యదర్శులుగా కుమారస్వామి, విజయ, సాయిలు, రమేష్, జిల్లా కౌన్సిలర్లుగా కృష్ణమూర్తి, నిర్మల, హరిశంకర్, శ్రీనివాస్, మల్లయ్య, లక్ష్మయ్య, సభ్యులుగా యాకయ్య, పూల్‌సింగ్, మల్లారెడ్డి, ఆడిట్ కన్వీనర్‌గా చంద్రమౌళిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె కృష్ణమూర్తి ఎన్నికల అధికారిగా, రాష్ట్ర కౌన్సిలర్ హరిశంకర్ పరిశీలకుడిగా వ్యవహరించారు.









# సుఖమయ జీవితానికి నాంది సైన్స్

*కొత్తగూడ జనవరి 31 ప్రభాత వార్త*

మండల స్థాయి భౌతిక రసాయన శాస్త్ర ప్రతిభా పోటీలను శుక్రవారం మండల కేంద్రంలో బాలుర ఆశ్రమ పాఠశాల కనందు నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సైన్స్ అనేది నేడు సౌకర్యవంతంగా జీవించడానికి తోడ్పడుతోందని తెలిపారు. ప్రతి విద్యార్థి సైన్స్ పట్ల విస్తృతంగా అవగాహనా పెంచుకోవాలని సూచించారు. ఉదయం లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు అనేకమైన చర్యలకు కారణం భౌతిక రసాయన శాస్త్రమేనని దీనిని శ్రద్ధగా చదివి విద్యార్థిని విద్యార్థులందరూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం ప్రతిభా పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. దీనిలో పోగుళ్లపల్లి జెడ్ పి ఉన్నత పాఠశాల నుండి ఎస్. అక్షయ్, బి. అశోక్, ఎం. స్నేహితలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. పాల్గొన్నవారికి ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సైన్స్ ఇన్చార్జ్ దూపటి సుధాకర్, పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు సువర్ణపాక సుబ్బారావు, రేగా పాపయ్య, సాంబయ్య, దశరథ్ కుమార్ రామస్వామి, లలిత తదితరులు పాల్గొన్నారు.

# గూడూరులో గద్దర్ జయంతి

*గూడూరు, జనవరి 31, ప్రభాతవార్త*

ప్రజాగాయకుడు దివంగత గద్దర్ 77వ జయంతిని సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం గూడూరులో నిర్వహించారు. ఈమేరకు బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పార్నంది రామయ్య మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర సాధన ఉద్యమంలో గద్దర్ మరుపురాని పాత్ర పోషించి తన పాటల ద్వారా ప్రజలను మేల్కొలిపాడన్నారు. కళాకారుడిగా అంచెలంచెలుగా ఎదుగుతూ వచ్చిన గద్దర్ ప్రజాయుద్ధనౌకగా ప్రజల గుండెల్లో నిలిచిపోయాడన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్‌తో పాటు మోకాళ్ల వెంకన్న, కన్నెబోయిన వెంకన్న, యాదగిరి, చుంచ బాలయ్య, జనార్దన్, శ్రీను పాల్గొన్నారు.



# రవికుమార్‌కు ఎమ్మెల్సీ పరామర్శ

*గూడూరు, జనవరి 31, ప్రభాతవార్త*

రాష్ట్ర వన్యప్రాణి సంరక్షణ మండలి మాజీ సభ్యుడు, బిఆర్ఎస్‌పార్టీ సీనియర్ నాయకుడు బానోతు రవికుమార్‌ను మహబూబాబాద్ ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు శుక్రవారం పరామర్శించారు. మండలంలోని మచ్చర్ల శివారు రేగడితండాకు చెందిన రవికుమార్ తండ్రి బిచ్యానాయక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా స్థానిక బిఆర్ఎస్‌పార్టీ నాయకులతో కలిసి రవీందర్‌రావు శుక్రవారం రవికుమార్ ఇంటికి వెళ్లి ఆయనతో పాటు ఆయన తల్లిని, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, సంపత్‌రావు, దేవేంద్రాచారి తదితరులు ఉన్నారు.



## హెల్మెట్ వల్ల రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలతో బయటపడవచ్చు...

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

హెల్మెట్ అవగాహన బైక్ ర్యాలీలో కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

హెల్మెట్ ధరించడం వల్ల రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు పోకుండా బయట పడొచ్చని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా రవాణా మరియు పోలీసుశాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్మెట్ అవగాహన మోటారు సైకిల్ ర్యాలీలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేలు పాల్గొన్నారు.

ఐడిఓసి కార్యాలయం నుండి గణేష్ చౌక్ మీదుగా డా బిఆర్ అంబేద్కర్ సెంటర్ వరకు కొనసాగిన ర్యాలినీ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ జెండా ఊపి ప్రారంభించగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు హెల్మెట్ ధరించి వాహనాలు నడిపి పలువురిని ఆకర్షించారు.



అనంతరం డా బిఆర్ అంబేద్కర్ సెంటర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ పలువురు డ్రైవర్లకు ఉచిత కళ్లద్దాలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలను కాపాడుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. దేశంలో సగటున 70 శాతం రోడ్డు ప్రమాదాలలో ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించకపడోవడం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారని, ఇది చాలా బాధాకరమని తెలిపారు. ప్రతి ద్విచక్ర వాహన దారులు విధిగా హెల్మెట్ ధరించాలని, ఇతర వాహనాలు నడిపే డ్రైవర్లు సీట్ బెల్ట్ ధరించి వాహనం నడపాలని సూచించారు. రోడ్డు పై ప్రయాణం చేసే సమయంలో ప్రతి ఒక్కరూ ఒక్క సారి తమ కుటుంబ సభ్యులను గుర్తుచేసుకుని వాహనం నడపాలని,

తమతో పాటు ఇతరులకు ఇబ్బందులు కలగకుండా రోడ్డు భద్రతా నియమాలను, ప్రమాణాలను పాటిస్తూ వాహనాలు నడిపి సురక్షితంగా గమ్యం చేరాలని కలెక్టర్ సూచించారు.

జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ జిల్లాలో వాహనదారులకు రోడ్డు భద్రత, హెల్మెట్ ధరించడంపై అవగాహన కల్పించడానికి హెల్మెట్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఎక్కువగా బొగ్గు, ఇసుక లారీలు రవాణా ఎక్కువగా జరుగుతుందని రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు పెద్ద సంఖ్యలో ద్విచక్ర ప్రమాదాల బారినపడి గాయపడి మరణిస్తున్నారని తెలిపారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాలను కాపాడుకోవచ్చు అని తెలిపారు.

ప్రతి రోజు పోలీస్ శాఖ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని, మద్యం సేవించి వాహనం నడుపుతున్న కొంత మందిని జైలుకు పంపిన సంఘటనలు ఉన్నాయన్నారు. వాహన దారులు రోడ్డు పై ప్రయాణించేటప్పుడు ఇతరులకు ఇబ్బందులు కలగకుండా ప్రయాణించాలని తెలిపారు. యువత ఎక్కువగా బైక్ లపై రాష్ డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాల బారిన పడుతూ తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగులుస్తున్నారని అన్నారు. యువత తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న ఆశలను, ఆశయాలను గుర్తు పెట్టుకుని, వేగ నియంత్రణ పాటించాలని ఎస్పీ సూచించారు. అంబేద్కర్ సర్కిల్ లో కళాకారులు హెల్మెట్ దరించాలని అట, పాటలతో అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, రవాణా శాఖ అధికారి మహమ్మద్ సంధాని, అదనపు ఎస్పీ బోనాల కిషన్, డిఎస్పీ సంపత్ రావు, సిఐలు నరేష్ కుమార్, మల్లేష్, ఎస్ఐలు, సింగరేణి , జెన్కో అధికారులు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, బార్ అసోసియేషన్ సభ్యులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రహదారి నియమాలు ఖచ్చితంగా పాటించాలి

వాహనదారులు హెల్మెట్ ధరించాలి

ప్రమాదాల నివారణ హెచ్చరికబోర్డులు ఏర్పాటుచేయాలి

జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

రహదారి భద్రత నియమాలను ప్రతీ ఒక్కరూ ఖచ్చితంగా పాటంచాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. శుక్రవారం జిల్లాసమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏఎస్పీ పండారి చేతన్ నితిన్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా రహదారి భద్రతపై జిల్లాస్థాయి రహదారి భద్రత కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ, ఇతర ప్రధాన రహదారులు కలిసే ప్రాంతాల్లో స్పీడ్‌బ్రేకర్ (వేగ నియంత్రికలు)లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రమాదాలు జరిగేందుకు అవకాశంఉన్న చోట్లలో ప్రమాద హెచ్చరిక సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని, రోడ్డుకు ఇరువైపులా దట్టంగా పెరిగిన మొక్కల కొమ్మలను తొలగించాలని సంబంధిత అధికారులకు సూచించారు. హైదరాబాద్ జాతీయ రహదారి, శామీర్పేట్, ఉడుముల ఆసుపత్రి నుంచి యశ్వంతాపూర్, నెల్లుట్ల బ్రిడ్జి వద్ద, రాఘవపూర్ శివారు నుంచి బస్టాండ్‌వరకు, ఛాగల్ శివారునుంచి బస్టాండ్ వరకు పెండింగ్‌లో ఉన్న రోడ్డుపునరుద్ధరణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. అలాగే జనగామ మున్సిపాలిటీ పరిధిలోని డివైడర్‌ల వద్ద, పెంబర్తి, నిడిగొండ, పాలకుర్తి నియోజకవర్గంలోని వావిలాల, మల్లంపల్లి, ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని కరుణాపురం, చిన్నపెండ్యాల గ్రామాలవద్ద, టోల్‌గేట్ వద్ద ప్రజలు ప్రమాదాలకు గురికాకుండా రెయిలింగ్, సీసీ కెమెరాలు, లైటింగ్‌ను, రేడియం లైటింగ్‌తో హెచ్చరిక బోర్డులను, ప్రమాదసూచిక బోర్డులను, పాదాచారుల క్రాసింగ్ (జీబ్రాలైన్స్)ను ఏర్పాటు చేయాలని, రహదారుల నుంచి నిర్దేశిత దూరం పాటించే విధంగా మద్యం దుకాణాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్, రహదారుల శాఖ అధికారులను ఆదేశించారు.

అదే విధంగా ప్రమాదాలు జరగకుండా ఎన్టీఓల సహకారంతో బ్యారికేడ్‌లను ఏర్పాటు చేయాలని, జిల్లాలో 90శాతం మేర ద్విచక్ర వాహనదారుల ప్రమాదాలు జరుగుతున్నాయని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం (హెల్మెట్) ధరించాలని, పోలీసు, రవాణాశాఖ అధికారులు సంయుక్తంగా పాఠశాలలు, కళాశాలల బస్ చోదకులతో సమావేశాలను నిర్వహించి, అవగాహన కల్పించాలని, అలాగే ప్రత్యేక డ్రైవ్ ద్వారా శిరస్త్రాణంలేని ద్విచక్ర వాహనదారులకు జరిమానాలు విధించాలని, మైనర్‌లు ద్విచక్ర వాహనం నడిపితేవారి తల్లిదండ్రులపై కేసులు నమోదవుతాయని స్పష్టం చేశారు. రహదారి భద్రతా ప్రమాణాలను ప్రతిఒక్కరూ ఖచ్చితంగా పాటించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా రవాణా అధికారి జీవి. శ్రీనివాస్‌గౌడ్, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఘనపూర్ (స్టేషన్) ఏసీపీ భీంశర్మ, ఇతర సంబంధిత జిల్లా అధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత జిల్లాగా ములుగును తీర్చిదిద్దాలి..

సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పించాలి..

మావోయిస్టు కార్యకలాపాలపై నిఘా పెట్టాలి...

ఏళ్లవేళల ప్రజలకు అందుబాటులో ఉండాలి...

హోంగార్డ్స్ ఆర్గనైజేషన్ అడిషినల్ డీజీపీ స్వాతి లాక్రా..

**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త,**



వార్షిక తనీఖీల్లో భాగంగా ములుగు జిల్లా పోలీస్ తనీఖీకై ఈ రోజు ఉదయం ఆర్ అండ్ బి అతిథి గృహనికి చేరుకున్న అడిషినల్ డీజీపీ కి ములుగు జిల్లా ఎస్పీ డా. శబరీష్.పి ఐపిఎస్ పుష్పాగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సాయుధ పోలీసులు గౌరవవందనం చేసారు. ఈ తనీఖీలో భాగంగా ఆర్ అండ్ బి అతిథి గృహంలో ములుగు జిల్లాకు చెందిన పోలీస్ అధికారులతో సమావేశమయిన అడిషినల్ డీజీపీ కి ముందుగా ములుగు జిల్లా విభాగం పనితీరును, శాంతి భద్రత నియంత్రణలో భాగంగా తీసుకుంటున్న ముందస్తు చర్యలపై జిల్లా ఎస్పీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీజీపీ మాట్లాడుతూ నేరనియంత్రణలో ములుగు జిల్లా పోలీస్ చేస్తున్న కృషిని, శాంతి భద్రతల్లో తీసుకుంటున్న రక్షణ చర్య లను, లోక్ అదాలత్ ద్వారా కేసుల సత్వర పరిష్కారానికి చేస్తున్న కృషిని ప్రశంసించారు. ములుగు జిల్లాలోని ప్రజలకు సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పించాలని, యువత డ్రగ్స్ కి బానిసలు కాకుండా చర్యలు తీసుకోవాలని డ్రగ్స్ రహిత జిల్లాగా ములుగును మార్చాలని, గ్రామీణ యువత నిషేధిత మావోయిస్టు భావజాలానికి లోను కాకుండా ఉద్యోగ అవకాశాలు కల్పించాలి అని, మావోయిస్టు కార్యకర్తలపై అనునిత్యం నిఘా ఉంచాలని, ములుగును మావోయిస్టు రహిత జిల్లాగా మార్చాలని ఆర్గనైజేషన్ మరియు హోంగార్డ్స్ అడిషినల్ డీజీపీ స్వాతి లక్రా అధికారులకు సూచించారు. అలాగే మహిళలకు సంబంధించి ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాల్సి వుంటుందని, మహిళ రక్షణకై ఏర్పాటుయిన షీ టీం పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, షీ టీంలో ఇచ్చే ఫిర్యాదుల విషయం అధికారులు సున్నితంగా వ్యవహరించాల్సి వుంటుందని, బాధితులకు న్యాయం కల్పించడంతో పాటు నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, డయల్ 100 నుండి వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకోవాలని, సైబర్ నేరాలకు సంబంధించి వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు తప్పక కేసు నమోదు చేయాలని, కోర్టుల్లో ట్రయల్స్ లో ఉన్న కేసులను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, ప్రధానంగా విద్యార్థుల్లో ట్రాఫిక్, మత్తుపదార్థాలు, సైబర్ నేరాలు, ర్యాగింగ్‌లపై అవగాహన కల్పించేందుకు ప్రతి కళాశాలలో సేఫ్టీ వుమెన్, యాంటీ డ్రగ్స్, ట్రాఫిక్ సేఫ్టీ, ర్యాగింగ్ కు లోను కాకుండా యాంటీ ర్యాగింగ్ కమిటీల క్లబ్స్ ను ప్రతి పీఎస్ పరిధిలో ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని, వీటీపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, బాలకార్మికుల వ్యవస్థ నిర్మూలనకోసం నిరంతరం తనీఖీలు కొనసాగించాలని అడిషినల్ డీజీపీ తెలిపారు. అనంతరం జాకారంలోని డిటిసి సెంటర్ ను, ఏఆర్ హెడ్ క్వార్టర్స్ లోని డాగ్ స్క్వాడ్, ప్రస్తుత డిపిఓ భవనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమములో ములుగు జిల్లా ఓఎస్డి గీతే మహేష్ బాబా సాహెబ్ ఐపీఎస్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ సదానందం, ఏటూరునాగారం ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ ఐపీఎస్, ములుగు డి.ఎస్.పి రవీందర్ తో పాటు ఇన్స్‌పెక్టర్లు, ఆర్.ఐ లు ఎస్సైలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## కాకతీయ యూనివర్సిటీలో ఉషస్ నాయక్ డాక్టరేట్

**నర్సంపేట, జనవరి 31, ప్రభాతవార్త**



వరంగల్ జిల్లా నర్సంపేట మండలం గార్లగడ్డ తండాలో భూక్య హున్య శాంతమ్మలకు కుమారుడు ఉషస్ నాయక్‌కాకతీయ యూనివర్సిటీ చరిత్ర విభాగంలో డాక్టరేట్ ప్రకటించినట్లు యూనివర్సిటీ అధికారులు పేర్కొన్నారు. నిజాం కాలంలో గిరిజనుల జీవన విధానం, నిజాం ప్రకటించిన సంక్షేమ పథకాలపై పరిశోధన గ్రంథాన్ని సమర్పించడం జరిగింది. తన పరిశోధనలో భాగంగా జాతీయ స్థాయి ఫెలోషిప్ కూడా అర్హత సాధించారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను అభినందించారు.

## సీఎంఆర్ ధాన్యం నిల్వకు ఆరెపల్లి గోదాం.

**శాయంపేట, జనవరి 31, ప్రభాతవార్త :**

సీఎంఆర్ ధాన్యం నిల్వకు మండలం లోని ఆరెపల్లి గోదాంను వినియోగిస్తున్నామని ఆ జిల్లా సివిల్ సప్లై మేనేజర్ రాములు వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ



చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి గోదాంలో నిల్వను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం డీఎం రాములు మాట్లాడుతూ భూపాలపల్లిలో గోదాంలు అందుబాటులో లేనందున 5000 ఎంటీస్ల సామర్థ్యం గల ఆరెపల్లి గోదాంలో సీఎంఆర్ ధాన్యాన్ని నిల్వ చేయడం జరుగుతుందని వెల్లడించారు.జిల్లాకు ఇక్కడినుండే సన్నబియ్యం పంపిణీ కాబోతున్నాయని తెలిపారు. అలాగే కమీషనర్ ఆదేశానుసారం ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపెల్లి బుజ్జన్న, సెక్రటిరీ జీవన్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు పరకాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మచ్చ సుమన్ పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాల అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

### నూతన అధ్యక్షుడిగా చారి

**పరకాల, జనవరి 31, (ప్రభాత వార్త )**



పరకాల పట్టణ ద్విచక్ర వాహన అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నికలు శుక్రవారం పరకాల పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం ఆవరణలో నిర్వహించగా అసోసియేషన్ అధ్యక్షులుగా చారి ద్విచక్ర వాహన మెకానిక్ యజమాని రమణాచారి ఏకగ్రీవంగా ఎన్నుకోగా ఉపాధ్యక్షులుగా పర్నం నిరంజన్, కోశాధికారిగా వేమునూరి వేణు, కార్యదర్శిగా వీర్ల శ్రీమాన్, ముఖ్య సలహాదారులుగా గోవిందు మనోహర్, వెలకంటి వెంకన్న, మేకల రమేష్ పలువురు సభ్యులతో పరకాల టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగినట్లు తెలిపారు.

## 50 లీటర్ల నాటు సారా పట్టివేత.

### ఇద్దరు మహిళలు అరెస్ట్.

### ఎస్సై జక్కుల పరమేష్.

**శాయంపేట, జనవరి 31, ప్రభాతవార్త:**

ప్రభుత్వ నిషేధిత నాటు సారను రవాణా చేస్తున్న ఇద్దరు మహిళలు,50 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై జక్కుల పరమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పోలీస్ సిబ్బంది జోగంపల్లి గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా కొప్పుల గ్రామంలోని ఇందిరా గాంధీ విగ్రహం సమీప ప్రాంతంకు చేరుకోగానే ఇద్దరు మహిళలు అనుమానాస్పదంగా చేతిలో యూరియా సంచులతో ఉన్నారు. వారిని విచారించి సంచుల్లో ఉన్న 50 లీటర్ల గుడుంబాను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పరమేష్ తెలిపారు. వెంటనే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది హెచ్ సి లక్ష్మణ్ ,శ్రీనివాస్ ఉన్నారు.



## జాతీయ క్రీడలకు లాల్ బహుదూర్ కళాశాల విద్యార్థి ఎంపిక

**ప్రభాతవార్త సుబేదారి:**

ఉత్తరాఖండ్ రాష్ట్రంలో జరిగే 38వ జాతీయ క్రీడలకు లాల్ బహుదూర్



కళాశాలలో సిఇసి ప్రథమ సంవత్సరం ఇంగ్లీష్ మీడియం చదువుతున్న ధనుర్కర్ శాలిని ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ డిహెచ్ రావు తెలిపారు. ఈ పోటీలు ఫిబ్రవరి 7 నుంచి 12వ తేదీ వరకు కొనసాగుతాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున నెట్ బాల్ క్రీడలో ప్రాతినిధ్యం వహిస్తుంది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే జాతీయ క్రీడలలో శాలిని ఎంపిక కావడం పట్ల కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ భాగ్య నారాయణ, సెక్రటరీ కం కరస్పాండెంట్ వినయ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే రాజేందర్ రెడ్డి, ఇంటర్మీడియట్ కోఆర్డినేటర్ కెప్టెన్ డాక్టర్ ఎం సదానందం, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి ప్రభాకర్, గేమ్స్ కమిటీ సభ్యులు ఏ రాఘవేందర్ రెడ్డి, వి మధుకర్ రావు, కొత్తపల్లి సుధాకర్, సుచిత్ర, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

## పదవి విరమణ పొందిన ఆర్టిసి ఉద్యోగికీ ఘన సన్మానం

**పరకాల జనవరి 31 (ప్రభాత వార్త )**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పరకాల ఆర్టీసీ డ్రైవర్ గా విధులు నిర్వహించిన జంగిలి రాజేశ్వరరావు శుక్రవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా జంగిలి రాజేశ్వరరావు ఆయన సతీమణి



అనిత ను పరకాల ఆర్టిసి డిఎం రవి చందర్ ఆధ్వర్యంలో బిజెపి మహిళా మోర్చా జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఆర్ పి సంగీత ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజేశ్వరరావు సుదీర్ఘ కాలం పాటు ఆర్టీసీకి అద్భుతమైన సేవలందించారని కొనియాడారు. ఆర్టీసీలో ఉంటూ ప్రజలకు మెరుగైన సేవలను అందించడం ఆర్టిసి ఉద్దేశం అన్నారు.దానికి తగ్గట్టు ప్రతి డ్రైవర్,కండక్టర్ సమయానుసారం బస్సులను ఎలాంటి ఇబ్బందులు ప్రయాణికుల కలగకుండా రాకపోకలు సాగించుకుంటూ కుటుంబానికి దూరం ఉంటూ సేవలు చేయడం అభినందన మన్నారు. ఇప్పటివరకు రాజేశ్వరరావు ఎక్కడ వీధులు నిర్వహించిన అంకితభావం పట్టుదల ఉన్నతాధికారుల ఆదేశాలను కచ్చితంగా పాటిస్తూ వీధులు నిర్వహించారాన్నారు.ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమన్నారు. ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి డ్రైవర్లు, కండక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో యువత బలమైనశక్తిగా ఎదగాలి

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 31 ప్రభాతవార్త :**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఖేలో భారత్ క్రీడత్సోవంలో భాగంగా శుక్రవారం కేయూలో నిర్వహించిన క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌కు కేయూ ఈసీ మెంబర్ ప్రొఫెసర్ బొద్దిరెడ్డి రమారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మ్యాచ్‌ను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేశంలోని యువత బలమైనశక్తిగా ఎదగాలని కోరారు. స్వామి వివేకానంద చెప్పినట్టు ఇనుప కండరాలు, ఉక్కు నరాలు కలిగిన యువకులు మైదానంలో మాత్రమే నిర్మాణం అవుతారని ఆ దిశగా సెల్ ఫోన్ చోడో మైదానం చలో అనే నినాదంతో మైదానం బాటా పట్టించిన ఎబివిపికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాచర్ల రాంబాబు,నిమ్మల రాజేష్, గట్టు ప్రశాంత్, సాయి కుమార్, పూజ, సాయి ప్రియ, ఎలేంద్ర,అంబాల కిరణ్, చట్ల సతీష్, డాక్టర్ ఆగపాటి రాజ్ కుమార్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.



## అలుపెరుగని పోరాట యోధుడు మందకృష్ణ మాదిగ

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకుశంకర్

**పరకాల జనవరి 31 (ప్రభాత వార్త )**

మాదిగల ఉనికి చాటేందుకు అలుపెరుగని పోరాటాలు మందకృష్ణ మాదిగ ఎన్నో చేశారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏక శంకర్ అన్నారు. మాదిగల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ



మాదిగ కు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు దక్కడంతో శుక్రవారం పరకాల పట్టణంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏకు శంకర్ మాట్లాడుతూ.. గత మూడు దశాబ్దాలుగా మాదిగల ఉనికి కోసం ఎన్నో ఉద్యమాలు చేశారని పేర్కొన్నారు. అలాంటి మందకృష్ణ మాదిగ కు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుకు ఎంపిక చేసినట్లు ప్రకటించడం ఎంతో సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు కోకిల రవి, డప్పు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు రామంచ రాజేందర్, కళాకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇనుముల కృష్ణ మాదిగ, కళాకారుల సంఘం కొయ్యడ విష్ణు , డప్పు కళాకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మడికొండసంపత్ , మాజీ కౌన్సిలర్ ఏకు సుధీర్ బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మడికొండ ప్రమోద్ ,చిలువేరు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## హలో ముదిరాజ్ (బీసీ) చేలో వరంగల్ బీసీ రాజ్యాధికారం మే ధ్యేయం

**రాయపర్తి ప్రభాతవార్త జనవరి 31:**

బీసీల రాజ్యాధికారం కోసం ఉద్యమించాలని ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ ముద్రబోయిన వెంకటేశ్వర్లు కోరారు.శుక్రవారం మండల కేంద్రంలో అలో బీసీ చలో వరంగల్ వాల్ పోస్టర్స్ ను ఏం సి మాజీ వైస్ చైర్మన్ ముద్ర బోయినవెంకటేశ్వర్లు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ లు 60 శాతం ఉన్న బీసీ జనాభ 130 కులాలకు ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ వల్ల బీసీ కులాలకు బీసీ విద్యార్థులకు నిరుద్యోగుల పొట్ట కొట్టి అన్యాయం చేస్తున్నారని తక్షణమే ఈడబ్ల్యూఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 2న వరంగల్ లో జరిగే ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ గ్రౌండ్ లో నిర్వహించే బీసీ గర్జనకు విజయవంతం చేయాలని బీసీ కులాలు ఏకమై బిసి రాజ్యాధికారం కోసం పోరాటం చేయాలన్నారు. బీసీ రాజ్యాధికార లక్ష్యమే బీసీల రాజ్యాధికారం కోసం పోరాటం చేస్తున్నామని రాబోయే రోజులలో బీసీ రాజకీయ పార్టీ స్థాపించబోతున్నట్లు తెలిపారు.బీసీల ఓటు బీసీ పార్టీకే వేసుకొని రాజ్యాధికారం సాధించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు నరసింహులు, రమేష్, కనుకుంట్ల యాకయ్య, సోడపుఉప్పలయ్య, బాధ రవి, యాకయ్య, చెవు యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఫిబ్రవరి 2న హనుమకొండ ఆర్ట్స్ కాలేజీలో జరిగే బీసీ యుద్ధ బేరి బహిరంగ సభను విజయవంతం చేయండి

**ఈ సభ ఆరంభం మాత్రమేకామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలి**

**మాజీ కూడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్**

*జనవరి 31, ప్రభాతవార్త బాలసముద్రం :*

బీసీలకు 42శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థలలో మొదలు పెట్టి ఎమ్మెల్యే సీట్ల దాకా... 6 శాతం ఉన్న మీకు 10శాతం రిజర్వేన్లు ఎందుకు? ఈడబ్ల్యూఎస్ రిజర్వ్ షన్లను వెంటనే రద్దు చేయాలి అని మాజీ కూడా చైర్మన్ బీసీ వరంగల్ జేఏసీ చైర్మన్ వరంగల్ ఖమ్మం నల్గొండ నియోజకవర్గ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి సంఘం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్ పిలుపునిచ్చారు ఫిబ్రవరి 2న వరంగల్ ఆర్ట్స్ కాలేజీలో ఆరంభం కానున్న యుద్ధభేరి సభ... హైదరాబాద్ జింకాన గ్రౌండ్ లో విజయ భేరిగా మారనుంది అని అన్నారు. ఫిబ్రవరి 2న హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానం నిర్వహించే బీసీ రాజకీయ యుద్ధబేరి సభకు లక్షలాదిగా బీసీలు తరలి వచ్చి విజయవంతం చేయాలని, మాజీ కుడా చైర్మన్, బీసీ వరంగల్ జేఏసీ చైర్మన్, వరంగల్ ,ఖమ్మం ,నల్గొండ నియోజక వర్గ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానంలో బహిరంగ సభ ఏర్పాట్లును బీసీ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం సుందర్ రాజ్ యాదవ్ విలేకరుల తో మాట్లాడుతూ... గత 77 సంవత్సరాలుగా ఎస్సీ, ఎస్టీ,బీసీలపై వివక్ష కొనసాగుతుందని..ఇక వారి అటలు సాగవనే పరిస్థితికి బీసీలు చేరుకున్నారన్నారు. ఈ సభ ఆంరంభం మాత్రమేనని..హన్మకొండ రేపు నిర్వహించే రాజకీయ యుద్ధబేరి సభ...విజయ భేరి సభగా మారబోతుందన్నారు. రానున్న రోజుల్లో బీసీల ఐక్యతతో తమ సత్తా ఎంటో చూపిస్తామన్నారు. కొన్ని దశాబద్దాలుగా మాతో ఓట్లు వేయించుకుంటూ మీరు గద్దె మీద కూర్చుంటున్నారని..బీసీల మంతా ఐక్యమయ్యాయమని...ఇక నుంచి ఓట్లు మావే..సీట్లూ మావే అన్నారు. గత ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థలలో మొదలు పెట్టి, ఎమ్మెల్యే, ఎంపీ సీట్లలో సైతం 50శాతం సీట్లు కేటాయించాలన్నారు. లేకపోతే బీసీలంతా ఏకమైతే మీ పార్టీలకు పుట్టగతులుండవని హెచ్చరించారు. మీరు 6.2శాతం ఉన్న మీకు 10శాతం రిజర్వేషన్లు ఎందుకని ప్రశ్నించారు. మీరు వెంటనే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను రద్దు చేయాలని. లేకపోతే ఎస్సీ, ఎస్టీ, బీసీల ఆగ్రహానికి గురికకతప్పదని హెచ్చరించారు. బీసీలను తమ బానిసలుగా...సేవకులుగానే చూశారే తప్పా లీడర్లుగా గుర్తించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇగ మీ ఆటలు సాగవు..మొన్నటి వరకు ఓ లెక్క ఇగ ఇప్పటి నుంచి మరోలెక్క ఉంటుందన్నారు. రేపటి భారీ బహిరంగ సభతో బీసీల సత్తా ఎంటో చూస్తారని..గతంలో బీసీలు ఊసిరికాయ మూటలు ..ఐక్యం కారనే బావనలో ఉన్నారని...కాని మీ లెక్కలు తప్పాయన్నారు. బీసీలలో వేరువేరు కులాలు ఉన్నప్పటికీ ప్రస్తుతం బీసీలంతా ఒకే కులంగా ..అది బీసీ కులంగా ఒక్కతాటిపైకి వచ్చామన్నారు. మేం లక్ష మందితో సభ జరపాలనుకున్నాం...కానీ ఆ సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉందన్నారు. దీనికి అనుగుణంగా పోలీసు అధికారులు సహాయ సహకారాలు అందించాలని కోరారు. వరంగల్ లో ఆరంభమైన సభ జింకాన గ్రౌండ్ లో విజయభేరి సభగా ముగుస్తుందన్నారు. ఈ సభతో రాష్టంలో బీసీ విప్లవం రాబోతుందని తెలిపారు. బీసీ రాజకీయ యుద్ధ బేరి సభకు ముఖ్య అథితులుగా డీఎంకే పార్టీ ఎంపీ విల్సన్, ఆర్జేడీ పార్టీ ఎంపీ మిస్సా యాదవ్, ఎస్పీ పార్టీ ఎంపీ దర్మేంద్ర యాదవ్, ఎమ్మెల్సీలు బండా ప్రకాష్, మదుసూధనాచారి, బస్వరాజు సారయ్య, తీన్మార్ మల్లన్న , సినీ యాక్టర్ సుమన్ గౌడ్ పలువురుబీసీ నాయకులు హాజరుకా బోతున్నారన్నారు. ఎమ్మెల్సీగా నన్ను ఆశీర్వదించండి ఉపాధ్యాయుల సమస్యలు తెలిసినవాడిగా మండిలిలో ప్రశ్నిస్తా.. ఖమ్మం-నల్గొండ-వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీగా ఇండిపెండెంట్ గా మీ ముందుకు వస్తున్నా..ఆశీర్వదించాలని సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. గత 32 సంవత్సరాలుగా విద్యా వ్యసస్థలో ఉన్న తనకు ఉపాధ్యాయుల సమస్యలు తెలుసున్నారు. అటు ప్రభుత్వ విద్యా వ్యవస్థ, ఇటు ప్రైవేట్ విద్యావ్యవస్థపై అవగాహన ఉన్న వ్యక్తిగా మండలిలో ఉపాధ్యాయుల సమస్యలపై గళమెత్తుతానన్నారు. ముదిరాజు రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పల్లబోయిన అశోక్ మాట్లాడుతూ.. రాజకీయ యుద్ధభేరి సభకు వరంగల్ జిల్లా గ్రామాల నుండి స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. ఈ సభ తర్వత తెలంగాణలో రాజకీయ మార్పులు రాబోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పలు కుల సంఘ నాయకులు తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం రాష్ట్ర నాయకులు బోనగాని యదగిరి గౌడ్ ,గిరబోయిన రాజయ్య,వేణుగౌడ్,పులి రజనికాంత్ ముదిరాజు,బుట్టి శ్యాం యాదవ్ ,మల్లేషం.నరేష్ గౌడ్,నరేందర్, శ్రీనివాస్ ,అరుణ,ఓదేలు, సోమయ్య,కనకరాజు,సురెందర్ ,శివ శంకర్ ,రాజగోపాల్,రాజమహ్మద్, కందికోండ వేణుగోపాల్ , కుమారస్వామి, తదితరులు పాల్గోన్నారు.



## బి.సి సైకిల్ యాత్రకు సంఘీభావం

**ఐక్య ఉద్యమాలతోనే అధికారం సుసాధ్యం**

**బి.సి ఇంటలెక్చువల్ ఫోరం వరంగల్ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ కొంగ వీరస్వామి**

**ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్**

*జనవరి 31, ప్రభాతవార్త బాలసముద్రం :*

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్ల సాధనతో పాటు కామారెడ్డి డిక్లరేషన్ అమలు డిమాండ్ చేస్తూ గత 13 రోజులుగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొనసాగుతున్న బి.సి ఆజాధి సైకిల్ యాత్రకు వివిధ బి.సి సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. జనవరి 19 న జనగామ జిల్లా ఖిలాశపూర్ లో ప్రారంభమైన బి.సి సైకిల్ యాత్ర నేడు శుక్రవారం హనుమకొండ జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్ కు చేరుకున్న సందర్భంగా బి.సి ఇంటలెక్చువల్ ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ కొంగ వీరస్వామి, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ లు సంఘీభావం తెలిపి మాట్లాడారు. బి.సి ఉద్యమకారులు బత్తుల సిద్దేశ్వర్లు, చాపర్తి కుమార్ ల బృందం చేస్తున్న సైకిల్ యాత్ర చాలా గొప్పదని, చట్టసభల్లో బి.సి రిజర్వేషన్ల కోసం గత పార్లమెంటు ఎన్నికల ముందు 400 కిలోమీటర్ల పాదయాత్ర చేసిన వీరు స్థానిక సంస్థల్లో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లు కోసం ఆమరణ నిరహార దీక్ష చేసినారని, బి.సి. ఉద్యమానికి ఊపిరిలాగ నిలుస్తున్న నాయకులకు మనం మద్దతుగా నిలవాల్సిన బాధ్యత వుందని అన్నారు. బి.సి ల సమస్య దేశ వ్యాప్త సమస్యని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం ఐక్య ఉద్యమాలు చేస్తూనే దేశ వ్యాప్తంగా జన గణనలో కుల గణన కోసం పోరు చేయాలని పిలుపునిచ్చారు. సైకిల్ యాత్రకు సారథ్యం వహిస్తున్న బత్తుల సిద్ధేశ్వర్లు, ఛాపర్తి కుమార్ గాడ్గే మాట్లాడుతూ పల్లెను గెలిచి ఢిల్లీ మెడలు వంచాలని, స్థానిక సంస్థల్లో బి.సి లు ఎక్కువ సీట్లు గెలిచేందుకు హనుమకొండ జిల్లా కేంద్రంలో ఫిబ్రవరి 2 న జరుగు బి.సి రాజకీయ యుద్ధ బేరిలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బి.సి ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర సహాయ కార్యదర్శి డాక్టర్ కూరపాటి రమేష్ మాట్లాడుతూ బి.సి లవి కాని ఎన్నో పోరాటాల్లో బి.సి లు ప్రాణ త్యాగాలు చేశారని, బి.సి ల కోసం బి.సి లు ఉద్యమం చేయాల్సిన సమయం వచ్చిందని అన్నారు. సబ్బండ వర్గాల ఐక్యంగా ముందుకు సాగితే మన వాటా మనం సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కర్పూరి ఠాకూర్ ఫౌండేషన్ నాయకులు గొల్లపల్లి వీరస్వామి, పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అద్యక్షులు డాక్టర్ చంద మల్లయ్య, వివిధ సంఘాల నాయకులు సిలువేరు శంకర్, దిడ్డి ధనలక్ష్మి, తాటికొండ సద్గుణ, కొంగ నరహరి, నవ్య, సతీష్, శోభారాణి గౌడ్, కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## మ్యాథమెటిక్స్ విభాగంలో చంద్రశేఖర్ కు డాక్టర్‌రేట్

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 31 ప్రభాతవార్త :*



చైతన్య డీమ్డ్ టు బి యూనివర్సిటీ మ్యాథమెటిక్స్ విభాగంలో సిహెచ్.సోమశేఖర్‌కు యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ సోమశేఖర్ "ఏ స్టడీ ఆఫ్ సమ్ మ్యాథమెటికల్ మోడల్స్ ఇన్ మల్టీ ఎకో లాజికల్ సిస్టమ్స్" అనే అంశాన్ని ఆచార్య బి.హరిప్రసాద్ పర్యవేక్షణలో పూర్తిచేశారు. డాక్టర్ చంద్రశేఖర్ కు రంగారెడ్డి జిల్లా చైతన్య డీమ్డ్ టు బి యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ సిహెచ్.పురుషోత్తంరెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ రవీందర్‌రెడ్డి అభినందనలు తెలిపారు.

## ఫిబ్రవరి 2న బీసీ గర్జనను విజయవంతం చేయండి.

**తీన్మార్ మల్లన్న టీం అధ్యక్షులు తీన్మార్ జై**

*శాయంపేట,జనవరి 31, ప్రభాతవార్త:*

ఫిబ్రవరి 2న వరంగల్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో బీసీ గర్జనను విజయవంతం చేయాలని శాయంపేట మండల తీన్మార్ మల్లన్న టీం అధ్యక్షులు జై పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



మండలంలో ఉన్న బీసీ కులాలు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు వెంటనే రద్దు చేయాలని, బీసీలకు కులగనన ప్రకారం రిజర్వేషన్ పార్లమెంటులో కల్పించాలని కోరారు. ఎలక్షన్లో బీసీలు స్థానిక సంస్థల ఎలక్షన్లో కులగనన రిజర్వేషన్ల ప్రకారమే రిజర్వేషన్ అమలయ్యాక స్థానిక ఎలక్షన్లో పెట్టాలని, బీసీలు రాజ్యాధికారానికి ఎదగాలని బీసీలు అందరూ వచ్చి పోరాటం చేసి బీసీ సంఘాలు బీసీ కులాలు రాజకీయ పార్టీ లలో ఉన్న బీసీ నాయకులందరూ ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు ఏకమై బీసీ రాజ్యాధికారానికి పోరాటం చేసి రాజ్యాధికారాన్ని సాధించుకోవాలని కోరారు. తీన్మార్ మల్లన్న పోరాటంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని నాయకులకి పిలుపునిచ్చారు. పాల్గొన్న నాయకులు బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర వ్యవస్థాపక నాయకుడు తెలంగాణ కొరయ్య బీసీ రాజ్యాధికార సమితి మండల అధ్యక్షుడు ఉప్పు నర్సయ్య, అడుప ప్రభాకర్, అధికార ప్రతినిధి మాడిశెట్టి చిరంజీవి,నాగల గాని వీరన్న,చింతల రవిపాల్, వంగల పరమేష్, రంగు మహేందర్, వల్లబోయిన సారయ్య , వలపదాసు రాము, కందగట్ల పరమేష్, బాసని సాంబమూర్తి, తొగరు రాజమోళి , కందగట్ల పరమాత్మ చేనేత సంఘ అధ్యక్షుడు, మండల యూత్ అధ్యక్షుడు విద్యార్థి స్టూడెంట్ రాకేష్ చేరాల, కోమటి రాజశేఖర్, గట్టు ఒదేలు , వడ్డేపల్లి మహేందర్, పల్లెబోయిన సదయ్య పాల్గొన్నారు

## గిరిజనులకు శిక్షణ శిబిరాలు ...

**వరంగల్ ఉమ్మడి జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ గుగులోతు రవీందర్ నాయక్**

*ప్రభాత సుబేదారి:...*

గిరిజన హక్కుల పై అవగాహన కల్పించడానికి ఫిబ్రవరి మూడో వారంలో వరంగల్ ఉమ్మడి జిల్లాలోని గిరిజనలకు శిక్షణ శిబి టాప్రాలు ఏర్పాటు చేయనున్నట్లు వరంగల్ ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ చైర్మన్ గుగులోతు రవీందర్ నాయక్ శుక్రవారం తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రతి నియోజకవర్గానికి ఎమ్మెల్యే చే సిఫార్సు చేసిన 30 మంది గిరిజన అభ్యర్థులను ఎంపిక చేసి రాష్ట్రానికి, ఎఐసిసికి పంపనున్నట్లు రవీందర్ నాయక్ తెలిపారు.త్వరలో శిక్షణ శిబిరాలు జరిగే ప్రాంతాన్ని ప్రకటిస్తామని వెల్లడించారు. శిక్షణ శిబిరాలకు ముఖ్య అతిథులుగా అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనార్టీ చైర్మన్ కొప్పుల రాజు, సిడబ్ల్యూసి మెంబెర్ సచిన్ ఫైలట్, మీనాక్షి, రాహుల్ బాల్,ఏఐసిసి ఎస్టీ సెల్ చైర్మన్, టీపిసీసీ ఎస్టీ సెల్ చైర్మన్, ట్రైకార్ చైర్మన్ తేజావాత్ బెల్లయ్య నాయక్ రవీందర్ నాయక్ తెలిపారు.



## మెగా ఉచిత వైద్య శిబిరం

**ఫిబ్రవరి 2వ తేదీన నక్కలపెల్లిలో ప్రత్యేక క్యాంపు**

**వరంగల్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ**

**ఐ ఎం ఎ ప్రధాన కార్యదర్శి డా అజిత్ మహమ్మద్ వెల్లడి**

*వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త*

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2వ తేదీన ఖిల వరంగల్ మండలం నక్కల పెల్లి గ్రామంలోని బొడ్రాయి వద్ద మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఐఎంఏ వరంగల్ శాఖ ప్రధాన కార్యదర్శి డా అజిత్ మహమ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు కొనసాగే మెగా ఉచిత వైద్య శిబిరంలో జనరల్ మెడిసిన్ ,నరముల వైద్యులు, ఎముకల వైద్యులు, కంటి, చెవి ముక్కు గొంతు (ఈఎన్టీ), స్త్రీల వైద్య నిపుణులు, చిన్న పిల్లల వైద్యులు, పాల్గొంటారు. బిపి,షుగరు, ఎముకల సాంద్రత పరీక్ష తో పాటు అవసరం ఉన్నవారికి ఈసీజీ పరీక్షలు పూర్తి ఉచితంగా చేయడంతో పాటు, ఔషధాలను కూడా ఉచితంగా అందజేస్తారు. ఈ అవకాశాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఐజేయు డైరీ ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

*జనవరి 31, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :*

వరంగల్ జిల్లా నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టీయూడబ్ల్యూజే ( ఐజేయు) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోదాటి



గోపాలకృష్ణ అధ్యక్షతన జిల్లా అధ్యక్షులు రామచందర్ చేతుల మీదుగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షులు జన్నుస్వామి, కార్యవర్గ సభ్యులు బొమ్మగాని సతీష్, మరియు జిల్లా నాయకులు పెరుమాండ్ల మధుసూదన్, కలికోట శ్రీధర్, కందుల శ్రీధర్, ఎండి బాబర్, నిమ్మకాయల నరేష్ ,తరాల రవితేజ, కుక్కమూడి గణేష్ ,సత్యనారాయణ, మోహన్,కిరణ్,జగదీష్,అమరేందర్, స్వామి,ప్రశాంత్,ప్రసాద్ రెడ్డి, రమేష్ ,రాజు హరిప్రసాద్, చంద్ పాషా,శ్రీనివాస్,సోమేశ్వర్,మోహన్ , వికాస్,జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

## PRTU తెలంగాణ హన్మకొండ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా కొలెపాక సంగీత నియామకం!

*ప్రభాతవార్త, హనుమకొండ ( విద్యా విభాగం) జనవరి31:*

ప్రస్తుత వరంగల్ జిల్లా అధ్యక్షురాలుగా పనిచేస్తున్న కొలెపాక సంగీత గారు ఇటీవల జరిగిన స్పౌజ్ బదిలీలలో భాగంగా హనుమకొండ జిల్లాకు రావడం జరిగింది. సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి గారు వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నందున సంగం బలోపేతం మరియు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో మరింతగా ముందుకు వెళ్లడం కోసం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ గార్లపాటి ఉమాకర్ రెడ్డి గారి అనుమతితో ఇట్టి నియామకం జరిగింది. వరంగల్ జిల్లాకు పూర్తిస్థాయి అధ్యక్షులు ఎంపిక జరిగేంతవరకు శ్రీమతి కొలెపాక సంగీత గారు వరంగల్ జిల్లా అధ్యక్షురాలిగా అదనపు బాధ్యతతో పాటు,



హనుమకొండ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా రెండు పదవులను నిర్వహిస్తారు. ప్రస్తుత హనుమకొండ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు జిల్లా కార్యవర్గం ఇట్టి విషయాన్ని గమనించి, హనుమకొండ జిల్లాలో జరిగే ఎమ్మెల్సీ క్యాంపెయినింగ్ మరియు ప్రచారంలో కొలెపాక సంగీత గారికి పూర్తి సమాచారాన్ని,సహకారాన్ని అందిస్తూ గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి గారి గెలుపు కోసం సమిష్టిగా పనిచేయాలని కోరారు.

## ప్రవీణ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**ట్నెగ సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షులు మరుపట్ల మల్లయ్య**

*ఐనవోలు,ప్రభాతవార్త*

నల్గొండ జిల్లా మిర్యాలగూడ తా సిల్దార్ కార్యాలయంలో జూనియర్ సహాయకునిగా విధులు నిర్వహి స్తున్న ప్రవీణ్ కుమార్ పై మండల స్థాయి అధికారులు ఉదయం నుం డి రాత్రి వరకు గ్రామాల్లో సర్వే చే యాలని హుకుం జారీ చేయడంతో




మానసికంగా ఒత్తిడికి లోనై ఆత్మ హత్యకు పాల్పడ్డాడని అందుకు కారకులైన వారిపై చర్యలు తీసుకొ ని ప్రవీణ్ ప్రవీణ్ కుటుంబాన్ని ఆదు కోవాలని తెలంగాణ రెవెన్యూ ఎం ప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసియే షన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు మరుపట్ల మల్ల య్య శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు, రైతు భరోసా పథకం అమలులో భాగంగా అర్జిదార్ల ఇంటింటి సర్వే, గ్రామసభలు, లబ్ధిదారుల ఎంపిక తో పాటు నాలుగు సంక్షేమ పథకా లు ప్రారంభం చేయాలని ప్రభుత్వ ఆదేశాలు మేరకు కొంతమంది తా సిల్దార్లు ఉన్నతాధికార మెప్పు పొం దేందుకు కిందిస్థాయి ఉద్యోగులను పని ఒత్తిడికి గురి చేయడంతో ఇ బ్బంది పడుతూ మానసికంగా కృం గిపోతున్నారని ఆవేదన వ్యక్తం చే శారు.సమయపాలన లేకుండా కింది స్థాయి ఉద్యోగులు నిద్ర కూడా పోలేని పరిస్థితి నెలకొందని అంత లా అధికారులు భయభ్రాంతులకు గురి చేయడంతో ఒత్తిడికి లోనై ఆ త్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. కనీస భోజన సదు పా యం కూడా సమకూర్చలేని దుస్థి తిలో అధికారులు ఉన్నారని అలాంటి వారు ప్రవర్తనతో కింది స్థాయి ఉద్యోగులు నాన ఇబ్బం దులకు గురవుతు న్నారన్నారు. ప్రవీణ్ తన తల్లికి ఫోన్ చేసి ఈ ఉద్యోగం చేయలేనని చెప్పి కా ల్వలో దూకి ఆత్మహత్య చేసుకో వడం బాధాకరమన్నారు.మృతుడి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి వారి కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశా రు.ఇలాంటి సంఘటనలు మళ్లీ ఎక్కడ పునరవృత్తం కాకుండా చూ డాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## పోలీసుల వద్ద గుర్తు తెలియని బాలుడు

*గూడూరు, జనవరి 31, ప్రభాతవార్త*

గూడూరు బస్టాండ్ సెంటర్ లోని దుకాణాల వద్ద తచ్చాడుతూ తమ ఊరి చిరునామా అడుగుతూ పూర్తి వివరాలు చెప్పలేకపోతున్న ఓ బాలుడిని అక్కడి వారు పోలీసులకు అప్పగించిన



సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. గూడూరు బస్టాండ్ సెంటర్‌లోని యూనియన్‌బ్యాంక్ పక్కన ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ వద్ద ఓ గుర్తుతెలియని బాలుడు తాను గూడెం వెళ్లాలని అంటూ పూర్తి వివరాలు చెప్పకుండా పరాకుగా మాట్లాడుతుండడంతో అనుమానించి అక్కడి దుకాణాల వారు గంప యుగేంధర్ ఆధ్వర్యంలో ఆ బాలుడిని గూడూరు పోలీసులకు అప్పగించారు. కాగా తాము కూబా బాలుడి వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నించినా అతనేమీ చెప్పలేకపోతున్నాడని, ఇతనిని గుర్తుపట్టిన వారు తమను సంప్రదించాలని ఎస్ఐ గిరిధర్‌రెడ్డి కోరారు.

## ఎన్నికల ప్రచారం పేరుతో అంతరాయం

*గూడూరు, జనవరి 31, ప్రభాతవార్త*

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం పేరుతో కొన్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాఠశాలల పనివేళల్లో ఉపాధ్యాయులకు అంతరాయం కలిగిస్తున్నారని డిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎన్ భాస్కర్ ఆరోపించారు. గూడూరులో శుక్రవారం జరిగిన ఆ సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికలను అడ్డుపెట్టుకొని పాఠశాలల స్టాఫ్‌రూమ్‌ల్లోకి, హెచ్ఎంల ఛాంబర్‌లలోకి వెళుతూ కరపత్రాలను పంచుతున్నారని, వాల్‌పోస్టర్లను అంటిస్తున్నారని ఆరోపించారు. పాఠశాలలో బోధన సమయాలను, పాఠశాల వాతావరణాన్ని చెడగొడుతూ విద్యార్థులకు నష్టం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. కొంతమంది నాయకులు ఏకంగా ఉపాధ్యాయులను పని వేళల్లో తమ వెంట తిప్పుకకుంటున్నారని, సెలవులు పెట్టకుండానే ఇలా వెళుతున్నారని, ఇలాంటి వ్యవహారాలకు పాల్పడుతున్న వారి పేర్లతో కూడిన జాబితాను డిఇఓకు, కలెక్టర్‌కు అందజేయాల్సి న అవసరం ఉందని, డిటిఎఫ్ భాధ్యులు ఈ భాధ్యత తీసుకోవాలని కోరారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. సమావేశంలో పలువురు డిటిఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పవిత్ర దేవాలయంలో సేవాభావంతో పనిచేయాలి

**ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

*పరకాల జనవరి 31 (ప్రభాత వార్త )*

పవిత్రమైన దేవాలయంలో సేవాబావంతో పనిచేయాలని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు . శుక్రవారం పట్టణంలోని శ్రీ భవాని కుంకుమేశ్వర స్వామి దేవాలయంలో నూతన కమిటీ సన్మాన



కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్, కమిటీ సభ్యులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పవిత్రమైన ఆలయంలో సేవ చేసే అదృష్టం లభించిన చైర్మన్, కమిటీ సభ్యులు బాగా పనిచేసి మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలన్నారు. కుంకుమేశ్వర స్వామి దేవాలయానికి ఎంతో పేరుందని,ఈ దేవాలయానికి పరిసర ప్రాంత వాసులు బాగా వస్తారని,భక్తులకు ఏ లోటూ లేకుండా చూసుకోవాలని అన్నారు. పదవి ఆకాంక్షతో కాకుండా దేవునికి సేవచేయాలనే దృక్పదంతో ఉండాలని కోరారు. కుంకుమేశ్వరస్వామి దేవాలయ అభివృద్ధికి కుల మతాలకు రాజకీయాలకతీతంగా సహకరించాలని కోరారు. పార్టీలకుఅతీతంగా ఆలయాన్ని ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఆలయ కమిటీ సభ్యులుగా సేవ చేసే అవకాశం స్వయంగా భగవంతుడే కల్పించాడని,పరకాల నియోజకవర్గ ప్రజల పై కుంకుమేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కోమల్లపల్లి నాగభూషణ శర్మ, ఏఈ, మాజీ ఎంపీపీ తక్కల్లపల్లి స్వర్ణలత, మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ పంచగిరి జయమ్మ, మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల్లో సీసీ కెమెరాలను రద్దు చేయాలి.

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి వినతి పత్రం**

**ఇచ్చిన ప్రైవేటు జూనియర్ కాలేజ్ అసోసియేషన్ సభ్యులు**

*జనవరి 31, ప్రభాతవార్త బాలసముద్రం :*

ఈ రోజు హనుమకొండ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారిని వరంగల్ ప్రైవేట్ జూనియర్ కాలేజ్ యాజమాన్య ప్రతినిధులు కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఫిబ్రవరి 3 నుండి జరిగే ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు సీసీ కెమెరాలు పర్యవేక్షణలో జరపాలని ఇంటర్ బోర్డు కొత్త నిబంధనలు పెట్టడం జరిగింది అని, దీని వలన ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు వ్రాసే విద్యార్థులు మానసిక ఆందోళనకు గురవుతారని అన్నారు. ఇంజనీరింగ్, మెడికల్, డిగ్రీ మరియు పీజీ ప్రాక్టికల్లో సీసీ కెమెరాల నిబంధన లేదని, కేవలం ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలో సీసీ కెమెరాలు పెట్టడం ద్వారా విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని, కావున ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల్లో సీసీ కెమెరా నిబంధన ఎత్తివేయాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారికి ప్రైవేట్ జూనియర్ కాలేజీ యాజమాన్య ప్రతినిధులు బృందం వివరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ప్రైవేట్ జూనియర్ కాలేజి అసోసియేషన్ అధ్యక్షులు వద్దిరాజు సత్యనారాయణ రెడ్డి, సభ్యులు షైన్ కుమార్, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, పెంతల అశోక్ రెడ్డి, జక్కుల రాజు, సురేందర్ రెడ్డి, కందకట్ల నరేందర్, ఐలి కర్ణాకర్, సందీప్, చంద్రమోళి, మురళి, దబ్బుట మహేష్, తిరుపతి రెడ్డి, ఇంద్రసేన రెడ్డి, పాల్గొన్నారు.



## ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

*గూడూరు, జనవరి 31, (ప్రభాతవార్త)*

మండలంలోని తీగలవేణి ప్రాంతంలో అక్రమంగా ఇసుక రవాణ చేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు. అందులో ఒక ట్రాక్టర్‌ను సీజ్ చేసి ఓనర్‌పై, ట్రాక్టర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేయడం జరిగిందని, మరో ట్రాక్టర్‌కు సంబంధించి డాక్యుమెంట్లు సకాలంలో అందజేయనందున అవి అందిన తర్వాత వాటిని పరిశీలించి కేసు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

## అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

*కేసముద్రం, జనవరి 31, (ప్రభాతవార్త)*

అర్హులైన పేదలందరికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని, లేకుంటే భూపోరాటాలు తప్పవని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి




అజయ్‌సారధిరెడ్డి అన్నారు. కేసముద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్టీ మండల సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్య సమర కాలంలో బ్రిటీష్ సామ్రాజ్యావాదులను తరిమి కొట్టడంలో సిపిఐ కీలకపాత్ర నిర్వహించిందన్నారు. సిపిఐ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మతోన్మాద బిజెపికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలన్నారు. ప్రజా సమస్యలతో పాటు భూపోరాటాలు కూడా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, నాగరబోయిన కోటయ్య, మంద భాస్కర్, పాండురంగాచారి, సిహెచ్ వెంకన్న, వి రవి, ఎస్‌కె ఇమామ్, వెంకటయ్య, కొమురయ్య, సురేష్, రవి, శ్రీను, కొమురయ్య, సురేష్, దేవేందర్ పాల్గొన్నారు.

## గాయత్రి విద్యాలయంలో స్వయం పాలన

*కేసముద్రం, జనవరి 31, (ప్రభాతవార్త)*

కేసముద్రంలోని కృషి గాయత్రి విద్యాలయంలో శుక్రవారం




స్వయంపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా తరగతి గదుల్లో బోధన చేసారు. ఉపాధ్యాయులుగా, అధికారులుగా పాత్రలు పోషించిన విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఎమ్మీఓగా మోక్షిత్, హెచ్‌ఎంగా చరణ్, ప్రిన్సిపాల్‌గా హర్షవర్థన్ అనే విద్యార్థులు వ్యవహరించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించింది. కార్యక్రమంలో ఇంచార్జి హెచ్‌ఎం శోభారాణితో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మూడు ట్రాన్స్‌ఫార్మర్ల కాపర్‌వైరు చోరీ

*రఘునాథపల్లి, జనవరి 31 (ప్రభాతవార్త) :*

ఘునాథపల్లి మండలంలోని ఇబ్రహీంపూర్, మాదారం, సోమయ్యకుంట తండాలో వ్యవసాయబావుల వద్ద ఉన్న మూడుట్రాన్స్ ఫార్మర్లను గుర్తు తెలియని దుండగులు పగులగొట్టి అందులోని కాపర్‌వైర్ చోరీ చేసిన సంఘటన గురువారం అర్థరాత్రి చోటు చేసుకుంది. ఇబ్రహీంపూర్లో లక్ష్మీతండా రహదారిపై దొరగొల్ల మల్లయ్య పొలం వద్ద ఉన్న 25కేవీ ట్రాన్స్ఫార్మర్‌ను, సోమయ్యకుంటతండా సమీపంలోని 25కేవీ ట్రాన్స్ఫార్మర్ను గుర్తుతెలియని దుండగులు పగులగొట్టి కేబుల్‌వోరీ చేశారు. అదేవిధంగా మాధారంలో కెనాల్ పై మారబోయిన రాజు వ్యవసాయ భూమివద్ద ఉన్న 16కేవీ ట్రాన్స్‌ఫార్మను పగులగొట్టి అందులోని కాఫర్నువోరీ చేశారు. రెండేళ్లక్రితం ఇదే ట్రాన్స్ఫార్మర్ను పగులగొట్టి కాపర్ వైర్ను దుండగులు మరోసారి అపహరించారు. శుక్రవారం ఉదయం అయా గ్రామాల్లో వ్యవసాయ బావుల వద్దకు వెళ్లిన రైతులకు ట్రాన్స్ ఫార్మర్లు పగులగొట్టి ఉండడంతో చోరీ జరిగినట్లు గుర్తించి విద్యుత్‌శాఖ అధికారులకు



సమాచారం అందించారు. మూడు గ్రామాల్లో జరిగిన ట్రాన్స్ ఫార్మర్ల కాపర్వైర్ చోరీలో ఒకే ముఠా చోరీగా తెలుస్తుంది. అర్థరాత్రి సమయాల్లో దొంగలు సంచరిస్తుండంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. కాగా మూడు గ్రామాల్లో ట్రాన్స్ ఫార్మర్ల కాపర్వైర్ చోరీపై రఘునాథపల్లి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసినట్లు ఖిలాషాపూర్ విద్యుత్ ఏఈ ఎ.రవీందర్ తెలిపారు.

## రోడ్డుభద్రత ప్రతీఒక్కరి బాధ్యత

*చిల్పూర్, జనవరి 31 (ప్రభాతవార్త) :*

చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో మండల ఎస్ఐ సిరిపురం నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున రోడ్డు భద్రత ప్రతీఒక్కరి



బాధ్యతగా ప్రోగ్రాం చేశారు. ఎస్సై నవీన్‌కుమార్ మాట్లాడుతూ బైక్‌నడిపే వ్యక్తులు డ్రైవింగ్ చేసేటప్పుడు హెల్మెట్ తప్పకుండా వాడాలి, అధిక స్పీడ్‌పోవడంతో ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దన్నారు. ఓవర్లేక్లు, పరిమితికి మించి ఎక్కువ ప్యాసింజర్లు మందిని ఎక్కించుకోరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెట్రోల్‌కానిస్టేబుల్ విరాచారి, పోలేపల్లి రంజిత్ రెడ్డి, ఊరేడు సతీష్, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మృతునికి కుటుంబానికి ఆర్థిక సహాయం

*నల్లబెల్లి, జనవరి 31, (ప్రభాతవార్త)*

మండల కేంద్రానికి చెందిన బిజెపి కార్యకర్త మేడిపల్లి కిరణ్ ఇటీవల గుండెపోటుతో మరణించడంతో మృతుడి దశదిన కర్మ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణాప్రతాప్‌రెడ్డి పాల్గొని ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేయడంతో పాటు శ్రద్ధాంజలి



ఘటించారు. అనంతరం ఆ కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.అనంతరం ఆ కుటుంబానికి ధైర్యాన్ని నింపారు. వీరి వెంట బిజెపి మండల అధ్యక్షుడు తడుక వినయ్‌గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు బొద్దిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి తడుక అశోక్‌గౌడ్, జిల్లా నాయకులు బచ్చు వెంకటేశ్వర్‌రావు, పెరుమాండ్ల కోటి, నాయకులు వల్లె పర్వతాలు, నాగరాజు, చిరంజీవి, భీమ్, ప్రమోద్, రాజేందర్, నాగిరెడ్డి, రాజిరెడ్డి, నవీన్, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుప్పట్లు పంపిణి చేసిన స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ

*నర్సంపేట, జనవరి 31, (ప్రభాతవార్త)*

పట్టణంలోని మహేశ్వరం అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు దుప్పట్లను సీఐ రమణమూర్తి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ సేవలు ప్రశంసనీయమని ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేస్తూ ఆదర్శంగా నిలువాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎబిఎస్ఎఫ్ జిల్లా



కార్యదర్శి బొట్ల నరేష్, స్వేరోస్ మాజీ అధ్యక్షుడు శనిగరపు రాజేంద్రప్రసాద్, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ నిధులను వెంటనే విడుదల చేయాలి

*నల్లబెల్లి, జనవరి 31, (ప్రభాతవార్త)*

పెండింగ్‌లో ఉన్న గ్రామ పంచాయతీ నిధులను వెంటనే విడుదల చేసి గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పాటుపడాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి స్థానిక పోస్టు ఆఫీస్ ద్వారా తెలంగాణ దళిత విద్యావంతుల



వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నర్సంపేట డివిజన్ అధ్యక్షుడు గూబ రాజు కోరారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని సబ్‌పోస్టు ఆఫీస్ ద్వారా రిజిస్టర్ పోస్టులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వినతిపత్రాన్ని పంపించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత కొంత కాలంగా గ్రామ పంచాయతీ నిధులు విడుదల కాకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు తమ సొంత డబ్బులను అప్పులు చేసి గ్రామ పంచాయతీ అవసరాలకు సంబంధించిన ప్రజా అవసరాలకు సంబంధించిన పనులు చేయిస్తున్నారని దీంతో పంచాయతీ కార్యదర్శులు దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఇంటి పన్నులతో పాటు తదితర పన్నులు వసూలు చేసి ఎస్టీవోలో ప్రభుత్వానికి పంచాయతీ కార్యదర్శులు జమ చేసినప్పటికి ఆ డబ్బులు విడుదల కాక పోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ సిస్టమ్‌ను కొనసాగిస్తూ పెండింగ్‌లో ఉన్న నిధులను విడుదల చేయాలని ఆయన కోరారు.

## అక్రమ పట్టాదారుల రైతు భరోసాను నిలిపి వేయాలి

*నల్లబెల్లి, జనవరి 31, (ప్రభాతవార్త)*

తమ భూమి కాకున్నా తమ భూమే అంటూ అక్రమంగా రిజిస్టర్ చేయించుకొని రైతు భరోసాను, రైతు బీమాను పొందుతున్న వ్యక్తుల రైతు భీమా, రైతు భరోసాను నిలిపి వేయాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ ముప్పు కృష్ణకు నారక్కపేట గ్రామస్తులు శుక్రవారం వినతిపత్రాన్ని




అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ నారక్కపేట గ్రామానికి చెందిన బానోతు రవికుమార్, భూక్య అమృత అనే వ్యక్తులు రెవిన్యూ అధికారులను తప్పుదోవ పట్టించి రెవిన్యూ రికార్డులలో తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించుకొని అసలైన పట్టాదారులను ఇబ్బందులకు గురి చేస్తూ ప్రభుత్వ పథకాలైన రైతు భీమా రైతు భరోసాను పొందుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి తప్పుడు రిజిస్ట్రేషన్లకు పాల్పడి భూముల ద్వారా ప్రభుత్వ పథకాలను పొందుతున్న వ్యక్తులపై రెవిన్యూ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవడంతో పాటు వారికి వస్తున్న రైతు భరోసాను నిలిపివేయడంతో పాటు పట్టాదారు పాస్‌పుస్తకాన్ని స్వాధీనం చేసుకోవాలని గ్రామస్తులు కోరారు. అనంతరం అక్రమంగా పట్టా చేయించుకున్న సర్వే నెంబర్లతో కూడిన పత్రాల వివరాలతో తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


## సేవాదాతను పరామర్శించిన రాణాప్రతాప్

*నల్లబెల్లి, జనవరి 31, (ప్రభాతవార్త)*

నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకొని పలు సేవలు అందిస్తూ ఇటీవల జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సేవాదాత బిరుదును అందుకున్న గంగిశెట్టి శ్రీనివాస్‌గుప్తా ఇటీవల అనారోగ్యంతో శస్త్ర చికిత్స చేయించుకోగా ఆయన ఇంటికి వెళ్లిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి పరామర్శించడంతో పాటు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఎలాంటి భయంకరమైన ఆరోగ్య పరిస్థితులు వచ్చిన దానికి సంబంధించిన చికిత్సలు ఉన్నాయని మీరు భయాందోళనకు గురికాకుండా చికిత్స చేయించుకోవచ్చని ఆయన గుర్తు చేశారు. ఏదైనా అవసరం వచ్చినట్లయితే తనను సంప్రదించవచ్చని రాణా ప్రతాప్‌రెడ్డి హామీ ఇచ్చారు. వీరి వెంట మండల పార్టీ అధ్యక్షుడు తడుక వినయ్‌గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు బొద్దిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, నాయకులు కోటి తదితరులు ఉన్నారు.

## వదూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

నల్లబెల్లి, జనవరి 31, ప్రభాతవార్త
మండలంలోని లెంకాలపల్లి గ్రామానికి చెందిన గుండె గోపాల్‌రావు



కుమారుడు హరిప్రసాద్ నవ్యల వివాహానికి హాజరైన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నూతన వదూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట ఆ పార్టీ మండల స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి వివాహానికి హాజరై ఈ నూతన వదూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట బిజెపి మండల, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వదూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నెక్కొండ, జనవరి 31, ప్రభాతవార్త
మండలంలోని సాయిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ



నాయకుడు మాజీ ఎంపిపి బందారుపల్లి వినయకుమారి శ్రీనివాసరావు దంపతుల కూతురు వివాహ నిశ్చితార్థానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై ఆశీర్వదించారు. ఈ వేడుకలో పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటి చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్‌రావు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, బండల కాంగ్రెస్ అధ్యక్షులు బక్కి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలను పాటించి వాహనాలు నడుపాలి

నెక్కొండ, జనవరి 31, ప్రభాతవార్త




రోడ్డు భద్రత నియమాలకు అనుగుణంగా వాహనాలను నడుపాలని ఏసీపీ కిరణ్ అన్నారు. శుక్రవారం వరంగల్ కమిషనర్ ఆదేశాల మేరకు నెక్కొండ మండలంలోని మహేశ్వరం గార్డెన్స్‌లో నెక్కొండ ఆటో డ్రైవర్స్ జీప్ డ్రైవర్స్‌కు అదేవిధంగా నెక్కొండ మండలంలోని స్కూల్ బస్సు డ్రైవర్స్‌కి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను తప్పక పాటించాలని ఆర్సీ, లైసెన్స్, ఇన్సు రెన్స్‌లు కలిగి ఉండటంతో పాటు మధ్యం దాగి వాహనాలను నడుపరాదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీనివాస్, ఎస్ఐ మహేందర్, ఎంపిఐ వరంగల్ శోభన్‌కుమార్, ఆర్టీఐ సబ్ ఇన్‌స్పెక్టర్‌లు పాల్గొన్నారు.

# గ్రామీణ రహదారులకు మహర్దశ...

### మానకొండూర్ నియోజకవర్గానికి రూ13.18 కోట్లు మంజూరు..

### ఉత్తర్వులు జారీ చేసిన సర్కార్..

### ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

మానకొండూర్, ప్రభాతవార్త:



మానకొండూర్ నియోజకవర్గంలోని పలు గ్రామీణ రహదారులకు మహర్దశ పట్టుకున్నది. నియోజకవర్గం పరిధిలోని పలు రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ ద్వారా 13కోట్ల 18 లక్షల 45వేల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తూ,ఉత్తర్వులు జారీ జారీ చేసినట్లు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ శుక్రవారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. నియోజకవర్గంలో 33.09 కిలో మీటర్ల వరకు 9 ప్రాంతాల్లో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మానకొండూర్ మండలం గంగిపల్లి నుండి కొండపలకల, పచ్చునూరు వరకు 8.55 కి.మీటర్ల బీటీ రోడ్ నిర్మాణం. తిమ్మాపూర్ మండలంలో రామకృష్ణ కాలనీసుభాష్ నగర్ నుంచి తిమ్మాపూర్ వరకు కిలోమీటర్ వరకు బీటీ రోడ్డు. శంకరపట్నం మండలంలో పీడబ్ల్యూడీ రోడ్ నుంచి మెట్ పల్లి మీదుగా బేతిగల్ వరకు 1.60 కిలో మీటర్ల రోడ్ నిర్మాణం. ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ నుండి అంతగిరి మీదుగా మెదక్ జిల్లా సరిహద్దు వరకు 1.10 కిలోమీటర్ల వరకు రోడ్డు నిర్మాణం చేపడతారు. అలాగే ముస్కానీపేట్ నుండి ఇల్లంతకుంట, వెంకట్రావుపల్లి మీదుగా మెదక్ జిల్లా సరిహద్దు వరకు 7.24 కిలో మీటర్ల రోడ్డు నిర్మాణం, సిరికొండ నుంచి దావారం మీదుగా బోటిమీదిపల్లె వరకు 3.90 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం. బెజ్జంకి మండలంలో పీడబ్ల్యూడీ రోడ్ (రాజీవ్ రహదారి) నుంచి చీలాపూర్, రేగులపల్లి మీదుగా కొత్తపల్లి వరకు 0.80 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం. జిల్లా పరిషత్ రోడ్ నుంచి గుండారం మీదుగా చీలాపూర్ వరకు 3.50 కిలోమీటర్ల వరకు, అలాగే బెజ్జంకి నుండి రేపాక మీదుగా కల్లెపల్లి వరకు 5.40 కిలో మీటర్ల రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.. అన్ని గ్రామాలకు రవాణా సౌకర్యాల కల్పన:ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి.. మానకొండూర్, నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు రవాణా సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి పాటుపడుతున్నట్లు ఆయన వివరించారు. ముఖ్యంగా అన్ని గ్రామాలకు రవాణా సౌకర్యాలు మెరుగుపర్చడంపై దృష్టి సారించడమే కాకుండా ఆ దిశగా చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. మట్టి రోడ్లను బీటీ రోడ్లుగా, సిమెంట్ రోడ్లుగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. వర్షాకాలంలో కురిసిన వానలకు రోడ్లు దెబ్బతిన్న ఆయా మార్గాల్లో రాకపోకలు సాగించేందుకు ప్రజలు, వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారని, అందుకే ఆ రోడ్లకు ప్రాధాన్యతనిస్తూ పనులు చేపట్టేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వివరించారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరుకు కృషిచేసిన ముఖ్య మంత్రి రేవంతరెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

## చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి.....


### మానకొండూర్ శాసనసభ్యులు కవ్వం పల్లి.

తిమ్మాపూర్, ప్రభాత వార్త :
విద్యార్థులు చదువుతో పాటు క్రీడల వైపు దృష్టి మళ్లించాలని మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం తిమ్మాపూర్ మండలం రామకృష్ణకాలనీలోని వాగేశ్వరి కాలేజీ అఫ్ ఫార్మసీ, నెహ్రూ యువ కేంద్రం సహకారంతో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజతయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నవీన పోకడలకు పోకుండా చిన్నతనం నుంచే పిల్లలను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. యువత పెడ దారి పట్టి జీవితాలలో నాశనం చేసుకుంటున్నారని, అందులో కూడా విద్యార్థులు ఉండడం ఆందోళన ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా మాదకద్రవ్యాలకు బానిసలు కావడం అత్యంత ప్రమాదకరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. యువకులు, విద్యార్థులు చదువులకే పరిమితం కాకుండా క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలన్నారు. ఆరోగ్యంగా దేహదారోగ్యంగా ఉండాలంటే చదువు,క్రీడలు రెండింటిని సమతుల్యం చేసుకొని ముందుకు సాగాలన్నారు. క్రీడల వల్ల బహుళ ప్రయోజనాలు ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధాన కార్యదర్శి గంగ్ర శ్రీనివాస్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి డి.శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు డి.వినోద్, సీహెచ్ ప్రకాశ్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్ రెడ్డి, మండల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమణారెడ్డి, ఎస్.ఎల్ గౌడ్ నాయకులు శ్రీనివాస్ రావు ,గోపు మల్లారెడ్డి, బండారి రమేశ్,పోలు రాము , రమేశ్,కొండల్ రావు తోపాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## నులిపురుగుల నివారణ మాత్రలు అందించాలి కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్,ప్రభాత వార్త:
ఫిబ్రవరి 10న నులిపురుగుల దినోత్సవం పురస్కరించుకొని ఒకటి నుంచి 19 ఏళ్ల లోపు వారందరికీ నులిపురుగుల నివారణ మాత్రలు మింగించాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయి తో కలిసి జిల్లా వైద్యశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో చదివే విద్యార్థులతో పాటు వలస కూలీల పిల్లల వివరాలతో జాబితా తయారు చేసి మాత్రలు అందించాలని పేర్కొన్నారు. నిర్దేశించిన మోతాదు ప్రకారం ఆల్బెండజోల్ మాత్రలు మింగిన వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. వైద్య సిబ్బంది క్షేత్రస్థాయిలో తిరుగుతూ నులిపురుగుల నివారణ మాత్రలు తీసుకోకుంటే కలిగే నష్టాలను అన్ని విద్యాసంస్థల్లో వివరించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు హ్యాండ్ వాష్, గోర్లు కత్తిరించుకోవడంపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో డీఎంహెచ్వో వెంకటరమణ, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి సాజిదా, డీడబ్ల్యూవో సబిత, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, మెడికల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.



## చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవు

నెక్కొండ, జనవరి 31, ప్రభాతవార్త
చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే ఎంతటి వారిపైనైనా చర్యలు తప్పవని ఏసీపీ కిరణ్‌కుమార్, ఎంఆర్వో రాజ్‌కుమార్‌లు అన్నారు. శుక్రవారం మండలంలోని నాగారం గ్రామంలో కుల బహిష్కరణ జరిగిన విషయంపై రైతు వేదికలో అవగాహన కల్పించారు. కులబహిష్కరణ చట్టరిత్య విరుద్ధమని ఇకపై ఇలాంటివి జరగకుండా చూడాలని గ్రామ ప్రజలందరికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మహేందర్, ఏపివో జకోబ్, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

